తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 152 పేజీలు : 10+4 వెల : 8.00



# మంటల్లో మసి

>> అందరూ అలా చేయలేకపోయారని చెప్పారు. ఈ మార్గంలో ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి అని చెప్పారు. మమ్మల్ని సాయం కోసం బస్సులో ఉన్నవాళ్లు పిలిచారు. అయితే మేం వెళ్లేసరికి అక్కడ భయానక పరిస్థితి నెలకొని ఉంది. టైర్లు విరిగి దూరంగా పడి ఉన్నాయి. బస్సు లోపల ఉన్నవారు అద్దాలు పగలకొట్టేందుకు ప్రయత్నించారు. కానీ సాధ్యం కాలేదు. సాయం కోసం అర్థిస్తూనే మా కళ్లముందే కాలిపోయారు. మంటల తీవ్రత ఎక్కువగా ఉండడంతో మేం ముందుకు వెళ్లలేకపోయాం. వారి పరిస్థితి చూసి మాకు కన్నీరాగలేదు' అని తెలిపారు. అటుగా వెళ్తున్న వాహనదారులు ఎవరూ ప్రమాదం చూసి స్పందించలేదని, లేకపోతే మరిన్ని ప్రాణాలు కాపాడగలిగే వాళ్లమని చెప్పారు పోలీసులు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి వేగంగానే వచ్చారని ఓ ప్రయాణికుడు తెలిపారు. ఇదిలా ఉండగా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఈ విషాదం వేళ బస్సులో 33 మంది ప్రయాణికులు ఉండగా, 25 మంది సజీవదహనమయ్యారు. మిగిలిన వారికి స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందుతోంది. ఈప్రమాదం అర్ధరాత్రి దాటినతర్వాత 1.30 గంటలకు జరిగింది. సింధ్‌కేద్రజా ప్రాంతంలో జరిగిందని అధికారులు తెలిపారు. యావత్‌మల్‌జిల్లాలోని కరంజా ప్రాంతంలో భోజనాలకు బ్రేక్ ఇచ్చినతర్వాత బస్సు 150 కిలోమీటరుల ప్రయాణించి సింధ్‌ఖేద్రజాకు చేరింద.ఇ ముంబయి నాగ్‌పూర్ హైస్పీడ్ క్యారేజ్‌పైనే రెండున్నరగంటలపాటుప్రయాణించింది. బస్సు సగటున 60 నుంచి 70 కిలో మీటర్ల వేగంతో వెళుతున్నట్లు డ్రైవర్ తెలిపాడు. మానవ తప్పిదం వల్లనే ఈప్రమాదంజరిగిందని భావిస్తున్నట్లు పోలీసులు చెపుతున్నారు. బస్సు అతివేగంతో కుడివైపు హటాత్తుగా దూసుకునివెళ్లి డివైడర్‌ను ఢీకొట్టింది. డ్రైవర్ మాత్రం టైర్లు పేలిపోవడంవల్ల ఈ ప్రమాదంజరిగిందని చెపుతున్నాడు. చీకటిమయంగా ఉన్నపుడు ప్రమాదంజరిగిందని, డీజిల్‌ట్యాంకు పేలిపోవడంతో బస్సు మొత్తం మంటలు అలుముకున్నాయని పోలీసులు తెలిపారు. అమ్రావతి రీజినల్ ట్రాన్స్‌పోర్టు కార్యాలయం అధికారులు ఒక నివేదిక ఇస్తూ టైర్లు పేలిపోవడం వల్ల కూడా ఈప్రమాదానికి ఒకరకారణం అన్నారు. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ఈప్రమాదంపరంగా రబ్బర్ టైర్ మార్కింగ్స్ కూడ ఆఎక్కడా లేవని ఆర్టీఓ నివేదిక ఇచ్చారు. బస్సు ముందుటైరు తీవ్రస్థాయిలో ఢీకొనడంతో టైరుతోపాటు టైర్ అమర్చిన యాక్సిల్ కూడా విడిపోయి దూరంగా పడింది. ఇకబస్సు కుడివైపు డీజిల్ ట్యాంకు కూడా మంటల్లో చిక్కుకుంది. బస్సు నాగ్‌పూర్‌ఋంచి పూణెకు వెళుతోంది. విదర్భాలోని పెద్దనగరంనుంచి సాయంత్రం ఐదుగంటలకు బయలుదేరింది. నాగ్‌పూర్ వార్ధా, యావత్మల్ దార్వా, కరంజా, సమృద్ధిఎక్స్‌ప్రెస్‌వే పూణె రూట్‌లో తరచూ ఈప్రమాదాలు జరుగుతున్నాయి. మహారాష్ట్రప్రమాదంపై ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసారు. క్షతగాత్రులకు ప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టాలని ఆదేశించారు. ప్రమాదంపై మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఫడ్నవిస్ స్పందించారు. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండాచర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి షిండేతోపాటు డిప్యూటి సిఎం సైతం ప్రమాదస్థలాన్ని సందర్శించారు. సీఎం షిండే మాట్లాడుతూ అన్ని వాహనాల డ్రైవర్లుకూడా అతివేగం పరిమితులను పాటించాల్సి ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లనే సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మహారాష్ట్ర బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సంతాపం తెలిపారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కెసిఆర్ ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 520 కిలోమీటర్ల పొడవు ఉన్న ఒకటోదశ సమృద్ధి మహామార్గ్‌ను గత ఏడాది డిసెంబరులో ప్రారంబించారు. ఈఎక్స్‌ప్రెస్‌వేకు హిందూ హృదయసామ్రాట్ బాలాసాహెబ్ థాకరే మహారాష్ట్ర సమృద్ధిమార్గ్ అని పేరుపెట్టారు. దేవేంద్రఫడ్నవిస్‌కు ఈ ప్రాజెక్టు మానసపుత్రిక అని చెపుతారు.



బుల్దానా జిల్లాలోని సింద్‌ఖేద్రజ ప్రాంతంలో ఘటనాస్థలిని శనివారం పరిశీలించిన మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్రఫడ్నవిస్

## మహారాష్ట్రలో బస్సు ప్రమాదంపై సిఎం కెసిఆర్ సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై 1:** మహారాష్ట్రలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో చిక్కుకుని బస్సులో ప్రయాణిస్తున్న పలువురు మరణించడం,మరికొందరు తీవ్రంగా గాయపడడం పట్ల బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.

## టమోటా @150

>> మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్‌లోని వివిధ మార్కెట్లకు నిత్యం దాదాపు 1,500 టన్నుల వరకూ టమాటాలు దిగుమతి అవుతున్నాయి. అయితే ప్రస్తుతం అది సగానికి పడిపోయింది. కేవలం 750 టన్నుల టమాటాలు మాత్రమే మార్కెట్లలోకి దిగుమతి అవుతున్నాయి. దీంతో టమాటాకు కొరత ఏర్పడి వచ్చిన వాటిని వచ్చినట్లే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లి, కర్నాటక లోని బెంగుళూరు ప్రాంతాల నుండి హైదరాబాద్‌కు టమాటా వస్తుంటాయి. అయితే అక్కడే ప్రస్తుతం కిలో టమాటాలు 124 రూపాయలుగా ధర పలకడం రికార్డు అని వ్యాపారులు చెబుతున్నారు. కాగా తెలంగాణలో స్థానికంగా టమాటా పంట ఉత్పత్తి తగ్గింది. దీనికి తగినట్లుగా ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలతో దిగుబడి భారీగా పడిపోయింది. మరోపక్క మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండటంతో టమాటా సాగును రైతులు తగ్గించారు. దీంతో మార్కెట్‌లో డిమాండ్‌కు తగినట్లుగా ఉత్పత్తి లేక టమాటా ధరలు తారాస్థాయికి చేరుకున్నాయని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:01/07/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 677537
2nd Prize Rs.7000/- 74533
3rd Prize Rs.3500/-
10440 19290 22977 24229 30413
35235 41762 43893 74134 97454
4th Prize Rs.200/-
1359 1866 3281 6262 6567 7956 8090
8740 8840 9413
5th Prize Rs.100/-
0179 1427 2019 2790 3206 4445 5066
6204 6508 6627
6th Prize Rs.50/-
0071 1419 3354 4273 6018 7912 9432
0096 1570 3355 4468 6244 8103 9468
0099 1617 3406 4730 6570 8105 9483
0133 1805 3411 4772 6618 8227 9586
0181 1920 3493 4773 6653 8294 9625
0261 1922 3695 5195 6667 8500 9676
0418 1971 3760 5335 6695 8606 9683
0441 2367 3798 5342 6943 8664 9793
0590 2431 3828 5428 7144 8850 9813
0899 2478 4125 5450 7307 8861 9828
0933 2738 4126 5454 7419 8878
0948 2881 4168 5485 7615 8885
0976 3036 4241 5618 7655 9166
1194 3095 4254 5655 7719 9212
1404 3292 4256 5698 7837 9246

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 876156
2nd Prize Rs.7000/- 14802
3rd Prize Rs.3500/-
06533 07953 31525 41279 74821
81405 86174 88817 90476 97579
4th Prize Rs.200/-
0244 0626 0889 2569 5184 5211 5220
5846 7192 8487
5th Prize Rs.100/-
0460 2477 4303 5384 6775 7306 7580
8351 8510 9280
6th Prize Rs.50/-
0062 1028 2442 3625 4909 6905 8968
0102 1237 2444 3643 4972 6991 9034
0114 1489 2469 3649 5138 7017 9054
0248 1597 2516 3893 5159 7239 9058
0266 1656 2526 4097 5214 7398 9061
0334 1719 2542 4271 5544 7429 9124
0390 1803 2977 4289 5555 7458 9267
0403 1847 2983 4355 5605 7479 9709
0489 1934 3059 4421 5855 7555 9798
0610 2135 3312 4431 6012 7649 9997
0648 2176 3346 4482 6114 7807
0778 2292 3392 4552 6243 7815
0790 2296 3406 4633 6542 8174
0935 2355 3481 4732 6605 8372
1020 2369 3594 4818 6643 8791

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:01/07/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 327972
2nd Prize Rs.7000/- 24782
3rd Prize Rs.3500/-
05259 15973 37350 42905 46900
61779 79609 82296 93310 96655
4th Prize Rs.200/-
0784 3835 4155 6651 6709 6906 7373
7462 7803 9820
5th Prize Rs.100/-
1589 2354 2770 4814 5701 7168 9318
9665 9924 9977
6th Prize Rs.50/-
0106 1991 3272 4570 5525 7617 8924
0248 2013 3344 4587 5570 7660 9091
0329 2181 3580 4607 5667 7799 9121
0373 2239 3652 4783 5680 7923 9221
0419 2316 3656 4835 5824 8102 9358
0428 2429 3776 4852 5934 8117 9570
0702 2470 3810 4880 6007 8311 9597
0704 2674 3819 4911 6292 8312 9702
0828 2777 4002 5028 6744 8416 9826
1035 3037 4065 5167 6841 8430 9884
1166 3074 4233 5212 7051 8540
1492 3089 4276 5213 7069 8741
1541 3134 4363 5294 7371 8868
1842 3221 4423 5311 7461 8881
1985 3240 4534 5464 7599 8921

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 386943
2nd Prize Rs.7000/- 37657
3rd Prize Rs.3500/-
05965 14273 19169 29695 53389
53612 83929 84124 98544 99443
4th Prize Rs.200/-
0453 1505 1787 2373 2814 3636 3841
5966 6874 8014
5th Prize Rs.100/-
0558 0672 1200 1654 3978 5652 6259
7443 7513 8106
6th Prize Rs.50/-
0146 2130 3504 4893 5949 7050 8963
0621 2198 3533 4947 6005 7239 9020
0763 2401 3606 5054 6098 7560 9100
0951 2411 3790 5276 6287 7681 9147
0959 2442 3852 5463 6355 7709 9151
0996 2627 3888 5489 6476 7711 9168
1038 2929 3976 5525 6501 7757 9190
1077 3065 4023 5578 6566 7889 9745
1472 3067 4114 5579 6649 8083 9781
1573 3103 4219 5599 6672 8136 9798
1577 3137 4265 5610 6867 8178
1697 3139 4443 5715 6885 8285
1745 3153 4538 5724 6971 8506
1991 3240 4635 5743 6978 8747
2127 3337 4643 5910 7049 8810

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:01/07/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 261118
2nd Prize Rs.7000/- 46181
3rd Prize Rs.3500/-
16864 28688 38661 47699 58936
65877 73698 88942 90884 94448
4th Prize Rs.200/-
1584 2411 3062 4236 5378 6971 7589
8297 8341 9429
5th Prize Rs.100/-
1560 1605 2488 3823 4916 6391 6533
7983 8551 8617
6th Prize Rs.50/-
0034 1197 2731 4363 5979 7294 8828
0168 1309 2991 4481 5986 7367 8848
0191 1342 3005 4515 6237 7371 8855
0194 1593 3015 4600 6243 7385 8857
0227 1725 3145 4906 6378 7439 9057
0258 1823 3193 4953 6397 7455 9144
0328 1825 3239 5191 6419 7617 9159
0381 1936 3350 5200 6450 7782 9166
0554 2113 3382 5209 6593 7812 9292
0621 2348 3438 5287 6932 8050 9837
0646 2414 3635 5306 7028 8336
0699 2423 3948 5580 7053 8447
1000 2511 4111 5627 7175 8567
1074 2583 4134 5779 7257 8577
1100 2679 4232 5863 7285 8791

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 328274
2nd Prize Rs.7000/- 18420
3rd Prize Rs.3500/-
01446 02219 13713 23644 25800
48906 60036 72820 77724 82764
4th Prize Rs.200/-
1466 2093 2506 3187 3268 3300 5923
7427 7773 9263
5th Prize Rs.100/-
1691 3112 3530 3568 4913 5350 5655
6624 9480 9913
6th Prize Rs.50/-
0121 1589 3098 4891 6009 7671 9192
0143 1599 3149 4928 6104 7812 9259
0177 1603 3226 5002 6257 8020 9357
0259 1755 3392 5060 6410 8290 9469
0470 1804 3552 5083 6412 8291 9500
0534 1841 3933 5108 6599 8336 9567
0739 2119 3961 5185 6774 8571 9699
0762 2186 4136 5215 6895 8601 9823
0771 2277 4202 5227 7019 8662 9829
0879 2290 4247 5247 7054 8674 9877
1047 2576 4465 5340 7106 8699
1150 2697 4533 5576 7379 8755
1152 2809 4681 5645 7537 8993
1172 2875 4734 5765 7610 9104
1569 2937 4757 5857 7627 9157

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:01/07/23

DAY - NALLANERAM SERIES Dr No:193
1st Prize Rs.50000/- 748317
2nd Prize Rs.7000/- 28109
3rd Prize Rs.3500/-
10663 29348 33852 44826 68392
87053 89794 90030 91434 96558
4th Prize Rs.200/-
2303 3639 6299 7563 7997 8706 8711
8950 9283 9307
5th Prize Rs.100/-
1292 5040 5080 5744 7018 7169 7335
7833 8218 9435
6th Prize Rs.50/-
0029 1812 2927 3866 5674 7095 8710
0131 1877 2942 3959 5729 7113 8792
0134 1892 3044 3994 5770 7397 9025
0185 1990 3172 4049 5795 7474 9194
0194 2217 3184 4082 5924 7502 9333
0548 2294 3286 4232 5930 7701 9464
0682 2333 3342 4280 6063 7738 9593
0905 2368 3355 4471 6222 7773 9621
1260 2392 3507 4647 6254 8078 9716
1318 2402 3534 4665 6390 8083 9941
1339 2468 3538 4831 6472 8191
1438 2626 3719 4881 6613 8284
1526 2817 3765 5376 6633 8441
1566 2875 3786 5489 6927 8572
1651 2903 3819 5562 7056 8707

DAY - MANI SERIES Dr No:52
1st Prize Rs.50000/- 941796
2nd Prize Rs.7000/- 55757
3rd Prize Rs.3500/-
13317 22583 44335 53336 60058
85594 91625 94335 96570 98534
4th Prize Rs.200/-
0249 0610 1062 3033 3419 4322 5096
6036 6294 6744
5th Prize Rs.100/-
1428 2617 4740 5776 6110 6462 6961
7364 8355 9383
6th Prize Rs.50/-
0055 1693 2812 4870 5774 7108 9159
0251 1741 2921 4902 5779 7134 9305
0292 1836 3011 4910 5927 7259 9379
0298 1870 3165 5049 6085 7350 9392
0624 1939 3273 5155 6151 7374 9490
1024 2024 3347 5338 6247 7479 9532
1034 2058 3431 5368 6344 7549 9572
1194 2236 3460 5433 6373 7712 9679
1232 2255 3637 5449 6406 7846 9849
1257 2269 3651 5471 6458 8431 9957
1397 2391 3750 5585 6687 8618
1441 2501 3880 5636 6738 8654
1462 2595 4070 5692 6795 8744
1595 2680 4252 5731 6872 9117
1617 2755 4341 5770 7047 9154

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:01/07/23

DAY - KUMARAN SERIES Dr No:193
1st Prize Rs.50000/- 845345
2nd Prize Rs.7000/- 25879
3rd Prize Rs.3500/-
16691 21439 29541 32341 47534
59065 63192 71001 71490 76375
4th Prize Rs.200/-
0821 1047 1541 3543 7703 7729 7905
7968 8397 8729
5th Prize Rs.100/-
0354 1075 2926 3791 5151 8485 8785
8855 9931 9979
6th Prize Rs.50/-
0033 1464 3401 4564 6084 7638 9179
0263 1977 3454 4676 6270 7685 9226
0357 2164 3459 4891 6338 7783 9239
0390 2290 3470 4923 6529 7879 9280
0538 2322 3504 5011 6590 7948 9409
0567 2351 3598 5035 6599 7952 9469
0621 2425 3631 5114 6654 7984 9503
0703 2492 3926 5282 6658 8116 9519
0719 2740 3964 5310 6819 8151 9616
0744 2777 3969 5332 7335 8227 9921
0745 2814 4027 5391 7428 8411
0992 2825 4313 5472 7459 8537
1033 2955 4321 5613 7466 8585
1278 2987 4373 5649 7586 8740
1281 3324 4402 5979 7621 9045

DAY - VISHNU SERIES Dr No:193
1st Prize Rs.50000/- 538639
2nd Prize Rs.7000/- 46771
3rd Prize Rs.3500/-
23872 29039 42275 43079 51316
63611 71010 75714 77272 88923
4th Prize Rs.200/-
1510 2736 3726 4233 4586 5335 8299
9256 9451 9852
5th Prize Rs.100/-
0109 3484 4185 4445 6015 6360 6455
6986 9046 9624
6th Prize Rs.50/-
0151 1575 3023 4807 5993 8010 9268
0154 1819 3057 4913 6302 8113 9361
0252 1863 3451 4999 6692 8152 9368
0353 1949 3516 5092 6707 8163 9424
0476 2086 3596 5120 7045 8272 9497
0511 2260 3885 5391 7175 8311 9719
0613 2379 4036 5518 7355 8338 9761
0628 2410 4123 5545 7423 8469 9771
0881 2421 4341 5566 7574 8520 9854
1115 2499 4413 5572 7696 8705 9890
1118 2723 4528 5692 7756 8790
1151 2735 4565 5729 7774 8927
1216 2838 4571 5740 7827 9129
1284 2939 4696 5879 7905 9202
1299 2987 4733 5944 7997 9255

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:01/07/23

SWARNALAXMI SERIES Dr No:193
1st Prize Rs.50000/- 241906
2nd Prize Rs.7000/- 74628
3rd Prize Rs.3500/-
17349 28720 39742 41443 52541
52973 74449 85580 85803 96872
4th Prize Rs.200/-
1162 1209 2090 4113 4880 5023 7309
7572 8221 9141
5th Prize Rs.100/-
0843 1398 1601 1990 2985 3974 4734
6045 7383 7414
6th Prize Rs.50/-
0026 1309 2416 3925 5738 7290 9213
0045 1334 2461 4129 5782 7361 9374
0171 1360 2491 4200 5838 7362 9549
0181 1565 2611 4272 5885 7369 9638
0273 1629 2645 4344 5941 7633 9671
0438 1650 2748 4676 5997 7716 9716
0475 1680 2847 4753 6368 7871 9734
0540 1814 3068 4812 6431 8085 9788
0619 2009 3157 5062 6593 8289 9809
0734 2113 3374 5122 6614 8475 9965
0736 2159 3389 5253 6788 8629
0851 2174 3502 5354 6815 8783
0897 2177 3573 5406 6861 8942
0979 2310 3730 5541 6971 8946
1235 2355 3814 5679 7136 9013

DAY - LION SERIES Dr No:52
1st Prize Rs.50000/- 816640
2nd Prize Rs.7000/- 51915
3rd Prize Rs.3500/-
16273 27287 38216 49272 49645
51435 62674 73222 84882 95546
4th Prize Rs.200/-
0036 0418 3440 5275 6493 6775 7180
8442 9325 9629
5th Prize Rs.100/-
0277 1349 1707 2199 2392 3283 6762
8585 8604 9770
6th Prize Rs.50/-
0022 1315 3057 4272 5859 7595 9125
0065 1344 3107 4307 5916 7617 9237
0173 1408 3129 4393 6053 7626 9258
0288 1432 3144 4530 6344 7671 9264
0294 1541 3155 4571 6416 7978 9359
0362 1583 3249 4590 6483 8080 9370
0364 2056 3327 4885 6581 8206 9620
0396 2067 3357 4909 6695 8214 9713
0599 2206 3384 5095 6826 8364 9913
0615 2243 3417 5133 6951 8709 9971
0691 2372 3471 5365 7150 8756
0754 2441 3816 5456 7319 8785
0770 2638 4021 5513 7336 8821
0942 2823 4171 5522 7395 8826
1205 2971 4213 5838 7503 9041

# ఐఎస్‌బీసీ చైర్మన్‌గా టాలీవుడ్ డైరెక్టర్ రాజమౌళి




**హైదరాబాద్, జూలై 1, ప్రభాతవార్త :** ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్ (ఐఎస్‌బీసీ)కి నూతన చైర్మన్‌గా తెలుగు చలన చిత్ర పరిశ్రమ (టాలీవుడ్) డైరక్టర్ ఎస్ఎస్ రాజమౌళి నియమితులయ్యారు. త్వరలోనే ఈ పదవీ బాధ్యతలను చేపట్టనున్నారు. ఇప్పటికే ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్‌కు జాయింట్ సెక్రటరీగా రాజమౌళి కుమారుడు కార్తికేయ ఉన్నారు. అలాగే ఈ క్రికెట్ బోర్డుకు చీఫ్ ప్యాట్రన్‌గా బిజెపికి చెందిన రాజ్య సభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ వ్యవహరిస్తున్నారు. వెటరన్ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ ప్రధాన సలహాదారునిగా ఉన్నారు. కాగా ఇండియాలో స్కూల్ స్థాయి నుంచే తమ టాలెంట్‌ను నిరూపించేందుకు ఓ వేదికను అందించడంతో పాటు, గ్రామీణ స్థాయి నుండి ప్రతిభను ప్రోత్సహించేందుకు మాజీ క్రికెటర్ దిలీప్ వెంగ్‌సర్కార్ మార్గనిర్దేశంలో ఇండియన్ స్కూల్స్ బోర్డ్ ఫర్ క్రికెట్ ఏర్పడింది.

# ఆ '5'పైనే బిజెపి గురి

>> రెండు దఫాలుగా ఈ సమావేశం కొనసాగింది. మొదట జాతీయ ప్రధాన కార్యదర్శులతో తర్వాత మోర్చాల అధ్యక్షులతో పార్టీ పరిస్థితులపై అధిష్టానం చర్చించనుంది. ఇదిలా ఉండగా ఈ సమావేశంలోనే మోడీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భంగా బిజెపి చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఆయా రాష్ట్రాల్లో చేపట్టిన కార్యక్రమాల వివరాలను అధిష్టానానికి నేతలు ఒక నివేదిక రూపంలో సమర్పించారు. ఎన్నికలు జరగనున్న తెలంగాణ, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మిజోరంలో రాజకీయ పరిస్థితులపై ప్రత్యక్షంగా చర్చించనున్నట్లు సమాచారం. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై నేతలకు బిజెపి పెద్దలు దిశా నిర్దేశం చేయనున్నారు. అలాగేఉమ్మడిపౌరస్మృతి ప్రభావం, మణిపూర్ అల్లర్ల ఎఫెక్ట్ వంటివి ఎన్నికల్లో అధికారపార్టీపై ఎంతమేర ప్రభావంచూపిస్తాయన్నది కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ప్రధానంగా మూడు రాష్ట్రాలు బిజెపియేతర పాలనలో ఉన్నాయి. మధ్యప్రదేశ్ మిజోరమ్‌లలో బిజెపిపాలన సాగుతున్నా అంతర్గతంగా అసమ్మతి పెరుగుతోంది వీటినేపథ్యంలో సమావేశంలో ఈ ఐదురాష్ట్రాల్లో అనుసరించాల్సిన కార్యాచరణపైనే ఎక్కువ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. సమావేశంలో అంతర్గత వ్యవహారాల పర్యవేక్షకుడు బిఎల్ సంతోష్ పార్టీ సంస్థాగత పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశంచేసారని పార్టీ నేతలు చెపుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలోపనితీరు అంతంతమాత్రంగా ఉన్న ఇన్‌ఛార్జిలను ప్రక్షాళన చేసేదిశలో కూడా బిజెపి హైకమాండ్ ఉందని వినికిడి.



శనివారం ఖమ్మం జిల్లా పాదయాత్రలో సోడా బండి వద్ద సిఎల్పీ నేత భట్టి

# జన గర్జనకు అంతా సిద్ధం

>> ఎమ్మెల్యే పాల్గొననున్నారు. నేడు సాయంత్రం 4గంటల నుండి సభ ప్రారంభం కానుంది. మొత్తం వంద ఎకరాల స్థలంలో 40 ఎకరాల్లో సభ, మిగతా 60 ఎకరాల స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం కేటాయించారు. బారికేడ్లు, షామియాలు, కుర్చీలు, సౌండ్ సిస్టమ్ ఇతరత్రా ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. ఈ సభకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించాలని పార్టీ నిర్ణయించింది. జనగర్జన సభ కోసం ఖమ్మం ముస్తాబైంది. నగరంలో అడుగడుగునా మూడు రంగుల జెండాలే దర్శనమిస్తున్నా యి. ఎటు చూసినా.. కాంగ్రెస్ ప్లెక్సీలతో సుందరంగా మారింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. పట్టణంలో ప్రధాన రహదారులు, చౌరస్తాలు, కూడళ్లు, విద్యుత్ స్తంభాలను కూడా కాంగ్రెస్ పార్టీ జెండాలు, ప్లెక్సీలతో అలంకరించారు. పట్టణంలో దాదాపు 45 అడుగుల కటౌట్స్, 20 అడుగుల సర్కిల్ హోర్డింగ్‌లు, భారీ కటౌట్‌లు, పెద్ద పెద్ద బెలూన్స్ ఏర్పాటు చేశారు.

# బాబ్లీ 14 గేట్లు ఎత్తివేత

>> ఒప్పందంలో భాగంగా బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లను జూలై ఒకటవ తేదీన తెరిచి 28వ తేదీ వరకు నీటిని కిందకు వదులుతారు. మహారాష్ట్రలో గోదావరి నదిపై 72 ప్రాజెక్టులు నిర్మించి ఉండటం వల్ల శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌కు నీరు అందడం సమస్యగా మారింది. దీనితో ఉత్తర తెలంగాణాకు నీటిని అందించేందుకు వరప్రదాయినిగా ఉన్న ఎస్సారెస్పీకి సమస్యలు చుట్టుముట్టాయి, దీనితో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల వర్షాకాలంలో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు ఎస్సారెస్పీకి అందకుండా పోతోందని రాష్ట్రం తన వాదనలు వినిపించింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత 2012లో సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తర్వులను జారీ చేసింది. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తరువాత ప్రతి ఏటా నీటిని తప్పనిసరిగా విడుదల చేయాలని స్పష్టం చేసింది. అప్పటి నుంచి కోర్టు ఉత్తర్వులను అనుసరించి ప్రతి ఏడాది వర్షాకాలంలో బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం ఒక ఆనవాయితీగా వస్తోంది. గత కొన్ని రోజులుగా మహారాష్ట్రతో పాటు బాబ్లీ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో ప్రాజెక్ట్‌కు వరద నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం బాబ్లీ ప్రాజెక్ట్‌లో జీరో పాయింట్ 0.47 టిఎంసీలకు గాను 332 మీటర్ల నీరు నిల్వ ఉంది.

# విశ్వనగరంగా హైదరాబాద్

>> వస్తున్నట్లు సమాచారం ఉందని, ఆలోపు హైదరాబాద్ అభివృద్ధికి మిలిట్రీ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నట్లు ప్రకటన ఇవ్వాలని కోరుతునానమని తెలిపారు. మిలిట్రీకి చెందిన 120.ఎకరాలు ఇస్తే 500.ఎకరాలు మన రాష్ట్ర భూములు ఇచ్చేందుకు తాము సిద్దంగా ఉన్నామని చెప్పినా కేంద్రం సహకరించడం లేదన్నారు. వచ్చే 15.ఆగస్టున ఔటర్ రింగ్ రోడ్డుపై సోలార్ రూఫ్‌తో నిర్మించిన సైక్లింగ్ వాక్‌ను ప్రారంభిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మహేందర్‌రెడ్డి, శంభీపూర్ రాజు, బండ్లగూడ జాగీర్ కార్పో రేషన్ మేయర్ మహేందర్‌గౌడ్,డిప్యూటీ మేయర్‌రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు 5 నుండి రైతు బంధు

>> పట్టా నెంబరు, విస్తీర్ణం, పంట వివరాలు, బ్యాంకు ఖాతా నెంబర్లు, మొబైల్ నెంబరు తదితర సమాచారాన్ని సేకరించి, వాటిని సరిచూసుకోవాలని సూచించింది. రాష్ట్రంలోని 2,845 గ్రామాలు, తండాలు, గూడేల పరిధిలో ఆదివాసీ, గిరిజనుల ఆధ్వర్యంలో ఉన్న 4,06,405 ఎకరాల పోడు భూములకు అధికారులు పట్టాల పంపిణీ చేస్తున్నారు. వీటి ద్వారా 1,50.224 మంది గిరిజనులకు మేలు చేకూరుతోంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కొత్తగూడెం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందచేస్తున్నారు. వీరందరి వివరాలను ఈ నెల 4వ తేదీ నాటికి నమోదు చేసిన తదుపరి 5వ తేదీ నుండి రైతు బంధు సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు.

## వారం - వర్జ్యం

2-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
చతుర్దశి రా.07-13; జ్యేష్ఠ మ.12-31
వర్జ్యం లేదు
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి సూచన.

**వృషభం:** వ్యతిరేకతలున్నా పనులు పూర్తి చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు.

**కర్కాటకం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** అనుకున్నది సాధిస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. సాహిత్య సమావేశాల్లో పాల్గొంటారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సంతాన ప్రాప్తి.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** వృథా కాలక్షేపం చేస్తారు. ధన వృద్ధి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రూ.65 లక్షల జరిమానా

>> నగరాలలో పట్టుబడ్డారు. కాగా దీనిపై 2022 జనవరి నెల 24వ తేదీన పోలీసులకు ఫిర్యాదు అందగా ఈ ఫిర్యాదుపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేయగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఈ ఘటనలో నేరగాళ్ల నేరం ఏ మేరకు వుందో...? బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కూడా అంతమేరకు వుందని పోలీసుల పరిశీలనలో తేలింది. సైబర్ సెక్యూరిటీ విషయంలో బ్యాంకు యాజమాన్యం ఏ మాత్రం సవ్యంగా వ్యవహరించలేదని తేలింది. బ్యాంకు సర్వర్ భద్రత విషయంలోనూ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించలేదని తేలింది. వందల కోట్ల రూపాయల ప్రజా ధనం వుండే బ్యాంకులో కనీస జాగ్రత్తలు లేకపోవడంతో మహేష్ బ్యాంకుపై సైబర్ నేరగాళ్లు దాడిచేసి 12.48 కోట్ల రూపాయలను దోచుకున్నారని పోలీసులు తేల్చారు. ఇంత పెద్ద మొత్తంలో లూటీ అయినా ఏదో కొన్ని లక్షల రూపాయలు మినహా మిగతా సొమ్ము నేటికీ పట్టుబడలేదు. దీం తో మహేష్ బ్యాంకుపై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్యాంకు లైసెన్స్‌ను సస్పెండ్ చేయాలని సిటీ కొత్వాల్ ఆనంద్ ఆర్‌బిఐ గవర్నర్‌కు లేఖ రాశారు. సిటీ కొత్వాల్ లేఖ ను పరిశీలించిన ఆర్‌బిఐ గవర్నర్ సైబర్ నేరాల నివారణ విషయంలో జాగ్రత్తలు వహించనందుకు మహేష్ బ్యాంకుకు 65 లక్షల రూపాయల భారీ జరిమానా విధించి ంది. దేశంలో ఒక సహారార బ్యాంకుకు ఆర్‌బిఐ ఇంతటి భారీ జరిమానా విధించడం ఇదే తొలిసారి.

## సాక్షులకూ సమన్లు

>> అభియోగాలు నమోదు చేసి సాక్షుల విచారణ ప్రక్రియను ప్రారంభించింది. డిశ్చార్జి పిటీషన్లను కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ సబితా ఇంద్రారెడ్డి,శ్రీలక్ష్మీ,కృపానందం హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు... శ్రీలక్ష్మిని కేసు నుంచి తొలగించగా... సబితా ఇంద్రారెడ్డి, కృపానందం పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే... విచారణపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో సిబిఐ కోర్టు సాక్షుల విచారణ ప్రక్రియ వేగంగా నిర్వహిస్తోంది. మొత్తం 180 మంది సాక్షుల్లో ఇప్పటి వరకు 88 మంది విచారణను పూర్తి చేసింది. విచారణ ప్రక్రియ పురోగతిని ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టుకు నివేదిస్తున్న సిబిఐ కోర్టు... మిగతా సాక్షుల విచారణకు కూడా షెడ్యూలు ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత నేత,సిఎంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో అనంతపురం జిల్లా ఓబుళాపురంలోని గనులను గాలి జనార్దర్‌రెడ్డికి చెందిన ఓబులాపురం మైనింగ్ కంపెనీకి గనుల లీజులు కేటాయింపులు జరిగాయి. అయితే గనుల లీజుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయని సిబిఐ కేసు నమోదు చేసింది. అప్పటి నుంచి ఈ కేసు విచారణ జరుగుతోంది. తాజాగా ఈ కేసు విచారణను సిబిఐ కోర్టు ముమ్మరం చేసింది.




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

2-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 152 పేజీలు : 10+4 వెల : 8.00


రాష్ట్రపతి ముర్ముకు మైసూరు వర్సిటీ గౌరవ డాక్టరేట్

ప్రపంచంలో 4వ అతిపెద్ద బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి

5లో

# మంటల్లో మసి



## క్షణాల్లో బస్సు దగ్ధం

**25 మంది ప్రయాణికులు సజీవదహనం**

**మహారాష్ట్రలోని సింద్‌ఖేద్రజ ప్రాంతంలో ఘటన**

**టైరు పేలిపోవడంతో డివైడర్‌ను ఢీకొట్టిన బస్సు**

**ఆయిల్‌ట్యాంక్ పేలడంతో ఎగసిన మంటలు**

**కళ్లముందే కాలిపోతున్నా ఏం చేయలేకపోయాం..**

**మానవతప్పిదమేనంటున్న పోలీసులు**

**ఘటనాస్థలాన్ని పరిశీలించిన సిఎం షిండే**

**పుణె, జులై1:** మహారాష్ట్రలో శనివారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఘటన సమయంలో ప్రయాణికుల్లో చాలా మంది నిద్రిస్తున్నారని, బస్సు కాలిపోవడంతో వారు నిద్రలోనే సజీవదహనమయ్యారని తెలుస్తోంది. బుల్దానా జిల్లాలో జరిగిన ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులు బస్సు కిటికీలు పగలకొట్టి ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో ఒకరు మీడియాతో మాట్లాడారు. 'టైరు పేలిపోవడంతో బస్సు డివైడర్‌ను ఢీ కొట్టింది. దాంతో క్షణాల్లో బస్సు అంతా మంటలు వ్యాపించాయి. వెనుకవైపు కిటికీలు బద్ధలుకొట్టి నా తోటి ప్రయాణికుడు, నేను బయటపడ్డాం' అని ఆ ప్రయాణికుడు వెల్లడించారు. ఈ ప్రమాదంపై స్థానికుడొకరు మాట్లాడుతూ కిటికీ అద్దాలు పగలకొట్టి నలుగురైదుగురు బయటపడినా,

≫2



# ఆ 5 పైనే బిజెపి గురి

**ఉన్నతస్థాయి భేటీలో సంస్థాగత మార్పులపై చర్చలు**

**పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల ఇన్‌చార్జిలకు నడ్డా, అమిత్‌షా దిశానిర్దేశం**

**ఎన్నికల వ్యూహరచనపై మరికొన్ని భేటీలు**

**న్యూఢిల్లీ, జులై1:** పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగానే ఢిల్లీలో బిజెపి సంస్థాగత వ్యవహారాలపై కీలక సమావేశం నిర్వహించింది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శులు, అన్ని రాష్ట్రాల ఇంచార్జ్‌లు, మోర్చాల అధ్యక్షులు, మోర్చాల ఇంచార్జ్‌లతో జెపి నడ్డా, అమిత్ షా, బిఎల్ సంతోష్ సమావేశమయ్యారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో పార్టీ సమన్వయ లోపాలను కూడా చర్చించి వాటిపరిష్కార బాధ్యతలను ఇన్‌ఛార్జిలపై ఉంచారు. పార్టీ బలోపేతం, సంస్థాగత అంశాలు, 2024 సార్వత్రిక ఎన్నికలు, అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలపైచర్చ జరగనుంది. బిజెపి కేంద్ర కార్యాలయంలో

≫2

# జన గర్జనకు అంతా సిద్ధం

**భట్టి పాదయాత్ర ముగింపుతో నేడు ఖమ్మంలో భారీ బహిరంగ సభ**

**హాజరుకానున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్**

**పార్టీలో చేరనున్న మాజీ ఎంపి పొంగులేటి**

**మూడు రంగుల జెండాలతో ముస్తాబైన ఖమ్మం**



శనివారం ఖమ్మంలో జరిగిన పాదయాత్రలో అభివాదం చేస్తున్న సిఎల్పీ నేత భట్టి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నేటి తెలంగాణ జన గర్జన సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సభకు సుమారు ఐదు లక్షల మందిని సమీకరించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఇందుకుగాను నగర శివారులో ఎస్ఆర్ గార్డెన్ వెనుక భాగంలో దాదాపు వంద ఎకరాల ఖాళీ స్థలాన్ని ఈ బహిరంగ సభకు ఎంచుకున్నారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కాగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పేరుతో ఈ ఏడాది మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభించి పాదయాత్ర ముగింపు సభ కూడా ఇదే వేదికపై జరుగనుంది. కాంగ్రెస్ అగ్రనేత పాల్గొనే ఈ సభలో ఏఐసీసీ నేతలు, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తెలంగాణలోని పలువురు మాజీలు, ఎంపీలు,

≫2

# పోడు భూములకు 5 నుండి రైతు బంధు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణలోని పట్టాలు పంపిణీ చేసిన పోడు భూముల రైతులకు ఈ నెల 5వ తేదీ నుండి రైతు బంధు పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఇందుకోసం సంబంధిత శాఖ అధికారులు ఈ నెల 4వ తేదీ వరకూ పోడు భూములు పట్టాలు పొందిన రైతులకు సంబంధించిన వివరాలను సేకరించాలని ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. అర్హులైన పోడు రైతుల వివరాలను పూర్తి స్థాయిలో సేకరించి వాటిని నమోదు చేయాలని స్పష్టం చేసింది. పోడు భూములు పట్టాలు పొందిన రైతుల పేర్లు,

≫2

**1,50,224 మంది రైతులకు పెట్టుబడి సాయం**

## మహేష్ బ్యాంకుకు రూ.65 లక్షల జరిమానా

**సైబర్ లూటీ కేసులో విధించిన ఆర్‌బిఐ**

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బంజారాహిల్స్ లోని మహేష్ బ్యాంకు సైబర్ లూటీ కేసులో ఆర్‌బిఐ కీలక నిర్ణయం తీసుకుంది. 2022 జనవరి నెలలో జరిగిన ఈ కేసులో సైబర్ నేరగాళ్లు బ్యాంకు సర్వర్‌లో చొరబడి నెట్ బ్యాంకింగ్ ద్వారా 12.48 కోట్ల రూపాయలను కాజేయడం తెలిసిందే. ఈ ఘటనలో నైజీరియాతో పాటు భారత్‌కు చెందిన అనేక మంది నేరగాళ్లు వుండగా ఇందులో అనేక మంది పట్టుబడడం విదితమే. బ్యాంకు ఉద్యోగుల ఈ మెయిల్స్‌కు అ డ్డగోలు మెయిల్స్ పంపడం ద్వారా, బ్యాంకులోని కంప్యూటర్లలో వున్న సమాచారాన్ని కాజేసి, వీటి ఆధారంగా సర్వర్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లా ఈ లూటీకి పా ల్పడడం అప్పట్లో తీవ్ర సంచలనం రేపింది. ఈ నేరానికి పాల్పడ్డ నిందితులు నైజీరియాతో పాటు దేశ వ్యాప్తంగా అనేక

≫2

# విశ్వనగరంగా హైదరాబాద్

**మోడీజీ! రక్షణ శాఖ భూములు అప్పగించండి**

**మూసీపై రూ.10.వేల కోట్లతో సుందరీకరణ, స్కైవేలు**

**దేశంలోనే 100 శాతం సివరేజి ప్లాంట్లు ఉన్న మెట్రోసిటీ హైదరాబాద్: మంత్రి కెటిఆర్**

**హైదరాబాద్ (నార్సింగి), జూ 1 ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంను విశ్వ నగరంగా మార్చేందుకు సీఎం కేసీఆర్ రేయింబవళ్లూ కష్టపడుతున్నారని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లతో కలిసి కేటీఆర్ ఔటర్‌పై నార్సింగి ఇంటర్ చేంజ్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9.ఏళ్ల కాలంలో హైదరాబాద్‌ను శరవేగంగా అభివృద్ధి చేశామని తెలిపారు. హైదరాబాద్‌కు మణిహారంగా ఉన్న ఓఆర్ఆర్‌పై అవసరమైన అన్ని ప్రాంతాలలో ఇంటర్ చేంజ్ రోడ్లు నిర్మించి ఇచ్చామన్నారు. నార్సింగిలో రూ.29.50కోట్లతో 20.వ,ఇంటర్ చేంజ్ రోడ్డును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. ఓఆర్ఆర్‌పై వాహనాల వేగాన్ని 100 నుంచి 120.కిలోమీటర్ల వేగానికి అనుమతించాలని ఎంపి రంజిత్‌రెడ్డి సీఎంను కోరిన వెంటనే అందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. శంషాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నిదులు ఇవ్వాలని కోరిన వెంటనే రూ.50.కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ప్రజల కష్టాలు దూరం అవుతాయంటే ఎన్ని నిధులు ఇచ్చేందుకైనా సీఎం కేసీఆర్ ముందుంటారని స్పష్టం చేశారు. వచ్చే రెండున్నర సంవత్సరాలలో రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు నిర్మించతలపెట్టిన మెట్రోరైల్ పనులు పూర్తవుతాయన్నారు. మెట్రో వచ్చాక ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మంచిరేవుల నుంచి నాగోలు వరకు మూసీ నదిపైనే 14.బ్రిడ్జిలు



శనివారం నార్సింగిలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామని, ఐదింటికి టెండర్లు జరుగుతన్నాయని, మరో 9.పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. మూసీపై ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మిస్తే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలా వరకు తగ్గిపోతుందన్నారు. రూ.10.వేల కోట్లు వెచ్చించి మూసీ సుందరీకరణ పనులు, స్కైవేలు, 14.బ్రిడ్జిలు నిర్మిస్తామన్నారు. బిహెచ్‌ఇఎల్ నుంచి మహేశ్వరం-కందుకూరు వరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. రూ.3,886కోట్లు వెచ్చించి హైదరాబాద్ మహానగరంలో శివరేజీ ప్లాంట్లు నిర్మిస్తున్నామని, దీంతో 1200.ఎంఎల్‌డిల సామర్థ్యం గల శుద్ధి చేసిన నీరు అందుబాటులోకి వస్తుందని, ఈ నీటిని బిల్డర్లు అందరూ భవన నిర్మాణాలకు ఉపయోగించాలని ప్రత్యేక జీవో తీసుకువస్తామని వివరించారు. ఇది పూర్తయితే 100.శాతం శివరేజీ కలిగిన మెట్రో సిటీగా మన హైదరాబాద్ నిలుస్తుందన్నారు. వచ్చే వారంలో ప్రధాని మోడీ మన రాష్ట్రానికి

≫2



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రులు తలసాని, ఇంద్రకరణ్

# వైభవంగా బోనాలు

**వేడుకలకు రూ. 15 కోట్లు**

**సమీక్ష జరిపిన మంత్రులు ఇంద్రకరణ్, తలసాని**

**హైదరాబాద్, జూలై 1 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండగను వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. శనివారం బోనాల ఏర్పాట్ల నిర్వహణపై దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, పాడిపరిశ్రమల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులతో సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. బోనాల ఉత్సవాల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సిఎం కెసిఆర్‌బోనాల పండగను రాష్ట్ర పండుగగా ప్రకటించి, గత తొమ్మిది సంవత్సరాలూ ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారు. బోనాల ఉత్సవాలకు ఈ యేడాది రూ.15కోట్లు కేటాయించారని, ఆ నిధులను సద్వినియోగం చేసుకుని బోనాలను ఘనంగా నిర్వహించాలని చెప్పాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ప్రభుత్వ విప్,

≫7



## టమోటా @ 150

**రికార్డు స్థాయిలో ధరలు**

**హైదరాబాద్, జులై1, ప్రభాతవార్త:** టమాటా ధరలు రికార్డు స్థాయిలో పలుకున్నాయి. సాధారణంగా ఈ సీజనులో టమాటా ధరలు చాలా తక్కువగా ఉంటాయి. కానీ డిమాండ్‌కు సరిపడా సరఫరా చేకపోవడంతో ఎన్నడూ లేని విధంగా టమాటా ధర గరిష్ట స్థాయికి చేరింది. ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్‌లో ఏ గ్రేడ్ టమా హోల్ సేల్ ధరల్లో కిలో 130 రూపాయలు పలుకుతోంది. రిటైల్ మార్కెట్‌కు వచ్చేసరికి ఇది 150 రూపాయలు దాటుతోంది. రానున్న రోజుల్లో ఇది 200 రూపాయలకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని

≫2



# బాబ్లీ 14 గేట్లు ఎత్తివేత

**అక్టోబరు 28 వరకు నీటి విడుదల**


**నిజామాబాద్, జూలై 1, ప్రభాతవార్త:** శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఎగువ భాగంలో మహారాష్ట్రలో ఉన్న బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లను శనివారం ఎత్తివేశారు. కేంద్ర జలసంఘం ఈఈ వెంకటేశ్వర్లు, ఎస్‌డీఈ ప్రజిత్, మహారాష్ట్ర నీటి పారుదల శాఖ అధికారులు, బాబ్లీ ప్రాజెక్ట్ ఈఈ బన్సోడ్, డీఈఈ పొద్దర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ జలవనరుల విభాగం ఈఈ చక్రపాణి, ఎఈఈ వంశీ సారథ్యంలో గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదిలారు. శనివారం మొత్తం 14 గేట్లను ఎత్తివేశారు. అంతరాష్ట్ర నదీజలాల

≫2

# 33 మంది సాక్షులకూ సమన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై1:** పన్నెండేళ్ల క్రితంఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం రేపిన ఓబుళాపురం గనుల కేసు విచారణ ప్రక్రియ వేగవంతమైంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నాంపలిల్లో ఉన్న సిబిఐ కోర్టు వేగవంతం చేసింది. ప్రతి రోజూ సాక్షుల విచారణను కొనసాగిస్తోంది. ఈ కేసులోని నిందితుల డిశ్చార్జి పిటీషన్లను కొట్టివేసి అభియోగాలు నమోదు చేసిన న్యాయస్థానం... రోజూ ఒకరు లేదా ఇద్దరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తోంది. కేసులో సాక్షులుగా ఉన్న 33 మందిని జూలై నెలలోనే విచారించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ మేరకు 33 మందికి సమన్లు జారీ చేసింది. అనంతపురం జిల్లా సరిహద్దుల్లో గనుల లీజులు,తవ్వకాల్లో అక్రమాలు జరిగాయన్న అభియోగంపై సిబిఐ 2011 డిసెంబర్‌లో కర్ణాటక నేత గాలి జనార్ధన్‌రెడ్డి, ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ఎండీ బీవీ శ్రీనివాస్‌రెడ్డిపై మొదటి చార్జిషీట్ దాఖలు చేసింది. ఆ తర్వాత పరిశ్రమల శాఖ మాజీ కార్యదర్శి,సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని అరెస్ట్ చేసింది. అనంతరం 2012 మార్చిలో ఆమెతో పాటు గనుల శాఖ మాజీ సంచాలకుడు వి.డి. రాజగోపాల్‌పై అనుబంధ చార్జిషీట్ సమర్పించింది. ఆ తర్వాత గాలి జనార్దన్‌రెడ్డి పిఏ మెర్‌ఫుజ్ అలీఖాన్‌పై 2013లో... వైఎస్ హయాంలో గనుల శాఖ మంత్రిగా చేసిన ప్రస్తుత తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కృపానందంపై 2014 ఏప్రిల్‌లో సిబిఐ కోర్టులో అనుబంధ చార్జిషీట్లు దాఖలు చేసింది. ఈ క్రమంలో దాదాపు 12 ఏళ్ల క్రితం నమోదైన ఈ ఓబుళాపురం గనుల కేసు కొలిక్కి వచ్చే దిశలో వెళ్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ కేసును ప్రతి రోజు విచారించేందుకు సిద్ధమైంది. అయితే ఏళ్ల తరబడి ఈ కేసు విచారణ ప్రక్రియలో చప్పుకోదగిన పురోగతి కనిపించలేదు. నిందితుల డిశ్చార్జి పిటిషన్ల దశలోనే చాలా కాలం కొనసాగింది. అయితే గతేడాది బళ్లారి వెళ్లేందుకు అనుమతివ్వాలని కోరుతూ...గాలి జనార్దన్‌రెడ్డి వేసిన పిటీషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏళ్ల తరబడి కేసు ఎందుకు ముందుకెళ్లడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ విచారణకు వివిధ దశల్లో గడువు ఎందుకు ముందుకెళ్లడం లేని ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ... విచారణకు వివిధ దశల్లో గడువు విధించింది. నిందితుల డిశ్చార్చి పిటీషన్లను తేల్చేందుకు గతేడాది ఆగస్టు 29 నాటికి గడువు విధించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో... సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సిహెచ్ రమేశ్‌బాబు రోజువారీ విచారణ చేపట్టి వేగం పెంచారు. నిందితులు సబితా ఇంద్రారెడ్డి,శ్రీలక్ష్మి,రాజగోపాల్, కృపానందం,అలీఖాన్ డిశ్చార్జి పిటీషనన్లనుకొట్టివేస్తూ... గతేడాది అక్టోబర్ 17న సిబిఐ కోర్టు తీర్పులు వెల్లడించింది. అదే నెల 29వ తేదీన నిందితులందరిపై

≫2



**ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ వడివడిగా సాగిస్తున్న సిబిఐ**

సైబర్ నేరాలను నివారించేందుకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిఎస్‌సిఎస్‌బి)ను రాబోయే రోజుల్లో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశాలున్నాయి. తెలంగాణలో ఏర్పాటైన టిఎస్‌సిఎస్‌బి దేశంలోనే మొదటిది కాగా రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, జార్ఖండ్ రాష్ట్రాలకు నోడల్ ఏజెన్సీగా వుంది. ఇందులో రెండు ఉప విభాగాలు వుండగా మొదటి క్రైం వింగ్, రెండవది సైబర్ సెక్యూరిటీ వింగ్. ఈ రెండు ఉప విభాగాలకు ఎస్‌పి స్థాయిలో వున్న ఇద్దరు అధికారులు పర్యవేక్షకులుగా వుంటారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం దేశవ్యాప్తంగా వున్న టోల్ ఫ్రీ నంబర్ 1930 నంబర్‌కు నిత్యం వేలాది కాల్స్ వస్తుండగా, ఇందులో తెలంగాణకు సంబంధించిన కాల్స్‌ను టిఎస్‌సి ఎస్‌బిలోని కాల్ సెంటర్‌లోని ఉద్యోగులు రిసీవ్ చేసుకుంటారు.



బాధితులు నేరుగా ఫోన్ చేసే అవకాశం ఉండడంతో పాటు వెబ్‌సైట్ ద్వారాకూడా ఫిర్యాదులు చేసే అవకాశంవుంది. సైబర్ నేరాల విచారణకు టిఎస్‌సి ఎస్‌బిలో ఐదువందల మందివరకు నిపుణులైన అధికారులు, ఇతర సిబ్బందివున్నారు. టిఎస్‌సిఎస్‌బికి నిత్యం 700కాల్స్ వస్తుండగా ఇందులో 50 శాతం ఇదివరకు చేసిన ఫిర్యాదులపై బాధితులు దర్యాప్తు ఏస్థాయిలోవుందో తెలుసుకునేందుకు చేస్తుండగా, మిగతాకాల్స్ సాధారణ ఫిర్యాదులుగా వుంటున్నాయి. సైబర్ నేరాల విచారణ వరకు వస్తే ఇదివరకు ఒక కేసు విచారణకు సగటున రెండు వేల గంటల సమయం పట్టగా దీనిని ప్రస్తుతం 250గంటలకు కుదించారు. టిఎస్‌సిఎస్‌బి ఏర్పాటుతో రాబోయే రోజుల్లో కచ్చితంగా సైబర్ నేరాలు తగ్గడంతోపాటు నేరగాళ్ల అరెస్టుపెరుగుతుందని, దీంతోపాటు పట్టుబడ్డ నిందితులకు శిక్షలు కూడా పెరుగుతాయని ఈ విభాగం డైరక్టర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న సైబర్ నేరాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

దేశంలో సైబర్ నేరాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఆ రాష్ట్రం ఈ రాష్ట్రం అనే బేధం లేకుండా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఇప్పుడు సైబర్ నేరగాళ్ల బారినపడి విలవిలలాడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. సామాన్యుడి నుంచి సంపన్నుల వరకు, చోటా ఫైనాన్స్ సంస్థల నుంచి బడా బ్యాంకుల వరకు సైబర్ నేరగాళ్ల దేనిని వదలడం లేదంటే వారి చేతివాటం ఊహించుకోవచ్చు. ఒకప్పుడు సైబర్ నేరాలకు రాజస్థాన్‌లోని రెండు నగరాలు కేరాఫ్‌గా వుండగా ఇప్పుడు ఢిల్లీ, బెంగాల్, యుపిలోని ఇంకొన్ని నగరాలతో పాటు ఆఖరుకు హైదరాబాద్ కూడా ఈ తరహా నేరాలకు నిలయంగా మారుతోంది. ఒక ప్రాంతానికి చెందిన నేరగాళ్లు మరో ప్రాంతాన్ని టార్గెట్ చేస్తుండడం ఒక ఎత్తయితే ఒక దేశంలో వుంటున్న నేరగాళ్లు మరో దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతుండడం పెరిగిపోతోంది. ఈ తరహా నేరాల నివారణకు అడ్డగోలు బల్క్ ఎస్‌ఎంఎస్‌లపై నిషేధం విధించడంతో పాటు సైబర్ నేరగాళ్లకు కనీసం ఆరు నెలల పాటు బెయిలు రాకుండా చూసి, ఈ తరహా కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారించి నేరగాళ్లకు కఠిన శిక్షలు పడేలా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. చీకట్లో చిరుదీపంలా అన్నట్లుగా సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు తెలంగాణ సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరోసైబర్ నేరాల నివారణలో మేలుచేసేఅవకాశాలు కనిపిస్తున్నాయి. అమాయకులు, అత్యాశాపరులు, అజాగ్రత్తపరులు వాస్తవాలు తెలుసుకోకుండా గుడ్డిగా దేనినిపడితే దానిని నమ్మినంత కాలం మోసగాళ్ల ఆగడాలు కొనసాగుతూనే వుంటాయనడానికి దేశంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు ఒక ఉదాహరణగా నిలుస్తాయి. నిన్నమొన్నటి వరకు సైబర్ నేరగాళ్ల అంటే నైజీరియన్లే గుర్తుకు వచ్చేవారు. ఇప్పుడు భారత్‌లోని సైబర్ నేరగాళ్ల వారిని మించిపోయారని పోలీసుగణాంకాలు చెబుతున్నాయి. హిందీలో ఓ నానుడి వుంది. జబ్‌తక్ బేవకూబ్ రహతా తబ్‌తక్ సమజ్ దారి ఉస్‌కో లూట్‌తే రహేంగే... అమాయకులు, అత్యాశాపరులు మోసపోతున్న ఘటనలకు ఈ నానుడిసరిగ్గా అతికినట్లు సరిపోతుంది. ఈ క్రమంలో బాధితులు లక్షలాది రూపాయలు నష్టపోతూ లబోదిబోమంటూ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నా ప్రయోజనం లేకుండాపోతోంది. అయాచితంగా వచ్చేదాని కోసం వెనుకా ముందు ఆలోచించకుండా మోసగాళ్ల చెబుతున్నట్లుగా ఆడుతున్న కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తూ నిండామునుగుతున్నారు. దేశవ్యాప్తంగా అన్నిప్రాంతాలలో ఈ తరహా మోసాలు చాలాకాలంగా కొనసాగుతూనే వున్నాయి. ఈ తరహామోసాలపై సిఐడితోపాటు సైబర్ క్రైం, ఆయా ప్రాంతాల పోలీసులు ప్రత్యేకంగా వాల్‌పోస్టర్లు ఏర్పాటుచేసి మరీ ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి



సంఖ్య తగ్గడంలేదంటే మోసగాళ్ల మాయాజాలం ఎంత పగడ్బందీగా వుందో ఊహించుకోవచ్చు. ఈ తరహా మోసాలు చేసే వారు ఒకప్పుడు నైజీరియా దేశస్తులు కాగా ఆ తరువాత రాజస్థాన్‌లోని భరత్‌పూర్, జాం తారాతోపాటు ఢిల్లీ, యుపి, హరియాణా, బెంగాల్‌తోపాటు ఇటీవల హైదరాబాద్‌లో ఈ తరహా నేరగాళ్ల పెరిగిపోతున్నారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్, జాంతారకు చెందిన బడాకేడీలు తమ సెల్‌ఫోన్ నంబర్లు ఇతరగరాలలో వున్నట్లుగా మాయచేస్తూ ఆయా నగరాలలోని స్థానిక నేరగాళ్లతో మిలా ఖత్ అవుతూ మోసాలు చేస్తున్న తీరు పోలీసులను సైతం షాక్‌కు గురిచేయసాగింది. ఈ మోసాలకు పాల్పడే నేరగాళ్ల ముందుగా బల్క్ ఎస్‌ఎంఎస్‌లను దేశవ్యాప్తంగా లక్ష మందికి ఒకేసారి పంపుతారు. మీకు విదేశీ లాటరీ వచ్చిందని, దీని విలువ కోటిరూపాయలని అందులో వుంటుంది. ఇదే సమయంలో మీకు ఖరీదైన బహుమతి వచ్చిందని కూడా వుంటుంది. ఈ లాటరీ, బహుమతిని తీసుకోవడానికి కొంతఖర్చు అవుతుందని అందులో వుంటుంది. ఈ తరహా ఎస్‌ఎంఎస్‌లను చాలామంది నమ్మరు. కానీ వేలల్లో ఒకరు దీనిని నమ్ముతూ మోసగాళ్ల చెప్పినట్లుగా నడుచుకుంటారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మీ లాటరీ లేదా బహుమతి మీకు రావాలంటే ముందుగా మేము చెప్పినట్లుగా పలానా బ్యాంకుల్లో కొంతనగదు జమచేయండని మోసగాళ్ల చెబు తారు. అయితే మోసగాళ్ల చెప్పే బ్యాంకు ఖాతాలు వారివి కావు. వారికి సహకరించే స్థానిక నేరగాళ్లవి కావడం విశేషం. బ్యాంకుల్లో నగదు జమ చేయడంవల్ల ఒకవేళ మోసపోయినా పోలీసులకు ఫిర్యాదుచేస్తే మోసగాళ్ల ఎలాగూ పట్టుబడతా రనే ఉద్దేశంతో చాలామంది వారు సూచించినట్లుగా రాజస్థాన్, ఢిల్లీ, ముంబాయి, ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల పట్టణాలలో వున్న బ్యాంకుఖాతాలకు నగదు జమచేస్తారు. ఒకసారి నగదు జమ చేసిన తరువాత మోసగాళ్ల వెంటనే వాటి నుంచి నగదు డ్రా చేసేస్తుంటారు. ఒకసారి నగదు డ్రా చేసు కున్న తరువాత మోసగాళ్ల బాధితులకు మళ్లీమళ్లీ ఫోన్‌లు చేస్తూ రకరకాల ఖర్చుల పేరిట ఐదారుసార్లు అంతకుమించి నగదుపంపాలని కోరుతూ డబ్బులను తెప్పించుకుంటున్నారు. ఇలా మోసాల ద్వారా ఆర్జించిన సొమ్ముతో నేరగాళ్ల జల్సా జీవితాలు గడుపుతూ తరచూ స్థావరాలు మారుస్తూ సెల్‌ఫోన్ల ను కూడా మారుస్తున్నారు. ఈ తరహా ఘటనలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదుచేస్తూ నేరగాళ్లను అరెస్టు చేస్తూ జైళ్లకు తరలిస్తున్నా వారివద్ద నయా పైసాకూడా లేకపోవడంతో బాధితులకు ఎలాంటి మేలు చేయలేకపోతున్నారు. సైబర్ నేరగాళ్ల కొత్తతరహా నేరాలలోబ్యాంకుల సర్వర్లను హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకోవడం. 2022 జనవరి నెలలో నగరంలోని బంజారాహిల్స్‌లో గల మహేష్ బ్యాంక్ సర్వర్‌ను హ్యాక్ చేసిన విదేశీ నేరగాళ్లస్వదేశీ నేరగాళ్లతో చేతులు కలిపి ఏకంగా 12.90కోట్ల రూపాయలను లూటీ చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు ముందు మూడు బ్యాంకులను సైబర్ నేరగాళ్ల ఇదే తరహాలో దోచుకోవడం విశేషం. నెట్ బ్యాంకింగ్‌లో వున్న లొసుగు లను తమకు అనుకూలంగా మలచుకుంటున్న సైబర్ నేరగాళ్ల ఈ తరహా నేరాలకు పాల్పడుతుండడం దేశవ్యాప్తంగా గల బ్యాంకుల సర్వర్ల భద్రతపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. బ్యాంకులకు సర్వర్లు సమకూర్చే సాఫ్ట్‌వేర్ సంస్థలు ప్రైవేటువి కావడం, ఇందులోని సిబ్బంది తరచు ఉద్యోగాలు మారుతుంటున్న నేపథ్యంలో ఎక్కడైనా ఏదైనా తేడావస్తే సంస్థ రహస్యాలు బయటకు వెళ్లి చివరకు సైబర్ నేరగాళ్ల పాలయ్యే ప్రమాదం వుందని, అంతిమంగా ఇది బ్యాంకుల్లో వుండే నిధులను కాజేసేవరకు వెళ్లవచ్చని పోలీసులు చెబుతున్నా ఈ విషయాన్ని బ్యాంకుల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. బ్యాంకుల్లో సర్వర్‌లు సరిగ్గా పనిచేయకపోవడంపై సైబర్ నేరగాళ్ల తమకు అనుకూలంగా మలచుకునే వీలుందని పోలీసులు చాలా కాలంగా హెచ్చరిస్తూ వస్తున్నారు. ఒకవేళ నిజంగానే సైబర్ నేరగాళ్ల జాతీయ, కార్పొరేట్ బ్యాంకుల సర్వర్లపై దాడిచేస్తే అప్పుడు జరిగే పరిణామాలు ఊహించడానికి కూడా భయంగా వుంటాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈఘటనలపై జాతీయ, కార్పొరేట్‌సహా అన్ని బ్యాంకులు పాఠాలు నేర్వాల్సిన అవసరం ఎంతైనావుంది. ఇదిలా వుండగా ఈ తరహా మోసాలలో ముఖ్య భూమిక వహిస్తున్న బల్క్ ఎస్‌ఎంఎస్‌లపై నిషేధం విధించాలన్న కేంద్రహోంశాఖ నిర్ణయం కాగితాలకే పరిమితమైంది. లాటరీలు, బహుమతులతోపాటు పెళ్లిసంబంధాలు ఇలా అనేకరకాల మెసేజ్‌లను పంపుతున్న వారిపై నిఘా ఉంచడంతోపాటు ఇటువంటి సందేశాలను పూర్తిగా నిషేధించాలని కేంద్రం 12ఏళ్ల క్రితమే నిర్ణయించింది. దీనిపై సెల్‌ఫోన్ కంపెనీలకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. అయితే ఎందుకో తెలియదుకానీ చివరినిమిషంలో ఈనిర్ణయం అమలు కాలేదు. ఈవిషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్ల ఆట కట్టినట్టేనని చెప్పాలి. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కఠిన శిక్షలు పడాలంటే ఇప్పుడు వున్న చట్టాలకు బదులు సిఆర్‌పిసిలో మరింత సవరణ చేయాలని, ఐపిసి సెక్షన్లలోనూ పదును పెంచాలని వారు సూచిస్తున్నారు. ఇప్పుడున్నచట్టాలను మార్చడం ద్వారా ఈ తరహా పాల్పడే వారికి వెంటనే బెయిల్ రాకుండా నివారించవచ్చని, దీంతో పాటు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో సైబర్ నేరాలను విచారించి నేరగాళ్లకు కనీస పక్షంలో ఏడేళ్లకు పైగా జైలు శిక్షలు పడేలా చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ●

---

# మనసులు కలిసాయా?

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

చేతులు కలిసాయి.. మనసులు కలిసాయా? విపక్షాల భేటీ అనంతరం వినిపిస్తున్న పెద్దప్రశ్నఇదే. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని అధికారం నుంచి తొలగించాలనే లక్ష్యంతో ఓ 16 విపక్షాలు ఒక వేదికపైకి వచ్చి గత శుక్రవారం (23, జూన్) మంతనాలు జరిపాయి. దానికి ముందు రెండు నెలలుగా కాలికి బలపం కట్టుకొని తిరిగి ఈవిపక్షాల నాయకులందరినీ కలిసి, కూర్చుని మాట్లాడుకుందాంరండని ఆహ్వానించిన వారు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్. ఆయన ప్రయత్నాలు ఫలించి చివరికి చాలా మంది వచ్చి పాట్నాసభలో చేతులు కలిపి సుదీర్ఘంగానే చర్చలు జరిపారు. నితీశ్ పిలిచిన వారిలో కొందరు రాలేదు. కొందరిని ఆయన పిలవలేదు. అలా ఆయన పిలిచినా రానివారిలో ముఖ్యమైన నేత బిఎస్‌పి అధినేత్రి మాయావతి కాగా, పిలిపించుకోని నేత కెసిఆర్. వారిద్దరిని అలా ఉంచితే, వచ్చిన వారిలో కూడా అయిష్టంగానే కూర్చున్న ముఖ్యుడు ఢిల్లీ సిఎం కేజ్రివాల్. కాంగ్రెస్ అధ్యక్షుడైన ఖర్గే వచ్చారు. ఆయనతో పాటు రాహుల్‌గాంధీ కూడా వచ్చారు. ఆతిథ్యం ఇచ్చింది నితీశ్ కనుక సాధారణంగా ఆయన ఆధిక్యం వద్దన్నా కనబడుతుంది. మిగిలిన పార్టీలకంటె ఎక్కువ మంది ఎంపీల బలం ఉన్నది కనుక తమమాటే పైచేయి కావాలని కాంగ్రెస్ కూడా భావిస్తుంది. అది సహజమే. మిగిలిన వారంతా వారికి వంతపాడుతారా మరి! ఆ విషయంపైనే అందరూ దృష్టి కేంద్రీకరించారు. కాంగ్రెస్ చేసే ప్రతిపాదనలకు ఆప్ అడ్డుతగులుతూనే ఉంది. మమతది కూడా భిన్నస్వరమే. మరో పక్క స్టాలిన్ కూడా జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని వాంఛిస్తున్నవారే. ఇంతకాలం తండ్రిచాటు బిడ్డగానే ఉండిపోయిన స్టాలిన్ కరుణానిధి మరణానంతరం సిఎం కావడంతో తమిళనాట చక్రంతిప్పే అవకాశం దొరికింది. ఆ అవకాశాన్ని జాతీయస్థాయిలో ఉపయోగించుకోవాలన్నది ఆయన తాపత్రయం. కరుణానిధి ఉన్నప్పుడు ఆయన పలుమార్లు సిఎం అయినా ప్రధాని కావాలని ఎప్పుడూ ప్రకటించలేదు. రాష్ట్ర రాజకీయాలకే వారు పరిమితమయ్యారు. జయలలిత కూడా ప్రధాని పదవిపై కన్నేసినా, ఆ ఆలోచనకు దూరంగానే ఉండిపోయారు. కానీ స్టాలిన్ ఆలోచన ఇప్పుడు భిన్నంగా కనిపిస్తుంది. బిజెపితో జరిపేపోరులో తాను ముందువరుసలోకి రావాలన్నది ఆయన ఆకాంక్ష. కానీ ఆయనకు కాంగ్రెస్ మిత్రపక్షం కావడంతో రాహుల్‌ను కాదని ముందుకు వెళ్లలేరు. ఆ ఆలోచనల్లో సతమతమవుతున్న స్టాలిన్ విపక్ష భేటీలో కీలకంగానే వ్యవహరించినా, తనమాటే ఫైనల్ అనిపించుకోలేకపోయారు. అయితే ఆయన సొంతఅజెండా ఆయనకు ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్దతు కోరుతున్న ఆప్ అప్పటికే 11 పార్టీల మద్దతు కూడగట్టింది. ఇక కాంగ్రెస్ మద్దతు కూడా లభిస్తే విపక్ష భేటీలోతానుకూడా పైచేయి కావాలనుకొంది.



నితీశ్‌కుమార్

కానీ ఆప్ వ్యవహారశైలి గమనించిన ఖర్గే, తమ మద్దతు విషయం దాటవేస్తూ తర్వాత చూద్దామనడంతో కేజ్రివాల్ అలకతోనే సమావేశం ముగిసింది. ఆయన కూడా 'క్రియాశీలకం'గా సమావేశంలో వ్యవహరించలేదనే తెలుస్తోంది. ఎన్సీపి అధినేతగా శరద్‌పవార్ సమావేశానికి హాజరైనా, ముభావంగానే ఉన్నట్లు కనిపించింది. సమావేశంలో నాయకత్వం తనకు అప్పగిస్తారనే అనుకున్నారు. కానీ నితీశ్, రాహుల్ నుంచి అటువంటి మాటేమీ వినిపించకపోవడంతో 'వచ్చాం, వెళ్లాం' అన్నట్లుగానే పవార్ కనిపించారు. ఉద్ధవ్‌థాకరే, హేమంత్ సోరెన్, అఖిలేష్ యాదవ్, మెహబూబాముఫ్తీ వంటి అగ్రనేతలు మరి కొందరు సమావేశంలో ఉన్నా వారిది ప్రేక్షకపాత్రగానే కనిపించింది. సొంత రాష్ట్రాలలో అధికారం చాలని అనుకునేవారే వారందరు. ప్రాంతీయ పార్టీల అధినేతలుగా ఎంతో కొంత బలంఉన్నా, వారెవరూజాతీయ స్థాయిలో చక్రం తిప్పగలిగిన వారు కాదు. కొంతలో కొంత మమత, కేజ్రివాల్, శరద్‌పవార్‌కు ఆశక్తి ఉన్నా వారికి సొంత అజెండాలు బలంగాఉన్నాయి. ఏమాత్రం అవకాశం దొరికినా ప్రధాని అవ్వాలనే కాంక్ష శరద్ పవార్, మమతలో ఎక్కువే ఉంది. మమత గతంలో కూడా అటువంటి ప్రయత్నాలు చేశారు. పవార్ ఓ 20యేళ్లుగా ఆ పదవి కోసం కాచుకొని ఉన్నారు. ఇక రాహుల్‌కు సరేసరి. అన్ని విపక్షాలకంటె ఎక్కువ సీట్లున్న పార్టీగా ఆయనకు ఎటూ ప్రాధాన్యం లభిస్తుంది. లాలూయాదవ్‌కు వార్ధక్యం మీదపడినా, ఏదో కాలక్షేపానికి ఆ సమావేశానికి వచ్చినట్లుగా కనిపించింది. 'రాహుల్! ఇంకా పెళ్లి చేసుకోవయ్యా' అంటూ చేతనైన జోకులు వేస్తూ సమావేశంలో గడిపారు కాని, నిర్దిష్టమైన సూచనలేమీ ఆయన చేయలేకపోయారు. ఇదిలా ఉండగా, ఈ పదహారు పార్టీల బృందానికి 'దేశభక్తి ప్రజాస్వామిక కూటమి'గా నామకరణం చేస్తున్నట్లు, కూటమి కన్వీనర్ బాధ్యతలు నితీశ్‌కు అప్పగిస్తున్నట్లు నాలుగైదు రోజులుగా ప్రచారమవుతోంది. కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ ఇంకా ఉంది. అది ఉండగా ఇదిఎలా ఏర్పడుతుందో వారే చెప్పాలి. ఒకవేళ యుపిఎను రద్దు చేసి కొత్త కూటమికి అదే పేరు ఖరారుచేస్తే దానినాయకత్వం కాంగ్రెస్‌కుఇస్తారో, లేదో ఇంకా తెలియదు. ఇస్తే ఈ 16 పార్టీలు ఇలాగే ఉంటాయా?అన్నదీ సందేహమే. ఇవ్వకపోతే ఆ కూటమిలో కాంగ్రెస్ ఉంటుందా? అన్నదీ సందేహమే. ఈ సందేహాలకు సమాధానాలు జులై 13న బెంగళూరులో జరిగే తదుపరి భేటీలో తేలవలసి ఉంది. ఎన్నో అనుమానాలు, ఎన్నో అభిప్రాయాల భేదాల మధ్య తొలి భేటీ జరిగింది. వాటిలో కొన్నయినా తొలగితే, రెండో భేటీ తర్వాత కూటమి చురుకుగా ముందుకు వెళ్లగలుగుతుంది. గతంలో అనేక విఫలయత్నాలు చేసినవారే మళ్లీ పావులు కదుపుతున్నారు. అందుకే అందరిలోను అనేకానేక సందేహాలు. మరోవంక మరో ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. వాటి విషయంలో ఈ కూటమి వ్యూహమేమిటో చూడాలి. ●

# బోల్సోనారోపై అనర్హత వేటు

బ్రెజిల్

**గన్ని మోహన్**

అవినీతి ఆరోపణలు, రాజకీయంగా పట్టు కోల్పోవడం లేదా తిరుగుబాటుతో పదవీ ఉద్వాసనకు గురవుతుండటం ప్రపంచదేశాల్లో ఇటీవల తరచుగా జరుగుతున్న పరిణామాలు. శ్రీలంకనుంచి ఇటు పాకిస్థాన్‌వరకూ అలాగే అటు అభివృద్ధి చెందిన ఇంగ్లండ్‌లో అయినాసరే అధ్యక్షులు లేదా ప్రధానులు ఉద్వాసనకు గురవుతూ రాజీనామాలుచేయడం సహజపరిణామాలుగా జరుగుతున్నాయి. అదే కోవలో ఇపుడు బ్రెజిల్ అధ్యక్షుడు జైర్‌బోల్సోనారో ఉద్వాసనకు గురయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయనపై అనేక అభియోగాలు వెల్లువెత్తాయి. దీనితో విచారణజరిపిన కోర్టు ఎనిమిదేళ్లపాటు ఆయన ఎన్నికల్లో పోటీకి అనర్హుడని తీర్పునిచ్చింది. దేశంలోని ఓటింగ్ విధానాన్ని ఉల్లంఘించి ఆయన వ్యవహరించారన్నది ప్రధాన అభియోగం. బోల్సోనారో ప్రకటనలు అధ్యక్షభవనం చట్టాలను యధేచ్ఛ ఉల్లంఘించిందనడానికి నిదర్శనమని, ఎన్నికల్లో ఓటమి పాలైనంతమాత్రాన మద్దతుదారులను హింసకు ప్రేరేపించడం రాజ్యాంగవిరుద్ధమని తీర్పులో ప్రస్తావించారు. గత ఎన్నికల్లో లెఫ్టిస్ట్ నేత అయిన ల్యూఇజ్ ఇనాసియో లులాడా సిల్వా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. దీనితో అప్పటి నుంచి బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని, ఇవిఎంలు పారదర్శకత లేవని, బ్రెజిల్‌లో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేందుకు యంత్రాంగం సైతం తోడ్పాటునివ్వలేదంటూ ఆయన మద్దతుదారులు రోడ్డెక్కారు. ఈ ఆరోపణలను న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు. అనేక సంవత్సరాలపాటు విచారణజరిగిన ఈ కేసులో ఏడుగురు న్యాయమూర్తుల్లో ఐదుగురు బోల్సోనారోకు వ్యతిరేకంగానే తీర్పునిచ్చారు. ఇద్దరు మాత్రం బ్రెజిల్ మాజీకి అనుకూలంగా ఉదహరణలిచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మెజార్టీ న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఓటమికి మూడు నెలల ముందు జులైలో విదేశీ దౌత్యవేత్తలతో బోల్సోనారో సమావేశం నిర్వహించడాన్ని కూడా న్యాయమూర్తులు తప్పుపట్టారు. అయితే 1996 నుంచి వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల్లో పారదర్శకతను పాటిండంలో రాజీ పడినట్లు వచ్చిన ఆరోపణలపై సరైన ఆధారాలు చూపించలేకపోయారని బ్రెజిల్ న్యాయస్థానం టిఎస్‌ఇ ప్రకటించింది. మాజీ అధ్యక్షుడిపై నమోదయిన అభియోగాలకు సరైన వివరణలు ఇవ్వలేకపోయారని చెపుతూ బోల్సోనారో 2026లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడని ప్రకటించారు. బ్రెజిల్ రాజకీయాలకు మరో కొత్తనేత అవసరం అవుతుందని కూడా వారు సూచించారు.



జైర్ బోల్సోనారో

బోల్సోనారో తన ప్రసంగాల్లో హింసాత్మక ధోరణి, ఉద్రేక ప్రసంగాలుచేయడం, అబద్ధాలను వాస్తవాలుగా ప్రచారం చేసారని ప్రధాన న్యాయమూర్తి బెనెడిటో గోన్సాల్వెజ్ పేర్కొన్నారు. ఈ శైలిబ్రెజిల్ ఎన్నికల వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. గత ఏడాది నిర్వహించిన ఎన్నికల సభల్లో విజయం కోసం జైరే ఎన్నికల ప్రమాణాలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రజల్లో ఎన్నికల పట్ల ఒక అపనమ్మకాన్ని ఏర్పరిచేందుకు కృషిచేసారని, ఈ ధోరణి ప్రజాస్వామ్య వాతావరణానికి ముప్పువంటిదని జడ్జి ప్రస్తావించారు. బ్రెజిల్ ఎన్నికలు స్వేచ్ఛగా జరగవన్న సందేహాలను ప్రజల్లో రేకెత్తించారని, అందువల్ల రాజ్యాంగంప్రకారం అధ్యక్షుడు శిక్షార్హుడేనని మరొక న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ తీర్పుతో వేలాదిగా బోల్సోనారో మద్దతుదారులు బ్రెజిల్ రాజధాని బ్రాసిలి యాలో దాడులకు దిగారు. ఆఫీసులు ధ్వంసం చేసారు. లులా అధ్యక్ష పదవి నుంచి దించేందుకు మిలిటరీ జోక్యం చేసుకోవాలంటూ పెద్దపెట్టున హింసాత్మక వాతావరణం సృష్టించారన్న వాదనలతో కూడా న్యాయమూర్తులు ఏకీభవించారు. బోల్సోనారో మద్దతుదారులు చేసిన దాడులు డొనాల్డ్‌ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడి చేసినట్లుగా ఉందని, ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక పోవడం వల్లనే ఈ దాడులకు పూనుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. 50శాతం ఓట్లు బోల్సోనారోకు వచ్చినా అవేమీ ఫలితాలివ్వలేదు. చివరకు లులా డా సిల్వా ఎన్నికకు బాటలు వేసాయి. అంతేకాకుండా కొవిడ్ పర్యవేక్షణ లోపంవల్ల దేశంలో సుమారు ఏడు లక్షలమంది చనిపోయారని, ఫేస్‌మాస్కులు, భౌతిక దూరం, వ్యాక్సిన్ల సరఫరా వంటి వాటిలో అనేక అవకతవకలకు బాధ్యులుగా పరిగణించాల్సిందేనని న్యాయమూర్తులు పేర్కొన్నారు. అలాగే అమెజాన్ రైన్ ఫారెస్ట్‌ను విధ్వంసం చేయడంపైనా బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు అంతర్జాతీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొన్నారు. తన పదవీకాలం ఓటమితో ముగియడంతో మూడునెలలపాటు అమెరికాలో గడిపిన బోల్సోనారోకు రానురాను ప్రజల్లో ఆదరణ తగ్గుతున్నట్లు కనిపించింది. తన లిబరల్‌పార్టీ గౌరవా ధ్యక్షుడుగా కొనసాగేందుకు సైతం ఆయన తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అనేక కోర్టు కేసులు కూడా ఆయనపై నమోదయ్యాయి. బ్రాసిలియా దాడులను ప్రేరేపించారన్న ఒక్క ఆరోపణతోనే మాజీ అధ్యక్షుడిని జైలుకు పంపించవచ్చని కొందరు న్యాయకోవిదులు సైతం వ్యక్తం చేసారు. అలాగే బోగస్ కొవిడ్19 వ్యాక్సినేషన్ సర్టిఫికేట్‌తోపాటు సౌదీ అరేబియా నుంచి వజ్రాభరణాలను దొంగిలించుకుని తీసుకువచ్చారన్న అభియోగాలు కూడా ఆయనపై నమోదు కావడంతో ఇపుడు 2030 వరకూ ఆయన బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా మారిపోయారు. బ్రెజిల్ చరిత్రలోనే ఇలా ఎన్నికల్లో విధ్వంసానికి ప్రేరేపించారన్న అభియోగాలపై కోర్టుకేసులు ఎదుర్కొంటున్న నేతగా జైర్‌బోల్సోనారో నిలిచిపోయారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●


---

# తెలంగాణపై కన్నడ ఎన్నికల ప్రభావం ఎంత?



మన్నారం నాగరాజు

కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారిపోతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. బిజెపి స్పీడ్ తగ్గితే కాంగ్రెస్ దూకుడు పెరిగింది. రాష్ట్ర స్థాయిలో బిఆర్‌ఎస్ దానిఅధినేత, అనుంగ నేతలస్వరం కూడా మారింది. ఇలా గత కొన్నిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ధరణి అంశం కూడా కేంద్రబిందువైంది. మొన్నటివరకు బిజెపి ధోరణి, బిజెపి లీడర్లపై విరుచుకుపడే బిఆర్‌ఎస్ నేతలు కూడా ఇప్పుడు డైవర్షన్ తీసుకుని కాంగ్రెస్ పార్టీపైనే ప్రధానంగా దృష్టిపెడుతున్నారు. దీనికిగల కారణం ఏమంటే కర్ణాటకలో విజయంతో తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ వచ్చింది. బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న నాయకుల్ని చేర్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీ సక్సెస్ అవుతోంది. ఈ తరుణంలో బలమైన క్యాడర్ లేని బిజెపి కంటే కాంగ్రెస్‌తోనే ఎక్కువ ప్రమాదమని బిఆర్‌ఎస్ గుర్తించినట్లుంది. అందుకే కాంగ్రెస్‌పై అస్త్రాలు ఎక్కుపెడుతోంది. కర్ణాటక ఎన్నికల ఫలితం మూలంగా తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త జోష్ వచ్చినట్టు తెలుస్తుంది. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్-సిఎం సిద్దరామయ్యల స్ఫూర్తితో టీ సీనియర్ లీడర్లు అంతా కలిసి పనిచేస్తున్నట్లు కనిపించడం హర్షణీయం. తెలంగాణ సిఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అలా లీడర్లు అంతా కలిసిపాల్గొంటున్నారు. మరోవైపు ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ అవకపోవడంతో ఆపరేషన్ హస్తం చేపట్టింది. ఇప్పటికేపొంగులేటి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరేందుకు సర్వం సిద్ధంచేసుకున్నారు. ఇంక లాంఛనంగా చేరడం ఒకటే తరువాయి. మరోవైపు తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బిఆర్‌ఎస్‌ను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్‌పార్టీ వల్లే అవుతుందనే సంకేతం ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తున్నట్లయింది. కర్ణాటకలో మాదిరి సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో తయారు చేస్తున్నారు. ధరణి తీసివేస్తాం. రెండు లక్షల వరకు రుణమాఫీ అంటూ రైతుల్ని ఆకర్షించే పనిలో పడ్డారు. అలాగేమహిళలకు తెలంగాణ అంతటా ఉచితబస్సు ప్రయాణం అంటూ మహిళలను కూడా ఆకర్షిస్తున్నారు. కెసిఆర్‌ను ఎదుర్కోవాలంటే సంక్షేమం ఒక్కటే చాలదు. సమ్మిళిత కృషి తప్పక కావాలి. రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకుడికి లేని తెలివితేటలు కెసిఆర్‌కు ఉన్నాయి. అదే మాదిరి ఆయన కుమారుడు, మంత్రి కెటిఆర్ కూడా చేస్తున్నారు. సిఎం కెసిఆర్ మాట్లాడినా, కెటిఆర్ మాట్లాడినా ఒకట్రెండు నెలల కిందట వరకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బిజెపినే టార్గెట్‌గా ఉండేది. కానీ కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో కీలక మార్పు కనిపిస్తోంది. రెండు వారాల కిందట జోగులాంబ గద్వాల కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ విమర్శలు సాగా యి. బిజెపిని విమర్శించేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలేదు. మూడేళ్లు తాను కష్టపడి ఇంత మంచి 'ధరణి'ని తయారు చేస్తే కాంగ్రెస్ పార్టీ వారు దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని తాను ఎక్కడ అడిగినా ధరణి ఉండాలనే ప్రజలు చెబుతున్నట్లు వ్యాఖ్యానించారు. ధరణి తీసేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి మీరే బుద్ధి చెప్పాలని ప్రజలను సిఎం కెసిఆర్ అభ్యర్థిస్తున్నారు. తర్వాత జరిగిన సభల్లోనూ కెసిఆర్ కాంగ్రెస్‌నే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇంతకుముందు ఇంకా చెప్పాలంటే మూడు, నాలుగేళ్లుగా కాంగ్రెస్‌పార్టీపై విమర్శల విషయంలో కెసిఆర్ సహా బిఆర్‌ఎస్ కీలక నేతలెవరూ సరిగ్గాపట్టించుకున్నది లేదు. ఆ పార్టీ తమకు ప్రత్యర్థి కాదన్నట్లుగా ధోరణి ఉండేది. ఇప్పుడు ఎన్నికలకు నాలుగైదు నెలల ముందు కెసిఆర్‌కు, బిఆర్‌ఎస్ నేతలకుకాంగ్రెస్ లక్ష్యంగా మారింది. కాంగ్రెస్‌పార్టీకి తెలంగాణలో క్షేత్రస్థాయిలో బలం ఉందనేది కాదనలేని సత్యం. కానీ హుజురాబాద్, దుబ్బాక, ఉప ఎన్నికలు, జిహెచ్‌ఎంసి ఎన్నికలతర్వాత బిజెపి బలం పుంజుకుందనే వాదన వినిపించింది. నాగార్జున సాగర్‌లో కాంగ్రెస్ పోటీ



ఇచ్చినా, మళ్లీ మునుగోడుకు వచ్చేసరికి బిజెపి నుంచే బిఆర్‌ఎస్‌కు పోటీ ఎదురైంది. అందుకే బిజెపినే బిఆర్‌ఎస్ లక్ష్యంగా చేసుకునేది. కానీ కర్ణాటక ఎన్నికల తర్వాత మిగిలిన రాష్ట్రాలపరిస్థితి ఎలా ఉన్నా తెలంగాణలో రాజకీయాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్‌పార్టీలో సరికొత్త ఉత్తేజం వచ్చిందని పలువురు విశ్లేషకులు సైతం చెబుతున్నారు. కర్ణాటక ఎన్నికలు ఒక మలుపుగా చెప్పవచ్చని, దీన్ని కాంగ్రెస్ పార్టీ మున్ముందు ఎంతవరకు వినియోగించుకోగలదనే చూడాల్సి ఉంది. కర్ణాటక ఫలితాలు కేవలం తెలంగాణలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పునరాలోచనలో పడేలా చేశాయి. వచ్చే ఐదురాష్ట్రాల ఎన్నికల్లో ఇదే తరహాలో ఉంటేఎలా? అనే అనుమానం కలిగేలా చేశాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత సంపూర్ణ మెజార్టీ రాకపోతే బిజెపికి ప్రాంతీయ పార్టీలు కీలకం. అందుకే ఇప్పుడు ప్రాంతీయ పార్టీలతో స్నేహం కోసం చూస్తోందన్న ప్రచారం ఉంది. తెలంగాణ వంటి చోట్ల శక్తియుక్తులు పెడితే ఉపయోగం లేదనే అభిప్రాయం కూడా బిజెపికి ఉండొచ్చు. దీనివల్ల కొంత దూకుడు తగ్గించింది. ఇదంతా ఒక భావన మాత్రమే. వాస్తవమేమిటనేది తెలియాలి. తెలంగాణ కాంగ్రెస్‌లో అనైక్యత, కెసిఆర్‌తో సమర్థంగా ఢీకొట్టే నాయకత్వం వంటి సమస్య ఉన్నప్పటికీ సంప్రదాయకరంగా కాంగ్రెస్ అనేది తెలంగాణలో ప్రధానపార్టీగా ఉంది. అందుకే కెసిఆర్ తన వ్యూహం కాంగ్రెస్‌వైపు మళ్లించారని స్పష్టంగా అనుకోవచ్చు. సాధారణంగా కర్ణాటకలో బిజెపి అపజయం అనేది సిద్ధాంతపరమైనదిగా చెప్పొచ్చు. పౌరహక్కులు, మేధావులు, సాహిత్యసంఘాలు బిజెపిని ఓడించాయనే వాదన ఉంది. తెలంగాణలోనూ పౌర సమాజం సంస్థలు ఉండేవి. అవి యాక్టివ్‌గా పనిచేస్తే కర్ణాటక వంటి పరిస్థితి తెలంగాణలో రావొచ్చు అని బిఆర్‌ఎస్ భావిస్తుందని చెప్పవచ్చు. కర్ణాటకలో వచ్చిన మార్పు ప్రభావం తెలంగాణలో ఉంటుందని బిఆర్‌ఎస్ అంచనా వేస్తుండవచ్చు. దీనికి కారణం చాలా వర్గాల్లో చాపకింద నీరులా అసంతృప్తి ఉంది. అది కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలంగాణ కాంగ్రెస్‌కు లాభిస్తుందని పలువురు చెప్పడం చూస్తున్నాం. ఇక ధరణి కేంద్రంగా రాజకీయాలు జరగడం కొత్త అంశం. ధరణి పోర్టల్‌ను 2020 అక్టోబరు 29న కెసిఆర్ ప్రారంభించారు. భూముల సమస్యలు తీర్చే ప్రధాన ఉద్దేశ్యంతో పోర్టల్‌ను తీసుకువచ్చినప్పటికీ సాంకేతికంగా సమస్యలు ఇంకా వేధిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపిమధ్య ధరణి కేంద్రంగానే విమర్శలు సాగుతున్నాయి. అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దుచేస్తామని కాంగ్రెస్ చెబుతుండగా అలాంటి వారిని బంగాళాఖాతంలో పడేయాలని కెసిఆర్ ప్రతివిమర్శలు చేస్తున్నారు. బిజెపి మాత్రం అధికారంలోకి వస్తే ధరణిలో మార్పులు వస్తాయని చెబుతోంది. తెలంగాణలో కానీ, కేంద్రంలో కానీ గత తొమ్మిదేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో లేదు. ఆ పార్టీని పాలనాపరమైన విధానాలపై లేదా నిధులు ఇవ్వడం లేదని విమర్శించడానికి బలమైన కారణాలు కెసిఆర్ వద్ద లేవనే చెప్పాలి. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశంతో టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చారు కెసిఆర్. మహా రాష్ట్రలో పార్టీ విస్తరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతవారంలో నాగ్‌పూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అయితే జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ప్రయత్నాలు కొద్దిరోజులుగా కాస్త నెమ్మదించాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం కెసిఆర్‌కు తొమ్మిదేళ్ల పాలనాపరమైన వ్యతిరేకత ఉంటుంది. దాన్ని అధిగమించడంతో కాంగ్రెస్‌తో ఎన్నికల్లో పోరాడాలి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయే తప్ప తగ్గే అవకాశాలు తక్కువ. ప్రస్తుతం జాతీయ రాజకీయాలు అనేవి కెసిఆర్ లక్ష్యం కాకపోవచ్చు. కెసిఆర్ ఫోకస్ తెలంగాణలోనే ఉంటుంది. మరోవైపు కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోని నాయకులు ఏకతాటిపైకి వచ్చి మాట్లాడడం గమనిస్తున్నాం. కొందరు నాయకులు బిజెపిలోకి కాకుండా కాంగ్రెస్‌వైపు చూస్తు న్నారు. అన్నింటికంటే ఫైనాన్షియల్‌గా ఇబ్బంది ఉండకపోవచ్చు. ఒకనానొకదశలో 2023లో బిఆర్‌ఎస్ వర్సెస్ బిజెపిగా ఎన్నికలు జరుగుతాయన్న వాదన బలంగా వినిపించింది. కానీ ఇప్పుడు కర్ణాటక ఎన్నికలతో సీను మారిందనే విశ్లేషకులు చెబుతున్నారు. మరి తెలంగాణ ప్రజల మనోగతం ఏమిటో మరికొద్ది నెలల్లో తేలాల్సి ఉంది. ●

# రూ.1.61లక్షల కోట్లను దాటిన జిఎస్టీ వసూళ్లు




**న్యూఢిల్లీ,జులై 1:** దేశవ్యాప్తంగా వస్తుసేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డు సాధిం చాయి. జూన్‌నెలలో 1,61,497 కోట్లరూపాయల జిఎస్టీ వసూళ్లు ఉన్నట్లు ఆర్థిక శాఖప్రకటించింది. వీటిలోకేంద్రంపరంగా జిఎస్టీరూపంలో 31,013 కోట్లు, ఎస్‌జీ ఎస్టీకింద 38,292 కోట్లు ఐజిఎసీ కింద 80,292 కోట్లు వసూలయ్యాయి. గత ఏడాదిజూన్‌నెలతో పోలిస్తే 12శాతం పెరిగాయి. ఐజిఎస్టీలో దిగుమతి ఉత్ప త్తులపైనుంచి కూడా 39,035 కోట్లు వసూలుచేసారు. అలాగే సెస్‌రూపంలో 11,900 కోట్లు వసూల యింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపై 1028 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకుగాను 36,224 కోట్లరూపాయలు సిజిఎస్‌టి, 30,269 కోట్లు ఎస్‌జిఎస్టీకి కేటాయింపులుచేసింది. మొత్తం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల జూన్ 2023కు నెలవారీ కేటాయింపులు 67,237 కోట్లవరకూ ఉన్నాయి. సిజిఎస్‌టి 68,561కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. గత ఏడాదిజూన్‌లో మొత్తం .144 లక్షలకోట్లు వసూళ్లుకాగా ఈ ఏడాది వసూళ్లు 12శాతంపెరిగాయి. జీఎస్టీవసూళ్లు 1.60 లక్షల కోట్లను దాటడం ఇది వరుసగా నాలుగోసారి. 2021-22లో తొలి త్రైమాసికంలో జిఎస్టీ సగటు వసూళ్లు రూ.1.10 లక్షలకోట్లు ఉంటే 2022-23లో తొలిత్రైమాసి కానికి 1.51 లక్షలకోట్లకు చేరాయి. అలాగే 2023-24 ఆర్థికసంవత్సరం తొలిత్రైమాసి కంలో కూడా 1.69 లక్షలకోట్లకుపెరిగింది. ఇక తెలుగురాష్ట్రాల జిఎస్టీ వసూళ్లప రంగా చూస్తే తెలంగాణలో 4681.39 కోట్లు వసూల్లున్నాయి. గత ఏడాది 3901.45కోట్లతోపోలిస్తే 20శాతంపెరిగాయి.గతఏడాది ఆంధ్రప్రదేశ్‌లో 2986.52 కోట్లువ సూలు కాగా ఈ ఏడాది జూన్‌లో 3477.42కోట్లు వసూళ్లు జరిగాయి. గత ఏడాదితోపోలిస్తే16శాతంవృద్ధినమోదయింది.ఎప్పటిలాగే మహారాష్ట్ర 26,098.78 కోట్లతో అగ్రస్థానంలోనిలిచింది. గత ఏడాదితో పోలిస్తే 17శాతం పన్నువసూళ్లపెరి గాయి. జూన్‌నెలలో దేశీయ లావాదేవీలతో పన్ను వసూల్లు 18శాతంపెరిగాయి. జిఎస్‌టి స్థూలవసూళ్లు వరుసగా నాలుగోసారి దాటినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.



## భారీ భద్రతతో అమర్‌నాథ్ యాత్ర

**శ్రీనగర్, జులై 1:** సుప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్ర శనివారం నుంచి ప్రారంభమైంది. ఆగస్టు 31వ తేదీ వరకూ అమర్‌నాథ్ యాత్ర కొనసాగనుంది. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భద్రతా దళాలను కట్టుదిట్టం చేశారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రం దర్శనలో భాగంగా భక్తులు మంచుతో కూడిన శివలింగాన్ని దర్శించుకో నున్నారు. మొత్తంగా 62 రోజుల పాటు సాగే ఈ యాత్రలో పాల్గొనేందుకు ఇప్ప టికే పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు చేరుకోనున్నారు. మొదటి మార్గంలో వెళ్లేవారు షెహల్గావ్ నుంచి పంచ తరుణికి వెళ్లి,అక్కడి నుంచి అమర్‌నాథ్ గుహకు చేరుకుంటారు. రెండో మార్గంలో వెళ్లే వారు శ్రీనగర్ నుంచి బాల్తాల్‌కు వెళ్లి అక్కడి నుంచి సుమారు 14 కిలోమీటర్లు పయనించి మంచు లింగాన్ని దర్శించుకుంటారు. అమర్‌నాథ్ యాత్రకి ఐటిబిపి దళాలు భారీ భద్రత కల్పిస్తున్నాయి. ఈ యేడాది 3 లక్షల మంది భక్తులు అమర్ నాథ్ యాత్రకు వస్తారని అంచనా వేస్తున్నారు.



## కోటి లాటరీ గెలుచుకున్న కార్మికుడికి పోలీస్ భద్రత!

**తిరువనంతపురం, జులై1:** లాటరీలో రూ.కోటి నగదు గెలుచుకున్న ఓ కార్మికుడు నన్ను కాపాడండి అంటూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అతడిని ఎవరైనా వెంబ డిస్తున్నారేమోనని తొలుత పోలీసులు భావించారు. ఆ తర్వాత అసలు కథ తెలుసుకుని నోరెళ్లబెట్టారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన బిర్షు రాంబ వలస కార్మికులు ప్రస్తుతం కేరళలో పనిచేస్తున్నాడు. అతను ఫిఫ్టీ, ఫిఫ్టీ అనే లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. ఆ నంబరుకు రూ.కోటి బహుమతి లభించింది. దీంతో తనపై ఏ సమయంలోనైనా దాడి జరగవచ్చని ఆందోళన చెందిన రాంబ తంపనూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిం చాడు. తాను గెలుపొందిన లాటరీ గురించి వివరించాడు. భద్రత కావాలని అభ్య ర్థించాడు. డబ్బులు ఎలా పొందాలో తనకు తెలియదని, నిర్వాహకుల నుంచి నగ దు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు. దీంతో పోలీసులు ఆ మేరకు చర్యలు చేపట్టారు. డబ్బులను జాగ్రత్తగా వాడుకోవాలని రాంబకు సూచించారు.

## రాష్ట్రపతి ద్రౌపదిముర్మ్ముకు మైసూరు వర్సిటీ గౌరవ డాక్టరేట్



**మైసూరు,జులై 1**: రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ముకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయ నున్నట్లు మైసూరు సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రకటిం చింది. ఉపకులపతి డాక్టర్ శరణప్ప వి హాల్సే మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే స్నాతకోత్స వానికి రాష్ట్రపతిభవన్‌కు ఆహ్వానం పంపించామ న్నారు.ఇప్పటివరకూ స్పందన రాలేదని తెలిపారు. జులై 3న రాష్ట్రపతి బెంగళూరుకు వస్తున్నారని, రాజ్‌భవన్‌లో తాము ఆమెకు గౌరవడాక్టరేట్ అంది స్తామని చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందు ఆదివాసీ సముదాయాలకు ఉపాధ్యా యురాలిగా ఆమె అందించిన సేవలకు డాక్టరేట్ ఇవ్వాలని తీర్మానించినట్లు డాక్టర్ శరణప్ప తెలిపారు. విద్యావేత్తలు ఎన్.రామచంద్రయ్య, ఎస్ఎన్ వెంకటలక్ష్మీనరసిం హరాజులకు ప్రత్యేక పురస్కారాలు, విద్యార్థులకు పిహెచ్‌డి పట్టాలు, 44 బంగారు పతకాలు, 27 నగదు పురస్కారాలు అందిస్తామని ఆయన వివరించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధి తుల సంఖ్య 4,49,94,228కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,809 మంది కోలుకోగా 1513 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,906కు చేరి నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కార ణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,69,829కిచేరగా,80,21,182మందివరకు కోలుకున్నారు. 1,48,554 మందిప్రాణాలుకోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్‌కేసులసంఖ్య 69,06,984కి చేరింది.అందులో 68,33,995మందికోలుకున్నారు.71,942మంది మరణించారు.

# ప్రపంచంలో నాలుగో అతిపెద్ద బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి

**జర్మనీ జనాభాకంటే ఎక్కువమంది కస్టమర్లు, విలీనం తర్వాత 120 మిలియన్ల కస్టమర్లు. 18 లక్షల కోట్ల ఆస్తులు**




**న్యూఢిల్లీ,జులై 1:** మెగా వీలనంతో ప్రైవేటురంగం లోని హెడ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద బ్యాంకుగా నిలిచింది. కొత్త హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో సుమారు 120 మిలియన్ల కస్టమర్లు ఉన్నారు. జర్మనీ జనాభా కంటే ఎక్కువమంది కస్ట మర్లు ఈ బ్యాంకులో ఉన్నట్లు నిపుణులు అంచనా. శనివారమే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెడిఎఫ్‌సి హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు విలీనం పూర్తిచేసుకు న్నాయి. రివర్స్ విలీనంతో దేశంలోని మొట్టమొదటి హోంఫైనాన్స్ కంపెనీ మనుగడ ఇక తెరమరుగయింది. ప్రపంచంలోని అత్యంత విలువైన నాలుగో బ్యాంకుగా జాబితాలో చోటుదక్కించుకుంది. అమెరికా, చైనా బ్యాంకర్ల తర్వాత భారతీయ బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి నిలిచింది. 2022 ఏప్రిల్ నాల్గవ తేదీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మొత్తం హోమ్‌ఫైనాన్స్ సంస్థను విలీనంచేసుకునేందుకు అంగీకరించింది. అప్పట్లో 40 బిలియన్ డాలర్ల విలువైన ఈ కంపెనీని మొత్తం అన్ని స్టాక్స్‌కొనుగోలు డీల్‌కింద అంగీకరించింది. ఈ రెండు సంస్థల విలీనంతో ఇపుడు హెచ్‌డిఎఫ్‌సి 18 లక్షలకోట్ల స్థిరాస్తులున్న సంస్థగా నిలిచింది. 1.77 లక్షలమంది ఉద్యోగులతో 8300కిపైగా శాఖలు ఏర్పాటుచేసింది. ఈక్విటీ మార్కెట్ విలువల్లో నాలుగో అతిపెద్ద బ్యాంకుగా నిలిచింది. జెపిమోర్గాన్, చైనాకు చెందిన ఐసిబి, బ్యాంక్ ఆఫ్ అమెరికా తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకునిలిచింది. జంట విలీనంతో ఈ సంస్థ మార్కె ట్ విలువలు 172 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31నాటికి మొత్తం 41 లక్షలకోట్ల వ్యాపారం జరిగింది. రెండుసంస్థల సమిష్టి లాభం 60వేల కోట్లవరకూ ఉంది. హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్‌గా పేర్కొనే ఈ సంస్థల ఉమ్మడి వాటాలు 14శాతం పెరిగాయి. రిలయన్స్ కంటే భారీస్థాయికి వెళ్లింది. రిలయన్స్ కంటే 10.4శాతం వెయిటేజి ఉన్నట్లు ఈక్విటీ నిపుణులు అంచనావేసారు. అంతర్జాతీయ బ్యాంకులు హెచ్ఎస్‌బిసి హోల్డింగ్స్, సిటీగ్రూప్ ఇంక్‌ల కంటే ముందుకు దూసుకుపోతోంది. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిసిఐబ్యాంకు తర్వాత మూడో బ్యాంకుగా నిలిచింది. విలీనం తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అనుబంధ సంస్థలు హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్, హెచ్‌డిపి ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌డిఎఫ్‌సి అసెట్‌మేనేజ్‌మెంట్, హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డిఎఫ్‌సి క్యాపిటల్ అడ్వయిజర్స్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ఇపుడు హెచ్‌డిఎఫ్‌సి పరిధిలోనికే వస్తున్నాయి.

# ఫ్రాన్స్‌లో ఘర్షణలు.. కచేరిలో అధ్యక్షుడు

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నెటిజన్లు



**పారిస్, జులై 1:** పోలీస్ కాల్పుల్లో 17 యేళ్ల యువకుడి మృతి ఘటన ఫ్రాన్స్‌ను కుదిపేస్తోంది. పౌరులు పెద్దఎత్తున విధ్వంసానికి పాల్పడుతూ ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. మంగళవారం నుంచి ఈ ఘర్షణలు కొనసాగుతు న్నాయి. వీటిని కట్టడి చేసేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం 45వేల మంది బలగాలను మోహరించింది. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆందోళనల సమయంలో ఆయన మ్యూజిక్ కన్సర్ట్ (కచేరీ)లో పాల్గొనడమే అందుకు కారణం. ఆ కార్యక్రమానికి సంబంధించిన దృశ్యాలు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పారిస్‌లో జరిగిన బ్రిటిష్ సింగర్ ఎల్టాన్ జాన్ కన్సర్ట్‌కు మేక్రాన్, ఆయన సతీమణి ఇటీవల హాజరయ్యారు. ఆ విడియోలు చూసి నెటిజన్లు మేక్రాన్‌ను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆందోళన కారులు ఫ్రాన్స్ నగరాల్లో విధ్వంసం సృష్టిస్తుంటే, మేక్రాన్ మ్యూజిక్ కన్సర్ట్‌లో ఉన్నారు. అక్కడ ఉత్సాహంగా సతీమణితో కలిసి కాలు కదిపారు అంటూ ఓ నెటిజన్ రాసుకొచ్చారు. నిజానికి ఆ ఈవెంట్ బుధవారం జరిగింది. అప్పటికి ఘర్షణలు ఉధృతంగా లేవు. కానీ ఈ విడియో ఇప్పుడు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఎల్టాన్ జాన్‌తో కలిసి వారిద్దరు దిగిన ఫోటోను సింగర్ ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దాని కింద కూడా ఇలాంటి కామెంట్లు కనిపిస్తున్నాయి. అల్లర్లవేళ మేక్రాన్ తన హోంమంత్రికి అండగా ఉండకుండా ఎల్టాన్‌ను ప్రశం సించేందుకే మొగ్గుచూపారు అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. తన అధికారంలో ఉండగా ఒక టీనేజ్ పిల్లాడు చనిపోతే, మేక్రాన్ సంగీతాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ సమయంలో ఇది సరికాదు అని మరొకరు ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉండగా, హింసాత్మక ఘటనపై మేక్రాన్ దేశ ప్రజలతో మాట్లాడారు. దేశంలో అల్లర్లను అదుపులోకి తెచ్చేందుకు యువతను ఇంటిపట్టునే ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు ఫ్రాన్స్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాలపై ఆంక్షలు విధించాలంటూ అధికారులకు సూచించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టే సమాచారాన్ని తొలగించే విషయమై ఆయా సంస్థలతో కలిసి తమ ప్రభుత్వం పనిచేస్తుందని మేక్రాన్ తెలిపారు. హింసను ఎగదోసేందుకు సోషల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకునేవారిని గుర్తించేందుకూ ప్రయత్నిస్తామన్నారు. గురువారం రాత్రి అరెస్టు అయిన ఆందోళనకారుల్లో ఎక్కువ మంది యువతే ఉన్నారని, వారిలో కొంతమంది మరీ చిన్నవారని, ఈ నేపథ్యంలో అటువంటివారిని గడప దాటకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనని మేక్రాన్ స్పష్టం చేశారు.

## యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో స్పెయిన్ అధ్యక్షుడి పర్యటన



**మాడ్రిడ్,జులై 1:** యూరోపియన్ యూనియన్‌కు ఆరునెలలపాటు అధ్యక్ష స్థానం బాధ్యతలు స్వీకరించిన స్పెయిన్‌ప్రధాని పెడ్రో శాంచెజ్ యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో శనివారం పర్యటించారు. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతు నిస్తుందని ఆయన ప్రకటించారు. పోలండ్‌నుంచి రైలులో శాంచెజ్ ఉక్రెయిన్ రాజధాని క్యీవ్‌నగరానికి చేరుకున్నారు. ఉక్రెయిన్ పార్లమెంటులో స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకు పెడ్రో శాంచెజ్‌ప్రసంగిస్తారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీతోపాటు ఆయన వివిధ ప్రాంతాల్లోకూడా పర్యటిస్తారు. రెండురోజులముందే ఆయన తాను ఉక్రెయిన్‌పర్యటనకు వెళు తున్నట్లు ప్రకటించారు. బ్రస్సెల్స్‌లోజరిగిన యూరోనేతల సదస్సులోనే పెడ్రో శాంచెజ్ ప్రకటన చేసారు. యూరోపియన్‌యూనియన్‌లోకి ఉక్రెయిన్‌ప్రవేశానికి కూడా సంప్రదింపులు ప్రారంభించేందుకు ఇదే సరైన చర్య అని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌లోప్రస్తుతం జరుగుతున్న యుద్ధ విరమణ యూరోపియన్ యూనియన్‌కు ఉన్న అత్యధికప్రాధాన్యతల్లో ఒకటని అన్నారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత శాంచెజ్ ఉక్రెయిన్‌లో మూడోసారి పర్యటన చేస్తు న్నారు. ఆదివారం తిరిగి మాడ్రిడ్ చేరుకుంటారు. యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఛార్లెస్ మైఖేల్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్‌ను కూడా కలుసుకుని చర్చలు జరుపుతారు. పోలండ్, హంగరీ దేశాలతో యూరోపియన్‌కూటమికి ఉన్న వలసల వివాదం కూడా తన ప్రెసిడెన్సీలోనే పరిష్కరించేందుకు శాంచెజ్ యోచిస్తున్నారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా యూరోప్ యూనియన్‌లోకి వచ్చే వలసజీవుల బాధ్యత ఆదేశాలే తీసుకోవాలని గత మండలి సమావేశంలోనే తీర్మానిస్తే పోలండ్, హంగరీలు ఇందుకు వ్యతిరే కించాయి. ఈనెల 23వ తేదీనే స్పెయిన్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో స్పెయిన్‌కు రొటేషన్ అధ్యక్షపదవి వచ్చింది. శాంచెజ్ వామపక్ష సంకీర్ణ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కన్సర్వేటివ్ పాలనాయంత్రాంగాన్ని పూర్తిగా మార్చాలని చూస్తోంది. ఈలోపే ఈనెల 17,18 తేదీల్లోబ్రస్సెల్స్‌లో ఈయూ లాటిన్ అమెరికా సదస్సు జరుగుతున్నది. ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ సదస్సులోనే కీలక అంశాలను చర్చించి పరిష్కరించాలనిచూస్తున్నారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల్లో భారీ పెట్టుబడుల అంశం కూడా ప్రస్తావనకు రానుంది. విద్యుత్‌మార్కెట్‌సంస్కరణలకు స్పెయిన్ కూడా మద్దతిస్తోంది. అలాగే సౌరశక్తి, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజెన్ వ్యవస్థలను ప్రోత్సహిస్తోంది.



## కెన్యాలో రద్దీ రోడ్డుపై ట్రక్కు బీభత్సం

### 48 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు

**నైరోబీ, జులై 1:** కెన్యాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పశ్చిమ కెన్యాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో 48 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. ఓ ట్రక్కు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లో వెళితే..పశ్చిమకెన్యాలో రద్దీగా ఉండే లొండియాని జంక్షన్‌లో ఓ ట్రక్కు అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీకొనడంతో పాటు పాదచారులపైకి దూసుకెళ్లింది. కెరిచో-నరుకు పట్టణాల మధ్య హైవేపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 48మంది మృతి చెందినట్లు గుర్తించామని స్థానిక పోలీసులు తెలిపారు. మరో 30మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. దీంతో గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. పలు మినీబస్సుల శిథిలాలు, బోల్తాపడిన ట్రక్కులో కార్మికులు చిక్కుకుపోయారని పోలీసులు చెబుతున్నారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే రోడ్డుపై అధిక వేగంగా వెళ్తున్న ట్రక్కు అదుపుతప్పడంతో ఎనిమిది వాహనాలను, బైక్‌లను, పాదచారులను ఢీకొట్టింది.లోండియాని జంక్షన్ రద్దీగా ఉండేప్రాంతం కావడంతో భారీగా ప్రాణన ష్టం జరిగింది.ఇక ఈ ప్రమాదం ఘటనపై కెన్యాఅధ్యక్షుడు విలియం రూటో సం తాపం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై కెరిఖో కౌంటీ గవర్నర్ ఎరిక్ ముటాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# వియత్నాంకు భారత్ యుద్ధనౌక గిఫ్ట్

## ఇక చైనాకు చుక్కలే!

**న్యూఢిల్లీ, జులై1:** రక్షణ రంగంలో పురోగమిస్తున్న భారత్ తాజాగా తీసుకున్న ఓ నిర్ణయం చాలా అరుదైనదిగా పరిగణించబడుతోంది. వియత్నాంకు యుద్ధనౌకను బహుమతిగా ఇస్తాం అని భారత్ ప్రకటించిన 10రోజుల్లోనే దాన్ని అమలు చేసింది. స్వదేశీ నిర్మిత కార్వెట్ ఐఎన్ఎస్ కిర్పాన్ అనే యుద్ధనౌక భారతదేశ తూర్పు తీరంలోని విశాఖపట్నం నుండి వియత్నాంకు బయలుదేరినట్లు ఇండియన్ నేవీ తెలిపింది. కాగా భారత్ మరో దేశానికి యుద్ధనౌకను గిఫ్ట్ ఇవ్వడం ఇదే తొలిసారి. వియత్నాం రక్షణ మంత్రి జనరల్ ఫాన్ వాన్ గియాంగ్ గత నెలలోభారత్‌లో పర్యటించినప్పుడు ఈ బహుమతిని ప్రకటించిన విషయం తెలిసిందే. భారత నౌకాదళం ఒక ప్రకటనలో కిర్పాన్ యుద్ధ నౌక బదిలీ సారూప్యత కలిగిన భాగస్వాములకు వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయం చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది అని పేర్కొంది. భారత్ గతంలో మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలకు చిన్న పడవలు, సైనిక సామగ్రిని, మయన్మార్‌కు జలాంతర్గామిని అందించింది. దక్షిణ చైనా సముద్ర తీరంలో చైనా పొరుగుదేశమైన వియత్నాంకు యుద్ధనౌకను భారత్ అందించడం కీలకంగా మారింది. ఐఎన్ఎస్ కిర్పాన్, భారతదేశంలో నిర్మించబడింది. 1991లో భారత నౌకాదళంలోకి ప్రవేశించబడింది. ఇది దేశీయంగా నిర్మించిన మూడవ ఖుక్రీ క్లాస్ క్షిపణి కార్వెట్. ఇప్పటికీ యాక్టివ్ సర్వీస్‌లో ఉన్న ఈ యుద్ధనౌకలో ఆయుధాలు, సెన్సార్ల శ్రేణిని అమర్చబడి ఉంటుంది. ఇది 1,350 టన్నుల బరువున్న ఓడ. వియత్నాంకు దీన్ని బహుమతిగా ఇచ్చిన నేపథ్యంలో దీని స్థానంలో భారతదేశం కొత్త నౌకను రంగంలోకి తీసుకురావాలని యోచిస్తోంది. భారతదేశం, వియత్నాం ఇటీవలి సంవత్సరాలలో తమ సంబంధాలను బలోపేతం చేసుకున్నాయి. రక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి దక్షిణ చైనా సముద్రంలో చైనా కార్యకలాపాలపై భారత్, వియత్నాం దేశాలు ఆగ్రహంగానే ఉన్నాయి. కొన్నాళ్లుగా దక్షిణ చైనా కార్యకలాపాలను వియత్నాం పదే పదే విమర్శిస్తోంది. చైనా దాని సార్వభౌమాధికార హక్కులు, అధికారి పరిధిని ఉల్లంఘిస్తోందని పేర్కొంది. వియత్నాం మంత్రి గతనెల భారతదేశ పర్యటన సందర్భంగా రెండుదేశాలు 2009 నాటి తమ సుదీర్ఘ సహకారాన్ని, 2016లో సంతకం చేసిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని ఉదహరించారు. 2030 వరకు విస్తరించే భారతదేశం, వియత్నాం రక్షణ భాగస్వామ్యంపై జాయింట్ విజన్ స్టేట్‌మెంట్‌పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.

# వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సాలీనా

# రూ. 6.5 లక్షల కోట్ల వ్యయం

**17వ ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ, జులై 1:** వ్యవసాయ రంగంతోపాటు రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం సాలీనా రూ. 6.5 లక్షల కోట్లు వ్యయం చేస్తున్నదని ప్రధానమంత్రి మోడీ శనివారం తెలిపారు. రైతులకు తామిచ్చిన వాగ్దానాల గురించి కేంద్రం మాట్లడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తెస్తున్నదని ఆయన నొక్కిచెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఇక్కడ నిర్వహించిన 17వ ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రధానమంత్రి మోడీ ప్రసంగించారు. రాజకీయాలకు తావులేకుండా జాతీయ విధానానికి, సామాజిక అంశాలకు వాహకాలుగా మారాలని ప్రధానమంత్రి మోడీ సహకార సంఘాలను కోరారు. తమ కార్యకలాపాల్లో భాగంగా సహకార సంఘాలు అవినీతిరహితంగా, పారదర్శకతకు ఓ నమూనాగా ఉండాలన్నారు. అలాగే డిజిటల్ సాధనాలను పెద్దఎత్తున వాడుకలోకి తేవాలన్నారు. పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంపు దిశగా కృషి చేయడం ద్వారా దేశం వంటనూనెల విషయంలో స్వావలంబన మార్పు చెందడానికి కృషి చేయాలని సహకార సంఘాలకు ప్రధాని మోడీ పిలుపు నిచ్చారు. వ్యవసాయం, సంబంధిత రంగాల్లో కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను మోడీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. మిగతా దేశాలతో పోల్చితే కేంద్రప్రభుత్వం రైతులకు తక్కువ ధరలకే ఎరువులను సరఫరా చేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. అలాగే పిఎం కిసాన్ పథకం కింద రైతుల నుంచి ఆహార ధాన్యాలను పెద్ద ఎత్తున్న కేంద్రం కనీస మద్దతు ధరకే కొనుగోలు చేసి ఆ సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ చేసిందన్నారు. సగటున, తమ ప్రభుత్వం వ్యవసాయం, రైతుల సంక్షేమం కోసం సాలీనా రూ. 6.5 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. దేశంలో ప్రతి రైతుకు సాలీనా ఏదో ఒక మార్గంలో దాదాపు రూ. 50 వేలు దక్కేలా ప్రభుత్వం చూస్తుందని ప్రధాని మోడీ అన్నారు. అంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి రైతుకు వివిధ రూపాల్లో దాదాపు రూ. 50వేలు చేకూరేలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. కనీస మద్దతు ధరకు గత తొమ్మిదేళ్లుగా రైతులను నుంచి ధాన్యం సేకరించి కేంద్రం 15 లక్షల కోట్ల రూపాయలను రైతులకు ఇవ్వగలిగిందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

# మల్టీస్టేట్ కోఆపరేటివ్స్‌లో సంస్కరణలు : అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై1:** బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టంలో సవరణలు పార్లమెంటరీ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసిందని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెడతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సహకార రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 17వ భారత సహకార కాంగ్రెస్ సమావేశాల్లో అమిత్ షా మాట్లాడారు. అమృతకాల్‌లో భాగంగా చైతన్యభారత్ కోసం సహకార శ్రేయస్సు పేరుతో నేషనల్ కోపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్వాతంత్ర్యం రాక ముందు నుంచి సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నప్పటికీ ప్రధాని మోడీ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అది కార్యరూపం దాల్చిందని అమిత్ షా అన్నారు. సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్న డిమండ్ దేశంలో గత 115 ఏళ్లగా వినిపిస్తూనే ఉంది. సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలనేది సహకార రంగంలోని కార్మికుల ప్రధాన డిమాండ్ 2019లో నరేంద్రమోడీ ప్రధాని రెండో సారి ఎన్నికైన తర్వాత ప్రత్యేకంగా సహకార మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు అని అమిత్‌షా పేర్కొన్నారు. రాజ్యాంగపరిధిలో రాష్ట్ర, కేంద్ర హక్కులకు భంగం వాటిల్లకుండా సహకార చట్టంలో ఏకరూపత తీసుకొచ్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా అమిత్ షా తెలిపారు. సహకార రంగంలో అవలంభించాల్సి న విధానాలు, ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించడంతో పాటు భారతీయ సహకార ఉద్యమాన్ని భవిష్యత్‌లో ఎలా ముందుకు తీసుకెళ్లాలన్నదానిపై నిర్ణయం తీసుకోవడమే లక్ష్యంగా జులై1,2 తేదీల్లో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ సహకార సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ సహకార కూటమి ప్రతినిధులు, పలువురు మంత్రులు, ప్రముఖ సంస్థల ప్రతినిధులంతా కలిసి దాదాపు 3,600 మందికిపైగా పాల్గొన్నారు. బహుళరాష్ట్ర సహకార సంఘాల చట్టం 1984 సవరణకు గత ఏడాది డిసెంబర్‌లో లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ సంఘాలుప్రజాస్వామికంగా జవాబుదారీతనంతో పనిచేసేలా చూడటానికి సహకార ఎన్నికల ప్రాధికార సంఘం ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. సహకార సమాచార అధికారి, అం బుడ్స్‌మన్ నియమకాలకు అవకాశం దక్కుతుంది. ప్రస్తుతం దేశ మంతటా 1500 ఎంఎస్‌సిఎస్‌లు ఉన్నాయి. భారత్‌లోని ఏ సహకార సంఘమైనా ఏదైనా ఎంఎస్‌సిఎస్‌లో విలీనం కావడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. సహకారరంగం అధికారాలను కేంద్రం గుప్పిట్లోకి తీసుకోవడానికి ఈబిల్లు సహకరిస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.బిల్లులోని అయిదు క్లాజులపై చట్టాలు చేసే అధికారి లోక్‌సభకు లేదు కాబట్టి దాన్ని ఉపసంహరించాలని కాంగ్రెస్ పట్టుపడుతోంది.



ఒడిశా రైలు ప్రమాదం..

## ఇప్పటికీ మార్చురీలోనే 76 మృతదేహాలు

### తాజాగా కీలక అధికారిపై వేటు

**భువనేశ్వర్, జులై 1:** ఒడిశా రైలు ప్రమాదం జరిగి నెలరోజులు కావస్తున్నా, ఇప్పటికీ ఆ దుర్ఘటనలో మృతి చెందిన వారి గుర్తింపు ప్రక్రియ పూర్తి కాలేదు. ఇంకా 76 మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆ భౌతిక కాయాలను భువనేశ్వర్ ఎయిమ్స్‌లో భద్రపరిచినట్లు వెల్లడించారు. బాలేశ్వర్ రైలు ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి 81 మృతదేహాలు భువనేశ్వర్ ఎయిమ్స్‌లోని మార్చురీలో భద్రపరిచాం. వాటి నుంచి నమూనాలను సేకరించి డిఎన్ఎ పరీక్షలను పంపించాం. వాటిలో 29 మృతదేహాలను గుర్తించాం. వాటి కుటుంబసభ్యులకు సమాచారం అందించాం. ఇంకా 52 మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

గుర్తించిన వాటిలో ఐదు మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించాం అని తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో తాజాగా ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ అర్చనా జోషి కర్ణాటకలోని యెలహంకలోని రైలు చక్రాల ఫ్యాక్టరీకి బదలీ అయ్యారు. ఆమె స్థానంలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఆఫీసర్ అనిల్ కుమార్ మిశ్రను రైల్వే బోర్డు నియమించింది.

అంతకుముందు రైల్వే బోర్డు ఈ జోన్ నుంచి అయిదుగురు సీనియర్ జోన్ అధికారులను బదలీ చేసిన విషయం విదితమే.



జాతీయస్థాయి ఐఎఫ్‌ఎస్ పరీక్షలో 66వ ర్యాంకు సాధించిన అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్ తనయుడు సూర్యతేజను అభినందిస్తున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో కరుణాకర్ కూడా ఉన్నారు.

## అసెంబ్లీ చీఫ్ మార్షల్ తనయుడికి ఐఎఫ్‌ఎస్ ర్యాంక్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** పోలీసు విభాగంలో అదనపు డిసిపిగా వుంటూ అసెంబ్లీ చీఫ్ మార్షల్‌గా పనిచేస్తున్న టి.కరుణాకర్ తనయుడు సూర్యతేజ జాతీయ స్థాయి ఐఎఫ్‌ఎస్ పరీక్షలో 66వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా సూర్యతేజను శనివారంనాడు డిజిపి అంజనీ కుమార్ తన కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి ప్రత్యేకంగా అభినందించారు. ఇండోర్ ఐఐటిలో డిగ్రీ అందుకున్న సూర్యతేజ, బెంగళూరు ఐఐఎంలో ఎంబిఏ పట్టా పొందారు. ఐఎఫ్‌ఎస్‌లో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి పరీక్షలో సూర్యతేజకు 66వ ర్యాంకు దక్కింది. ఈ సందర్భంగా డిజిపి అంజనీ కుమార్ సూర్యతేజ భుజం తట్టి దేశం కోసం సేవచేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ చీఫ్ మార్షల్ కరుణాకర్ కూడా పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లు కట్టమన్నందుకు లైన్‌మన్‌పై పెట్రోల్‌పోసి హత్యాయత్నం

### గజ్వేల్‌లో వినియోగదారుని ఘాతుకం



విద్యుత్ లైన్‌మన్ నాంపల్లి నరేష్ (ఫైల్)

**గజ్వేల్, జులై 1, ప్రభాతవార్త:** విద్యుత్ బిల్లు కట్టలేదని కనెక్షన్ తొలగించేందుకు లైన్‌మెన్ కరెంటు స్తంభం ఎక్కడంతో ఇంటి యజమాని పక్కనే ఉన్న ద్విచక్ర వాహనం వద్దకువెళ్లి బాటిల్‌లో పెట్రోల్ తీసుకొని లైన్‌మన్‌పై పోసి నిప్పంటించే ప్రయత్నం చేశాడు. గజ్వేల్ సిఐ వీరప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2వవార్డు క్యాసారంలో మూడు సంవత్సరాల నుండి నాంపల్లి నరేష్ విద్యుత్ లైన్‌మన్‌గా విధులు నిర్వహి స్తున్నారు. శనివారం ఉదయం క్యాసారంలో విద్యుత్ బిల్లుల వసూళ్లకు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చాకలి కరుణాకర్ ఇంటి వద్దకు వెళ్లి గత రెండు నెలల నుండి బిల్లు కట్టలేదని, బిల్లు కట్టకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని లైన్‌మన్ నరేష్ తెలిపారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరుగగా లైన్‌మన్ నరేష్ అక్కడే ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కి కనెక్షన్ తొలగించే ప్రయత్నం చేశాడు. దీంతో వినియోగ దారుడు కరుణాకర్ అక్కడే ఉన్న ద్విచక్ర వాహనం నుండి పెట్రోల్‌ను బాటిల్‌లోకి తీసుకొని లైన్‌మన్ నరేష్‌పైపోసి నిప్పంటించే ప్రయత్నం చేయగా కరుణాకర్ భార్య అడ్డుపడి ఆపడంతో పెద్దప్రమాదం తప్పినట్లు సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కరుణాకర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

## బండి సంజయ్ మార్పుపై పునరాలోచించాలి

### బిజెపి నేత విజయరామారావు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** బిజెపి అధ్యక్షుడిగా బండి సంజయ్‌ని మార్చే ఆలోచన పార్టీకి ఆత్మహత్యా సదృశమేనని మాజీ మంత్రి సీనియర్ నేత విజయ రామారావు అన్నారు. ఈ మేరకు శనివారం ఒక వీడియోను విడుదల చేశారు. బండి సంజయ్‌ను మార్చితే బిజెపిలో చేరికలేమో కానీ ఉన్నవారు బయటకు పోవడం ఖాయమన్నారు. బండి సంజయ్ కంటే అధ్యక్షుడిగా బలమైన నేత బిజెపిలో లేరు అన్నారు. జంటనగరాలకే పరిమితమైన బిజెపిని తెలంగాణలో గ్రామగ్రామానికి తీసుకెల్లిన ఘనత సంజయ్‌కే దక్కుతుందన్నారు. బండి సంజయ్ మాదిరి పార్టీ కోసన శ్రమ చేసే బలమైన నేత బిజెపిలో లేరు అన్నారు. సిఎం కెసిఆర్‌ను ఎదుర్కోవడానికి బండి సంజయ్ చాలని ప్రధాని మోడీ, అమిత్‌షాలు బహిరంగ సభలో చెప్పారని గుర్తుచేశారు. బిఆర్‌ఎస్, బిజెపి మధ్య లోపాయికారి ఒప్పందం ఉందన్న అనుమానం ప్రజల్లో ఉన్నమాట వాస్తవం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ ఏటిఎంలా మారిందని బిజెపి జాతీయ నేతలు, చర్యలు మాత్రం తీసుకోలేదన్నారు. బండి సంజయ్‌ను మార్చాలనే ఆలోచన ఉంటే హైకమాండ్ పునరాలోచించుకోవాలని సూచించారు. బిఆర్‌ఎస్ పట్ల బిజెపిలో అప్రోచ్‌లో మారితే ప్రజలు అనుమానించాల్సి వస్తుందన్నారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాను బిజెపిలో కొనసాగుతానన్నారు.

## సరైన ప్రాధాన్యత దక్కని ఎమ్మెల్యే రఘునందన్‌రావు

### మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు పార్టీలో సరైన ప్రాధాన్యత దక్కడం లేదని అసంతృప్తితో ఉన్నారంటూ మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బిజెపిలో పరిణామాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇప్పటికే ఒక ట్వీట్ చేసి వివాదంలో ఇరుక్కున మాజీ ఎంపి, బిజెపి నేత జితేందర్‌రెడ్డి శనివారం మరో ట్వీట్ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు సపోర్టుగా జితేందర్‌రెడ్డి తాజా ట్వీట్ చేశారు. రఘునందన్‌ను జాతీయ అధికార ప్రతినిధి చేయాలనే డిమాండ్‌కు మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. పార్టీలకు తనకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రఘునందన్‌రావు అపంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుందన్నారు.

# సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగాన్ని ప్రోత్సహించాలి

### ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగాన్ని ప్రోత్సాహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కర్బన ఉద్గార తీవ్రత తగ్గింపు, సాంప్రదాయేతర ఇంధన శక్తి రంగాన్ని ప్రోత్సాహించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధనం సంచిత సామర్థ్యం 6335 మెగావాట్లుగా ఉందన్నారు. ఇంధన మిశ్రమంలో పునరుత్పాదకాలను అవలంబిస్తున్న రాష్ట్రాలలో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. 2023లో పునరుత్పాదక ఇంధన స్వీకరణ 9.8శాతం ఉందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 14.1శాతానికి పెరిగిందన్నారు. వ్యవస్థాపక సామర్థ్యం పరంగా పునరుత్పాదక నీశక్తివాటా దాదాపు 25శాతం ఉందని ఇంధన పొదుపు చర్యలను అవలంబించడంలో తెలంగాణ రాష్ట్ర అగ్రగామిగా ఉందని, ఈ రంగాన్ని ప్రోత్సాహించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈవి చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు కోసం టిఎస్‌రెడ్‌కోకి భూములు అందించడానికి గ్రామం, మండలాల వారీగా స్థలాలను గుర్తించి నిర్దిష్ట ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించాలని టిఎస్‌రెడ్‌కో ఎండిని ఆదేశించారు.

కెలంగాణ రాష్ట్ర సోలార్ పాలసీ 2015 నప్రమోషన్ ప్రయోజనాలతో 2015లో జారీ చేయబడిందని ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ తెలిపారు. సోలార్ రూఫ్ టాప్ సిస్టంలను టిఎస్‌రెడ్‌కో ద్వారా తప్పని సరిగా అమర్చాలన్నారు. అని ప్రభుత్వ శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీచేయాలన్నారు. గృహాలకు సోలార్ రూఫ్‌టాప్‌లను తప్పనిసరిగా చేయడానికి సూచనలు జారీచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రహదారులు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, పంచా యతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, రవాణాశాఖ కమిషనర్ బుద్ద ప్రకాష్ జ్యోతి, టిఎస్‌రెడ్‌కో ఎండి జానయ్యలు పాల్గొన్నారు.

## గ్రూప్-4 పరీక్షలో సెల్‌ఫోన్‌తో పట్టుబడిన అభ్యర్థి

### చెప్పుల్లో దాచుకుని పరీక్షకు హాజరు!

**హైదరాబాద్ (సైదాబాద్), జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో శనివార ం నిర్వహించిన గ్రూప్-4 పరీక్షలో ఓ అభ్యర్థి సెల్‌ఫోన్‌తో పట్టుబడ్డాడు. చెప్పుల్లో సెల్‌ఫోన్ దాచుకుని పరీక్షకు హాజరయ్యాడు. వరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం చంపాపేట మారుతీనగర్‌లోని సక్సెస్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో అ ంబర్‌పేట గోల్నాకకు చెందిన కె.రాజేష్(34) అనే అభ్యర్థి గ్రూపు-4 పరీక్షకు హాజరయ్యాడు. పరీక్ష ప్రారంభమైన పది నిమిషాలకే గదిలోని ఇన్విజిలేటర్‌కు అనుమానం వచ్చి రాజేష్‌ను గమనించగా అతని వద్ద సెల్‌ఫోన్ కనిపించింది. దీంతో వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ సరితకు సమాచారం అందించగా, ఆమె ఐఎస్ సదన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పరీక్షా కేంద్రానికి చేరుకుని రాజేష్‌ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాజేష్‌పై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను సీజ్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు.

**సిబ్బంది నిర్లక్ష్యం..**

గ్రూప్-4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు పేర్కొన్నప్పటికీ పరీక్షా కేంద్రాల వద్ద మాత్రం సిబ్బంది నిర్లక్ష్యం కనిపించింది. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోని గదుల్లోకి అనుమతించాల్సి ఉండగా పరీక్ష రాసే గదిలోకి సెల్‌ఫోన్‌ను చెప్పుల్లో దాచుకుని తీసుకువెళ్తున్నా సిబ్బంది పట్టించుకోలేదా అనే విషయం ప్రశ్నార్థకంగా మారింది.

## వివక్ష చూపితే ప్రభుత్వాన్ని కూల్చేస్తాం

### ● బిసి విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.5 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి : ఎంపి ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 1, ప్రభాతవార్త:** బి.సి విద్యార్థుల పట్ల వివక్షచూపితే ప్రభుత్వాన్ని కూల్చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యులు, జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు. కాలేజీ కోర్సులు చదివే బి.సి విద్యార్థులకు పూర్తి ఫీజుల స్కీంను పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్నటువంటి రూ.5వేల కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెష్ చార్జీలు పెంచడంతో పాటు బి.సి కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్‌లోని సంక్షేమభవనాన్ని వేలాది మంది విద్యార్థులతో కలిసి ముట్ట డించారు. ఈ సందర్భంగా ధర్నాకు దిగి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ధర్నాలో ఆర్. కృష్ణయ్య పాల్గొని మాట్లా డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సి విద్యార్థుల పట్ల వివక్ష చూపిస్తుందన్నారు. బి.సిల ఆగ్రహానికి ప్రభుత్వం గురైతే మనుగడ కష్టమన్నారు. 2008లో బి.సి సంక్షేమ సంఘం పోరాడి ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీమ్ పెట్టించినప్పుడు కాలేజీ కోర్సుల మొత్తం ఫీజులను మంజూరు చేసే విధంగా ప్రభుత్వం జి.ఓ.నెం 18 జారీ చేసిందని గుర్తు చేసి, 2013 వరకు పూర్తి ఫీజులు మంజూరు చేసిందన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, యం.బి.ఏ, యం.సి.ఏ, పి.జి, డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తంతో పాటు ట్యూషన్, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం భరించేదన్నారు. 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు పరిమితులు విదిస్తూ ఇంజనీరింగ్‌కు 35 వేలు మాత్రమే మంజూరు చేస్తామని చెప్పడంతో పాటు ఇతర కోర్సులకు పరిమితి విదిస్తూ జి.ఓ.లో మార్పులు చేయడం తగదన్నారు. ఇంటర్, డిగ్రీ, పి.జి విద్యార్థులకు ఫీజులు పెంచడంతో బి.సి విద్యార్థులు ఫీజులు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 295 బి.సి కాలేజీ హాస్టళ్లకు, 321 బి.సి గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేకపోవడం బి.సిల పట్ల వివక్ష చూపడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బి.సిల పట్ల చూపిస్తున్న వివక్ష ఇలానే కొనసాగితే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ ముట్టడిలో బి.సి సంఘం రాష్ట్ర నాయకులు నీల వెంకటేష్, ఎర్ర సత్యం, బి.సి వెంకయ్య, సాయిగౌడ్, మల్లేష్, భాస్కర్, అనీల్, చంద్రశేఖర్, సాయి, వెంకట్, రాహులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాసబ్‌ట్యాంక్ సంక్షేమభవన్ ముందు ధర్నాకు దిగిన ఆర్.కృష్ణయ్య

### కానిస్టేబుళ్ల భర్తీ కోసం సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

## మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో ఉద్యోగాల ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగానే ఉంటుందని పోలీసు నియామక మండలి వెల్లడించింది. ఈ మేరకు మండలి ఛైర్మన్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుల్ కొలువుల భర్తీకి సంబంధించి తుది రాత పరీక్షలో అర్హత సాధించిన లక్షా 8,940 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాల్లో 11 రోజులపాటు అధికారులు పనిచేశారని ఆయన తెలిపారు. పోలీసు కొలువుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముందుగానే వయోపరిమితి, విద్యార్హతల వివరాలు వెల్లడిం చడం జరిగిందని, ఇందుకు అ నుగుణంగానే ఎంపిక ప్రక్రియ కూడా జరిగిందని ఆయన వెల్లడించారు. నిబంధనల మేరకు రిజర్వేషన్ కేటగిరి అభ్యర్థులకు వయో పరిమితి సడలింపు వుందని, ఇదే సమయంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారు 2022 జూలై ఒకటవ తేదీ నాటికి ఇంటర్ తప్పనిసరిగా పాస్ అయివుండాలనే నిబంధన కూడా వుందని ఆయన తెలిపారు. వీటన్నింటిని అభ్యర్థులు ముందుగానే తెలుసుకుని దరఖాస్తు చేయాల్సి వుందని ఆయన తెలిపారు. వయో పరిమితి దాటిన వారు, ఇంటర్ ఫెయి ల్ అయిన ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థుల విషయంలో రిక్రూట్‌మెంట్ బోర్డుది తప్పులేదని ఛైర్మన్ తెలిపారు. కాగా పోలీసు కొలువుల విషయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కొ ందరు దళారులు నిరుద్యోగులను మోసం చేసే అవకాశం వుందని, ఇటువంటి వారి విషయంలో జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. దళారుల వివరాలు చెబితే మూ డు లక్షల రూపాయల రివార్డు ఇస్తామని ఆయన తెలిపారు. దళారుల వివరాలను 9393711110, 9391005006 నంబర్లకు తెలపాలని, దీనిపై సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా వుంచడం జరుగుతుందని ఛైర్మన్ వెల్లడించారు.

### దళారుల వివరాలు చెబితే రూ. 3 లక్షల రివార్డు

## మతాలను రెచ్చగొట్టడానికే తెరపైకి ఉమ్మడి పౌరస్మృతి

### ఎన్నికల్లో లబ్ధి కోసం ప్రధాని కుట్ర

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి పౌర స్మృతిని ప్రధాని నరేంద్ర మోడీ తెరపైకి తీసుకొచ్చి మతాలను రెచ్చగొట్టి లబ్ధి పొందేందుకు కుట్ర చేస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి పౌర స్మృతి, జీఎస్‌టీని వ్యతిరేకించిన మోడీ.. ప్రధానమంత్రి అయ్యాక ఆ రెండింటిని సమర్థిస్తున్నారని ఎద్దేవా చేశారు.





శనివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ

హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్రం కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డితో కలిసి శనివారం మీడియాతో మాట్లాడారు. ఎన్నికలు సమీస్తున్న ప్రస్తుత తరుణంలో ఉమ్మడి పౌర స్మృతిని ముందుకు తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.

ఒక దేశంలో రెండు చట్టాలు ఎలా ఉంటాయని వారు వాదనలు తీసుకువస్తున్నారని, దేశం ఎలా ఆవిర్భవించదనే విషయం వారికి తెలియదన్నారు. అన్ని కులాలు, మతాలు, ఆసేతు హిమాచలం వరకు కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు దేశ స్వాతంత్ర్యం కోసం ఐక్యంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బీజేపీ పాల్గొనలేదని వారు తెలిపారు. పార్లమెంటు ఎన్నికలు సమీప్తున్న వేళ.. ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. అలాంటి కుట్రలు చేస్తేనే కర్ణాటక ఎన్నికల్లో శృంగభంగం జరిగిందని నారాయణ గుర్తు చేశారు. దేశం నాశనమైన పరవాలేదు కానీ కామన్ సివిల్ కోడ్ తెస్తామంటున్నారని విమర్శించారు.

**2004 నాటి ఉద్యోగులకు పాత పెన్షన్‌ను అమలు చేయాలి: సిఎంకు సిపిఐ కూనంనేని లేఖ**

2004కు ముందు ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు విడుదలై ఉద్యోగులుగా, ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారందరికీ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు శనివారం లేఖ రాశారు. 2004 నుంచి దేశంలో నూతన పెన్షన్ విధానంలో భాగం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.9.2004 నుంచి కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్) అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులను బలవంతంగా ఈ పెన్షన్ విధానంలోకి తీసుకొచ్చిందని.. కాబట్టి 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఆ తరువాత నియామకాలు జరిగిన వారందరికీ పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని సీఎంకు రాసిన లేఖలో కూనంనేని కోరారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ ఫెడరేషన్ల ఛైర్మన్‌లు

## చేతి వృత్తులకు సిఎం కెసిఆర్ చేయూత

### గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జులై 1, ప్రభాతవార్త:** గ్రామీణ వ్యవస్థను అన్ని రకాలుగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఎన్నడూ లేనివిధంగా సహాయ సహకారాలు అందిస్తున్నారని రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అన్నారు. మాసబ్‌ట్యాంక్‌లోని గొర్రెల, మేకల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శనివారం వివిద చేతి వృత్తులకు చెందిన ఛైర్మన్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దూదిమెట్ల బాలరాజు యాదవ్‌తో పాటు ఫిషరీస్ ఫెడరేషన్ ఛైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్, కల్లుగీత కార్పొరేషన్ ఛైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, టెక్స్‌టైల్స్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ గూడూరి ప్రవీన్‌నేతలు పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు చెందిన చేతివృత్తుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సహకారం ఫలితంగా రాష్ట్రంలో లక్షలాది మంది చేతివృత్తుల ప్రజలు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలను అబ్ధిదారులకు సరైనరీతిలో అందే విధంగా వృత్తి కులాలకు చెందిన కార్పొరేషన్లు, ఫెడరేషన్‌లు తమ వంతు కృషి చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన తరగతుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను, వాటి ఫలితంగా అనుభవంలోకి వస్తున్న ఫలితాలను ప్రజలకు చేరవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**● సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడుతాం**

**● ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన ఆర్టీసి జెఎసి**



కార్యక్రమంలో ఆర్టీసి జెఎసి నేతలు అశ్వథ్థామరెడ్డి, హనుమంతు ముదిరాజ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 1 ప్రభాతవార్త:** ఆర్టీసిలో సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉదృతం చేస్తామని ఆర్టీసి జేఏసీ స్పష్టం చేసింది. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆర్టీసి జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో ఆర్టీసి జేఏసీ ఛైర్మన్‌గా ఇ.అశ్వత్థామ రెడ్డి(టిఎంయు), కన్వీనర్ కె.హనుమంతు ముదిరాజ్ (టిజేఎంయు) మీడియా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

సమావేశంలో కోకన్వీనర్‌లు ఎం.నరేందర్ (ఎన్ఎంయు), ఎర్రం స్వామి, కెఎస్(బిఎంఎస్), కె.అబ్రహం, ఎస్‌డబ్ల్యుయు (ఐఎన్‌టిటియుసి), సుద్దాల సురేశ్(డబ్ల్యుయు), బి.యాదగిరి కెపి(టిఎన్‌టియుసి), పున్న హరికిషన్(ఎస్‌టిఎంయు) తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసిలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల సభ్యులందరికి రెగ్యులర్ ప్రాతిపదిక ఉద్యోగాలలో నియమించాలని, విధుల్లో రిపోర్ట్ చేసిన కండక్టర్, డ్రైవర్లకు డ్యూటీ కేటాయించనిచో హాజరు తప్పనిసరిగా ఇవ్వాలని, ప్రైవేట్ అద్దె బస్సులను ఆర్టీసిలో విలీనం చేసి అద్దె బస్సుడ్రైవర్లను ఆర్టీసి ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్‌చేసింది. పెండింగ్‌లో ఉన్న ఆర్‌పిఎస్-2017, ఆర్‌పిఎస్-2021 వేతన సవరణలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేత న సవరణ చేయాలని, కార్మి కులకు రావాల్సి న ఆర్‌పిఎస్- 13లో 50శాతం బాండ్ డబ్బులు చెల్లించాలని, ఆర్టీసిలో యూనియన్‌లను పునరుద్దరించి, యూనియన్‌కు గుర్తింపు ఎన్నికలు జరపాలని, బడ్జెట్‌లో కేటాయించిన విధంగా డబ్బులను సకాలంలో విడుదల చేయాలని, ప్రజా రవాణాకు 'టాక్స్ హాలీడే' ప్రకటించాలని, బస్సు పాస్ రీయింబర్స్‌మెంట్ డబ్బులను ప్రతి నెల చెల్లించాలని, సమయానికి డీఏలు ప్రకటించాలని, ఏరియర్స్ కూడా చెల్లించాలని, చనిపోయిన ఉద్యోగులకు రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు చేయాలని, కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, కండక్టర్, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఆర్టీసి ఇవ్వాల్సి న పిఎఫ్, సీసీఎస్, ఎస్‌బిటి, ఎస్‌ఆర్‌బిఎస్ మొత్తం చెల్లించాలని, ఎంటిడబ్ల్యు యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని, ఖాళీలను భర్తీ చేస్తూ మూసివేసిన డిపోలను తెరవడంతో పాటు మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటలలోపు డ్యూటీ పూర్తి అయ్యేటట్లు డ్యూటీలు కేటాయించాలని డిమాండ్ చేసింది.

రిటైర్ అయిన ఉద్యోగులకు పదవీవిరమణ తేదీరోజే అన్ని బెనిఫిట్స్‌తో పాటు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్యారేజ్‌లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు.



## ఘనంగా ఎస్‌బిఐ 68వ బ్యాంక్ డే

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బిఐ తన 68వ బ్యాంక్ డేను ఘనంగా జరుపుకొంది. హైదరాబాద్‌లోని స్థానిక ప్రధాన కార్యాలయంలో శనివారం బ్యాంక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ అమిత్ జింగ్రాన్ సంస్థ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.
50 వేల కోట్ల రూపాయల నికర లాభాన్ని దాటడం వంటి అనేక మైలు రాయిలను బ్యాంకు అధిగమించిందన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగుల కృషిలో మరిన్ని మైలు రాళ్లను దాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి అమిత్ జింగ్రాన్ మారుతి ఈకో వాహనాలను ఫ్రెండ్స్, జ్యోతి పౌండేషన్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో జీఎంలు మంజుశర్మ, దేబశిష్‌మిత్రా తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఫలితాల తరువాత కాంగ్రెస్ పార్టీకి పెరిగిన బలం

### రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాకరే

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ ఆర్భాటం తప్ప ఏమీ లేదని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాక్రే అన్నారు. మహా రాష్ట్రలో ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య మంచి సమన్వయర్ ఉందన్నారు. బిఆర్ఎస్, బిజెపి నేతలు తమతో టచ్‌లో ఉన్నారన్నారు. ఖమ్మం సభ తరువాత మిగిలిన వారి చేరికలు ఉంటాయన్నారు. కర్ణాటక ఫలితాల తరువాత రాష్ట్రలో కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం సాధిస్తామన్న ధీమా వ్యక్తం చేశారు.

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కర్ణాటక మంత్రి బోసురాజు భేటీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కర్ణాటక మంత్రి, ఎఐసిసి తెలంగాణ మాజీ ఇన్‌చార్జి సెక్రటరీ బోసురాజు మర్యాద పూర్వకంగా కలిసారు. శనివారం నగరానికి వచ్చిన ఆయన జుబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసానికి వచ్చారు. ఈసందర్భంగా బోజురాజుకు రేవంత్‌రెడ్డి స్వాగతం పలికారు. మంత్రిగా తొలిసారి ఇంటికి వచ్చిన బోజురాజను శాలువతో సత్కరించారు. ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్టులో నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు టిపిసిసి ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్, డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఉన్నారు.

## విపత్తు స్పందన నిధి కింద రూ.6,194 కోట్లు విడుదల

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర విపత్తు స్పందన నిధి (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్)) కింద తెలంగాణతో సహా దేశంలోని 19 రాష్ట్రాలకు 6,194.40 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1,209.60 కోట్ల రూపాయలను కేంద్రం వాటా కింద నాలుగు రాష్ట్రలైన తెలంగాణ, చత్తీస్‌గఢ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్‌కు మంజూరు చేసింది. మిగిలిన 4,984.80 కోట్ల రూపాయలను ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్‌తో సహా 15 రాష్ట్రాలకు విడుదల చేసింది. వీటిలో ఎపితో పాటు, కేరళ, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, బీహార్, గోవా, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిశా, పంజాబ్, తమిళనాడు, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు ఉన్నాయి. కాగా ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర విపత్తు స్పందన నిధుల కింద ఇప్పటికే 9 రాష్ట్రాలకు 3,649.40 కోట్ల రూపాయలను కేంద్రం పంపిణీ చేసింది.

## సిఎం రిలీఫ్‌ఫండ్ స్కాంపై సిఐడి కేసు నమోదు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన సిఎం రిలీఫ్ ఫండ్ స్కాంపై సిఐడిలో కేసు నమోదయ్యింది, హైదరాబాద్‌లోని సైఫాబాద్, మిర్యాలగూడలో ఈ గోల్‌మాల్ వెలు గు చూడడం తెలిసిందే. మొదట చిన్నపాటి కేసుగానే దీనిని పరిగణించినా ఆ తరువాత ఇందులో కోట్ల రూపాయల లావాదేవీలు వుండడంతో ఈ కేసును సర్కారు తీవ్రంగా పరిగణించి దీనిపై సిఐడి విచారణకు ఆదేశించింది. ఇదే సమయంలో ఇతర ప్రాంతాలలోనూ సిఎం రిలీఫ్ ఫండ్ గోల్ మాల్ కేసులు వెలుగు చూస్తుండడంతో ఈ వ్యవహారాన్ని రట్టు చేసేందుకు సిఐడి రంగంలో దిగి కేసు నమోదు చేసింది. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు, వైద్యులు కొందరు దళారులతో కుమ్మక్కై నకిలీ రోగులను తెచ్చి సర్కారు నిధులను పక్కదారి పట్టించడం ఇందులో ప్రత్యేకత.

## వైభవంగా బోనాలు

» ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, డిప్యూటీ మేయర్ తదితరులు 26దేవాలయాల్లో ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలను సమర్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

జూలై 9న తేదిన సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, 16న హైదరాబాద్ పాతబస్తీ బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలను వారం రోజుల ముందే ఆలయాల్లో బోనాల ఏర్పాట్ల కోసం ప్రత్యేక ఆర్థిక సహాయం చెక్‌లు అందజేయాలని అధికారులకు సూచించారు. బోనాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీలు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయాల వద్ద క్యూలైన్లు, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఉత్సవాల నిర్వహణ, అలంకరణ, పూజా కార్యక్రమాలకు ప్రభుత్వం ఇచ్చే నిధులను సకాలంలో ఆలయ కమిటీలకు మంజూరు చేయాలన్నారు. అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దాలని, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంరించాలన్నారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పలు ఆలయాల వద్ద ప్రత్యేకంగా స్టేజీలు ఏర్పాటు చేసిన ప్రత్యేక కళా బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. ఆలయాలో పాటు జంట నగరాల్లోని ర్పముఖ ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో ఎల్ఈడి స్క్రీన్‌లతో పాటు లేజర్ షో ఏర్పాటు చేయాలని, బోనాలను విశిష్టతను తెలియజేప్పేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఐ అండ్ పిఆర్, పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ కమిషనర్ అనిల్‌కుమార్, హైదరాబాద్ కలెక్టర్ అమయ్‌కుమార్, దేవాదాయ, పర్యటన, సమాచార ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మహంకాళి బోనాలకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి ఆహ్వానం**

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే బోనాల మహోత్సవాలకు రావాలంటూ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డ ఆహ్వానించారు. సచివాలయంలో మంత్రి తలసాని నేతృత్వంలో ఆలయ కమిటీ, ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చకులు మంత్రికి ఆహ్వాన పత్రికను అందించారు.

## అవినీతిరహిత పాలన ఘనత ప్రధాని మోడీదే

### 80 కోట్ల ప్రజానీకానికి ఉచితంగా 5 కిలోల బియ్యం అందిస్తున్నాం
### కుటుంబ పార్టీలను రూపుమాపితేనే అవినీతి అంతం
### బిజెపి జాతీయ నేత, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి : మురళీధర్‌రావు

**సిద్దిపేట రూరల్, జులై 1, ప్రభాతవార్త :** దేశంలో తొమ్మిది యేళ్లలో అవినీతి రహిత పాలన అందించిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని బిజెపి జాతీయ నాయకుడు, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర దేవాలయం సమీపంలో శనివారం ప్రధాని మోడీ 9 యేళ్ల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన మహాజన్ సంపర్క్ అభియాన్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. విద్యా, మౌళికవసతుల కల్పనలో భాగంగా రోడ్ల నిర్మాణం వేగంగా చేపట్టిన ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీలన్ని ప్రధాని మోడీ వ్యతిరేకంగా ఏకమయ్యానని అయినప్పటికీ దేశంలో బిజెపికి తిరుగు లేదన్నారు. కరోనా కష్టకాలంలో ప్రపంచంలో ఎక్కడ లేనివిధంగా దేశంలోని వంద కోట్ల మందికి ఉచితంగా వాక్సిన్ అందించి దేశ ప్రజల ప్రాణాలను కాపాడిన ఘనత ప్రధాని మోడీదేనని తెలిపారు.
కరోనా కష్టకాలం నుంచి నేటీవరకు 80 కోట్ల ప్రజానీకానికి 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు కుటుంబ పార్టీలేనని ఆ పార్టీలను రూపుమాపినప్పుడే అవినీతి అంతం అవుతుందన్నారు. అయూష్మాన్ భారత్ పథకం సిఎం కెసిఆర్ అమలు చేయక పోవడంతో నిరుపేదలకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందకుండా పోతుందన్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, త్రిబుల్ తలాక్, 370 అర్టికల్ రద్దు చేసిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మట్టి, ఇసుక, ధరణి పేరిట ప్రజలను దోచుకుతింటున్నారని అరోపించారు. కర్ణాటకలో గెలిచినట్లే తెలంగాణలో గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దూది శ్రీకాంత్‌రెడ్డి, వంగ రాంచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, సొప్పదండి విద్యాసాగర్, ఉడుత మల్లేశం యాదవ్, బాలేష్, పత్రి శ్రీనివాస్‌యాదవ్, నరేష్, వెంకటేషం, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపిలో చేరడంతో మురళిధర్‌రావు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు.



సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం మహాజన్ సంపర్క్ అభియాన్ సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ నేత, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు

## 25 వరకు ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు అవకాశం

### ఇప్పటివరకు ప్రభుత్వ కాలేజీల్లో 44వేల అడ్మిషన్లు

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు, కార్పొరేట్, గురుకుల, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు చేపట్టడానికి ఈ నెల 25 వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ మే 15 నుంచి ప్రారంభమైంది. అయితే మే నెలాఖరు వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు కొనసాగాయి. జూన్ 1 నుంచి కాలేజీలు ప్రారంభం అయ్యాయి.
ఈ నేపథ్యంలో విద్యార్థులు ప్రభుత్వ కాలేల్లో చేరే లోపే ప్రైవేటు కాలేజీలు అడ్మిషన్లను పూర్తి చేసుకొని క్లాసులను ప్రారంభించాయి. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 423 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 44 వేల మంది విద్యార్థులు చేరారు. ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు ఒకేసారి లాగిన్ ఐడీలు ఇవ్వడంతో ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో చేరిన విద్యార్థుల వివరాలను వెంటనే ఇంటర్ బోర్డుకు పంపించామని ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు చెప్పి వారిని అక్కడి నుంచి రాకుండా చేశాయి. గతంలో ఇలా కాకుండా ప్రభుత్వ కాలేజీలకు ముందుగా లాగిన్ ఐడీలు ఇచ్చిన తరువాత ప్రైవేటు కాలేజీలకు ఇచ్చేవారు.
ఈసారి ముందుగానే ఇవ్వడంతో ప్రభుత్వ కాలేజీల్లో ఇప్పటి వరకు నెలరోజుల్లో 44వేల అడ్మిషన్లు మాత్రమే అయ్యాయి. గత ఏడాదిలో సుమారు లక్ష మంది వరకు అడ్మిషన్లు కాగా.. వారిలో సుమారు 15వేల నుంచి 20వేల మంది ప్రభుత్వ కాలేజీల నుంచి ప్రైవేటు కాలేజీలకు వెళ్లారు. ఈసారి ఎంత మంది అడ్మిషన్లు తీసుకుంటారో చూడాలి.

## కొమురంభీం ఆశయాలు కెసిఆర్‌తోనే సాధ్యం

● బిసి కమిషన్ సభ్యుడు ఉపేంద్ర

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణ నిజాం కాలంలో గిరిజనుల హక్కులైన జల్, జంగల్, జమీన్ కోసం గోండు వీరుడు కొమురం భీమ్ వీరోచిత పోరాటం చేశాడని.. ఆయన ఆశయాలను సాధించడం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందని తెలంగాణ స్టేట్ బీసీ కమిషన్ సభ్యులు సీహెచ్ ఉపేంద్ర అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన ప్రాణాన్ని ఫనంగా పెట్టిన కేసీఆర్ రాష్ట్రం సాధించిన తరువాత తన పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకు అందేవిధంగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడిన కొమరం భీమ్‌ను నాటి నిజాం ప్రభుత్వం కర్కశంగా తుపాకీ గుండ్లకు బలి చేసిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పోడు భూముల కోసం పోరాటం చేస్తున్న గిరిజనులను ఉమ్మడి పాలకులు పిట్టల్ని కాల్చినట్టు కాల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ నేతే ప్రత్యేక రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో రాష్ట్రంలోని పోడుభూములు సాగు చేసుకుంటున్న 1.50 లక్షల మంది గిరిజనులకు 4 లక్షల ఎకరాల భూములను హక్కు దారులను చేశారని అన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు, బ్యాంకు రుణాలు, సబ్సిడీ ఎరువుల పంపిణీ విత్తనాల పంపిణీ కల్పిస్తూ కొమరం భీమ్ ఆశయాలను సీఎం కేసీఆర్ నెరవేరుస్తున్నారని తెలిపారు.

## రాష్ట్ర ఖజానా ఆదాయం రూ.31,699 కోట్లు


### వ్యయం రూ. 28,171 కోట్లు..
### గతంలోకంటే పెరిగిన పన్నుల రాబడి
### తొలి రెండునెలల్లో ఆర్థిక పరిస్థితి ఆశాజనకం

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఖజానా మిగులు దిశగా వెళుతోంది. గతం కంటే పన్నుల రాబడి పెరిగినా, అదే సమయంలో ఖర్చు కూడా పెరిగింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంది. ఆర్థిక శాఖ వివరాల ప్రకారం ఏప్రిల్, మే నెలలకు సంబంధించి రాష్ట్ర సర్కార్‌కు వివిధ మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం 31 వేల 699 కోట్ల రూపాయలు కాగా, వ్యయం మాత్రం 28 వేల కోట్ల రూపాయలుగా ఉంది. ఈ లెక్కన ఆదాయం, వ్యయానికి మధ్య 3 వేల 528 కోట్ల రూపాయల మేర మిగులు ఏర్పడింది. పన్నుల ఆదాయం గణనీయంగా పెరగడంతో ఖజానా మిగులులో కొనసాగుతోంది. 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో పన్నుల రూపేణా 1 లక్షా 52 వేల 499 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం లెక్కవేసింది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లో పన్నుల ఆదాయం కింద 20 వేల 97 కోట్ల రూపాయలు ఖజానాకు చేరాయి. అలాగే జీఎస్టీ ద్వారా 7 వేల 430 కోట్ల రూపాయలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల నుండి 2 వేల 358 రూపాయలు, అమ్మకం పన్నుల నుండి 4 వేల 802 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల ద్వారా 2 వేల 683 కోట్ల రూపాయల మేర సమకూరాయి. అలాగే కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా 1 వెయ్యి 494 కోట్ల రూపాయలు, ఇతర పన్నుల కింద మరో 1 వెయ్యి 327 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. ఇలా అన్ని రకాల పన్నుల ద్వారా ఏప్రిల్ నెలలో రాష్ట్ర ఖజానాకు 9 వేల 698 కోట్ల రూపాయలు రాగా, మే నెలలో అది 10 వేల 399 కోట్ల రూపాయలకు పెరిగింది. ఇక పన్నేతర ఆదాయానికి వస్తే రెండు నెలల్లో 891 కోట్ల రూపాయల మేర పన్నేతర ఆదాయం వచ్చింది. గ్రాంట్ల రూపంలో 438 కోట్ల రూపాయలు ఇలా అన్ని రకాలుగాను ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్ర ప్రభుత్వానికి 22 వేల 427 కోట్ల రూపాయలు సమకూరాయి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 9 వేల 266 కోట్ల రూపాయలను రుణాల ద్వారా సమీకరించుకుంది. తద్వారా మే నెలాఖరు వరకూ ఖజానాకు మొత్తం 31 వేల 699 కోట్ల రూపాయలు చేరాయి. ఇలా బడ్జెట్‌లో అంచనా వేసిన అన్ని రకాల రెవెన్యూ రాబడి 2 లక్షల 16 వేల 566 కోట్ల రూపాయల్లో ఇది 10 శాతానికి పైగా నమోదైంది. ఇక వ్యయం విషయానికి వస్తే 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో 2 లక్షల 49 వేల 209 కోట్ల రూపాయలుగా పేర్కొనగా, తొలి రెండు నెలలో ప్రభుత్వం చేసిన మొత్తం ఖర్చు 11 శాతం చొప్పున 28 వేల 171 కోట్ల రూపాయలుగా ఉంది. ఇందులో రెవెన్యూ వ్యయం 21 వేల 385 కోట్ల రూపాయలు కాగా, మూలధన వ్యయం 6 వేల 785 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ వ్యయంలో సాధారణ రంగంపై 8 వేల 379 కోట్ల రూపాయలు, సామాజిక రంగంపై 10 వేల 516 కోట్ల రూపాయి, ఆర్థిక రంగంపై 9 వేల 275 కోట్ల రూపాయలను వ్యయం చేసింది. ఈ ఖర్చులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల నిమిత్తం 6 వేల 784 కోట్ల రూపాయలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ కింద మరో 2 వేల 779 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది. అలాగే తీసుకున్న రుణాలకు కిస్తీలు, వాటికి వడ్డీలు కింద 3 వేల 205 కోట్ల రూపాయలు, విద్యుత్ తదితర రాయితీలకు గాను 1 వెయ్యి 923 కోట్ల రూపాయలను వ్యయం చేసింది.

## ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చలేదు

● మోడీ ఎందుకు సారీ చెప్పాలి?
● బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి కెటిఆర్ మతిస్థిమితం కోల్పో యా రని, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని రాజకీయాలు మాట్లాడుతున్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలం గాణకు మోడీ సారీ చెప్పాలని మంత్రి కెటిఆర్ అర్థం లేకుండా మాట్లాడు తున్నారంటూ మండిపడ్డారు. విభజన హామీలను మీటింగ్‌కు హాజరుకాకుండా దుమ్మా కొట్టింది, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చనిది కెసిఆర్ అన్నారు. ఇందుకు తెలంగాణ సమాజానికి సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ సారీ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఉచితంగా ఇస్తానని, ఇండ్లు లేని వారందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానని హామీలు ఇచ్చి అమలు చేయనందుకు కెసిఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిహెచ్ఎంసి, అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ప్రజలకు బిఆర్ఎస్ షాక్ ఇచ్చారని, రాబోయే ఎన్నికల్లో మరో షాక్ ఇవ్వబోతున్నారని అన్నారు.



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**కాళేశ్వరం అవినీతిపై కేంద్రం విచారణకు ఆదేశించాలి: బిజెపి నేత గూడూరు**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంపై కాగ్ వెల్లడించిన వివరాలపై విచారణకు ఆదేశించాలని బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి కేంద్రాన్ని కోరారు. గత కొన్ని నెలలుగా ఈ ప్రాజెక్టుపై అద్యయనం చేసిన కాగ్ ప్రాజెక్టు అమలులో తీవ్ర అవకతవకలు జరిగాయని, రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేసిందన్నారు. శనివారం ఈ మేరకు ఒకన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక నుంచి తప్పుకుందని, నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయి, వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అవుతుందని కాగ్ పేర్కొందన్నారు. కాగ్ పరిశీలన ప్రకారం రాబోయే సంవత్సరాలలో కాళేశ్వర ప్రాజెక్టు రాష్ట్రానికి ఐరావతంగా మారుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డిపిఆర్ ఆధారంగా కేంద్రం రూ.81,911కోట్ల వ్యయానికి అనుమతి ఇవ్వగా తాజా అంచనాల ప్రకారం ఖర్చు రూ.1.49కోట్లు దాటిందన్నారు. ప్రాజెక్టు కాస్ట్ బెనిఫిట్ రేషియోపై రాష్ట్ర ప్రభుత్వం కూడా అబద్ధం చెప్పిందన్నారు. ఒక రూపాయికి కాస్ట్ బెనిఫిట్ రేషియో 1.81గా ఉం టుందని పేర్కొన్నారు. అయితే అది ఒక్కో రూపాయి 0.52గా ఉందన్నారు. 163 టిఎంసిల నీటితో ప్రాజెక్టు కింద రెండు పంటలకు నీరు ఇవ్వవచ్చని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుందన్నారు. అయితే ఈ నీరు ఖరీఫ్ సీజన్‌కు మాత్రమే సాగునీటి సౌకర్యం కల్పిస్తుందని కాగ్ గుర్తించిందన్నారు. రాష్ట్రంలో సమర్థ దర్యాప్తు సంస్థ లేనందున కేంద్రం రంగంలోకి దిగాలన్నారు.

## హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** పాత కక్షల కారణంగా రోడ్డుపై నిద్రపోతున్న ఓ వ్యక్తి తలపై బండరాయితో కొట్టి హత్య చేసిన ముద్దాయికి నాంపల్లి నాలుగవ ఎం ఎస్‌జె కోర్టు జీవిత ఖైదు విధించింది. దీనికి సంబంధించిన వివకాలను సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు శనివారం మీడియాకు వెల్లడించారు. 2019 డిసెంబర్ 30వ తేదీన నాంపల్లి బజార్‌ఘాట్‌లో ఒక టైలర్ దుకాణం ఎదుట రోడ్డుపై నిద్రపోతున్న వ్యక్తిని మధ్యాహ్నం 12 గంటల సమయంలో మరో వ్యక్తి తలపై బండరాయితో మోదడంతో అతను తీవ్రంగా గాయపడి చనిపోయాడు. దీనిపై టైలర్ దుకాణం యజమాని పోలీసులకు సమాచారం అందించాడు. దీనిపై కేసు నమోదు చేసిన నాంపల్లి పో లీసులు విచారణ చేయగా హతుడి పేరు ముబారక్ అలీగా తేలింది. ఇదే సమయంలో ముబాక్ అలీని తలపై మోది హత్య చేసింది మహమ్మద్ ఖాదర్ (46)గా తేలింది. కర్నాటకు చెందిన ఇతను బోరబండలో వుంటూ కూలీగా పనిచేస్తుండే వాడు. ఇతనికి ముబారక్ అలీతో పాత గొడవలు వున్నాయి. ఈ గొడవల కారణంగానే ముబారక్ అలీని హత్య చేయాలని నిర్ణయించి దానిని పక్కాగా అమలు చేశాడు. కాగా ఈ కేసును తీవ్రంగా పరిగణించిన నాటి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా నిందితుడు మహమ్మద్ ఖాదర్‌ను వెంటనే అరెస్టు చేసి రిమాండుకు తరలించి, స్వల్ప సమయంలోనే కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి ఈ కేసుకు సంబంధించిన వా దోపవాదాలు కోర్టులో జరుగుతున్నాయి. దీనిపై శుక్రవారం నాడు నాలుగవ ఎంఎస్‌జె కోర్టు న్యాయమూర్తి సాయి భూపతి తీర్పు వెలువరిస్తూ ముద్దాయి మహమ్మద్ ఖా దర్‌కు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసులో పిపిగా శ్రీవాణి వ్యవహరించారు. ప్రస్తుత నాంపల్లి ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష పడేలా చేశారు.



మహమ్మద్ ఖాదర్ (ఫైల్)

## నేడు వరంగల్‌లో బిజెపి సన్నాహక సమావేశం

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఈనెలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్రంలో శ్రీకారం చుట్టనున్నారు. అందులో భాగంగానే జూలై 8వ తేదిన ఖాజీపేటలో ఏర్పాటు చేయనున్న వ్యాగన్ ఓవర్‌హాలింగ్ సెంటర్, మెగాటెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం హన్మకొండలోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభలో మోడి పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం వరంగల్‌లో బిజెపి సన్నాహక సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌తో పాటు ఈటల రాజేందర్‌తో పాటు జాతీయ కార్యవర్గ సభ్యులు హాజరు కానున్నారు. సభ ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చించనున్నారు. అయితే కొంత కాలంలో పార్టీలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో నేతలు కలిసి పనిచేస్తారా? లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## బతుకమ్మ చీరెలకు రూ.351.52 కోట్లు విడుదల

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** బతుకమ్మ చీరల నిమిత్తం తెలంగాణ సర్కార్ 351.52 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌లో బతుకమ్మ పండగకు రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్ల రూపాయలను ప్రతిపాదించింది. ఈ నిధుల్లో 351.52 కోట్ల రూపాయలను విడుదల చేసింది. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణలో సగటున ప్రతీ ఏటా కోటి మంది మహిళలకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తోంది.

## బెంగళూరు, విజయవాడకు టికెట్లలో 10 శాతం రాయితీ

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** బెంగళూరు, విజయవాడ రూట్లలో టికెట్‌పై 10 శాతం రాయితీ కల్పించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ముందస్తు రిజర్వేషన్ సదుపాయం ఉన్న సర్వీసుల్లో ఈ రాయితీ వర్తిసుందని సంస్థ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రెండు మార్గాల్లో రాను, పోను రిజర్వేషన్ చేసుకుంటే తిరుగు ప్రయాణంపై ఈ రాయితీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేసింది. ఇది ఈ నెల 2వ తేదీ నుండి అగస్టు 15 వరకూ అందుబాటులో ఉంటుంది.

## అందుబాటులో టిపిబిఓ హాల్‌టికెట్లు


### 8న సిఆర్‌బిటి విధానంలో రెండు సెషన్‌లలో పరీక్ష

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలోని టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్(టీపీబీవో) పోస్టులకు నిర్వహించే పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను కమిషన్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు ప్రకటనలో పేర్కొంది. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు. పరీక్షను ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ నున్నారు. పరీక్షను ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్షకు 45 నిమిషాల ముందు వరకు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

## 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలి

### 152మందిపై కేసులు ఎత్తివేయాలి
### నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ.హరగోపాల్

**హైదరాబాద్, జులై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పౌర ప్రజాస్వామిక హక్కులు కాలరాయబడుతూ, ప్రశ్నించే గొంతులను అణచివేయడానికి నిర్బంధ చట్టాలను ప్రభుత్వాలు ఎడాపెడిగా ఉపయోగిస్తున్నాయని నిర్బంధ వ్యతిరేక వేదిక కన్వీనర్ ప్రొ.జి.హరగోపాల్ అన్నారు. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, విమలక్క తది తరులతోపాటు వివిధ పౌర సంఘాల నేతలు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తాడ్వాయి కేసులో ఆరుగురిపై మాత్రమే 'ఉపా' కేసు ఎత్తివేశారని, మిగితా వారిపై కేసులను ఉపసంప హరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా ప్రజాసంఘాల నాయకులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేసి 'ఉపా' చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం లభించిన భావప్రకటన స్వేచ్ఛను హరిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. చట్టబద్ధంగా, రాజ్యాంగ పరిధిలో పనిచేసే వ్యక్తులను, సంస్థలను ఇబ్బంది పెట్టేందుకు 'చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం' 'ఉపా'ను పనిముట్టుగా వాడుతు న్నార న్నారు. ప్రజాసంఘాలు, హక్కుల సంఘాల కార్యకర్తలపై అక్రమ కేసుల బనా యించి, జైలుకు పంపుతూ తీవ్రభయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజా స్వామ్యబద్ధంగా కార్యక్రమాలు నిర్వహించుకునే ప్రొఫెసర్లు, లాయర్లు, టీచర్లు, విద్యార్థులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, యువతపై విచక్షణారహితంగా అక్రమ కేసులు బనాయించడం నిత్యకృత్యమై పోయిందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామిక వాతా వరణం వస్తుందని తాము ఆశించామని ఉమ్మడి రాష్ట్రంలో కూడా అమలు కానీ నిర్బంధ విధానాలు నేడు అమలు పరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎం. రాఘవాచారి, కె.రవిచందర్, ప్రొఫెసర్ పద్మజాషా, నారాయణ0రావు తదితరులు పాల్గొన్నారు.



# 'ఘంటసాల ది గ్రేట్' బయోపిక్



అమరగాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రం ఘంటసాల ది గ్రేట్.. టైటిల్ పాత్రలో యువగాయకుడు కృష్ణచైతన్య ఆయన భర్య సావిత్రి పాత్రలో మృదలు నటించారు., అన్యుక్తరామ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పతాకంపై శ్రీమతి ఫణి నిర్మాతగా, గాయకు డు జివి భాస్కర్ నిర్మాణ సారధ్యంలో ఈచిత్రం తెరకెక్కింది.. ఘంటసాల పాటశాల సంకలనకర్త సిహెచ్ రామారావు దర్శకత్వం వహించారు. షూటిగ్ తదితర కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈచిత్రం డిసెంబర్‌లో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసందర్భంగా ఈచిత్రం పోస్టర్‌ను ఫిల్మ్ చాంబర్‌లో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ ఆవిష్కరించారు.. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఘంట సాల అనగానే మనందరి ఒళ్లు పులకిస్తుందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి




కథతో ఆయన పై ఉన్న అభిమానంతో దర్శకుడు రామారావు ఈ ప్రయత్నం చేశారన్నారు.. ఈ ప్రయత్నానికి నిర్మాతలు చక్కని సహకారం అందించామనానరు.. ఘంటసాలగారి మీద మనకున్న అభిమానాన్ని చూపిం చాలంటే ఈసినిమాన సూపర్‌హిట్ చేయాలాని ఫిల్మ్ ఇండస్ట్రీ తరపున ప్రేక్షకులను కోరుతున్నానని అన్నారు.. టైటిల్ పాత్ర పోషించిన కృష్ణచైతన్యకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమలో తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, నిర్మాతల మండలి కోశాధికారి తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్నకుమార్, ఘంటసాల పాత్రధారి కృష్ణచైతన్య, చిత్ర నిర్మాణ సారధి జివి భాస్కర్, చిత్ర సమర్పకుడు లక్ష్మీప్రసాద్, చిత్ర దర్శకుడు సిహెచ్ రామారావు, దర్శకుడు బాబ్జీ, బాలాజీ కర్రి తదితరులు మాట్లాడారు. ఈసినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.


# సంక్రాంతికి 'హను-మాన్'



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొంలి చిత్రం 'హను-మాన్'.. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటిస్తున్నారు. ఈ చిత్రం కొత్త విడుదల తేదీని ఖరారు చేశారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ పాన ఇండియా చిత్రాని వచ్చే ఏడాది జనవరి 12న విడుదలచేస్తున్నట్టు మేకర్స తెలిపారు. హైబడ్జెట్ చిత్రాల లాగ్ థియేట్రికల్ రన్ కోసం మంచి సీజన్, ఫర్ఫెక్ట్ విడుదల తేదీ అవసరం అన్నారు.. సంక్రాంతి అతిపెద్ద సీజన్ మిగిలిన పనుల కోసం సినిమాను పాన్‌ఇండియా స్థాయిలో ప్రమోట్ చేయటానికి కూడ కావాల్సిన సమయం దొరుకుతుందన్నారు. విడుదల తేదీ పోస్టర్‌లో హీరో తేజ సజ్జ చేతిలో హనుమాన్ జెండాతో ఒక కొండపై నుంచి మరొక కొండకు దూకటం కన్పిస్తుంది.. ఇది హనుమంతుని ఆశీర్వాదంతో సూపర్ పవర్‌ను కలిగిన అండర్‌డాగ్‌ను చూపుతుంది. అత్యున్నత విజువల్ ఎఫెక్ట్స్ విడుదలైన టీజర్‌కు దేశవ్యాప్తంగా వివేష స్పందన లభించింది. ఆర్ట్ వర్క్ కూడిన హనుమాన్ చాలీసా కూడ మంచి ఆదరణ పొందింది. హను-మాన్ తెలుగు, హిందీ, మరాఠీ, తమిళం, కన్నడ, మలయాళం,ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ విడుదల కానుంది..హను-మాన్ అంజనాద్రి ఊహాత్మక ప్రదేశంలోసెటప్ చేయబడింది.. కథానాయకుడు హనుమంతుని శక్తులను పొంది అంజనాద్రి కోసం ఎలా పోరాడాడనేది చిత్ర కథాంశం. సినిమా కాన్సెప్ట్ యూనివర్సల్‌గా ఉండటంతో ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఉంది. ఈచిత్రం తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ కథానాయికగా నటిస్తుండగా, వినయ్ రాయ్ విలన్‌గా, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పణలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పైకె. నిరంజన్‌రెడ్డి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్‌కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రనెడ్డి వ్యవహరిస్తున్నారు.

# 'హర ఓం హర' టైటిల్ లోగో రిలీజ్

యూవీటి స్టూడియోస్, హాలీవుడ్ ప్రొడక్షన్ కంపెనీ, శ్రియా ప్రొడక్షన్స్ సంయుక్తంగా హర ఓం హర అనే సినిమాను నిర్మిస్తున్నారు. కనిక, ఆమని, రవివర్మ, జ్యోతిరెడ్డి, మేక రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈసినిమాను దేవేంద్ర మదన్‌సింగ్ నేగి, అశోక్ ఖుల్లార్ నిర్మిస్తున్నారు.. షేర్ దర్శకత్వం వహించారు. ఈసినిమాకు షేర్ దర్శకత్వం వహించటమే కాకుండా ఓ ముఖ్యపాత్రను పోషిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ లోగోను తాజాగా రివీల్ చేశారు. హీరో సుమన్, తెలంగాణఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్, టిఎఫ్‌సిసి వైస్‌చైర్మన్ గురురాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




కుటుంబ సమేతంగా చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మేకర్లు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. టైటిల్ లోగో రిలీజ్ చేసిన అనంతరం హీరో సుమన్ మాట్లాడారు. సినిమా మంచి విజయం సాదించాలని కోరారు. దర్శకుడు షేర్ ఈ సినిమాతో మరోస్థాయికి వెళ్లాలని అన్నారు. టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, షేర్‌ను తెలుగులోనే కాకుండా అన్ని భాషల చిత్రాలను తెరకెక్కించేస్థాయికి దర్శకుడు ఎదగాలని అన్నారు. గురురాజ్ ,నటుడు, దర్శకుడు షేర్ మాట్లాడారు.




# దిల్ రాజుచే 'బ్లడ్ అండ్ చాక్లెట్ ' ఫస్ట్‌లుక్



లెజండరీ డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్స్ అయిన ఎస్. పిక్చర్స్ పతాకంపై రూపొం దిన ప్రేమిస్తే, వైశాలి, షాపింగ్‌మాల్ వంటి చిత్రాలన్నీ ఘన విజయం సాధిం చిన సంగతి తెలిసిందే..అదే పంథలో డైరెక్టర్ శంకర్ ప్రొడక్షన్ లో మొదటి సారి సస్పెన్స్ థ్రిల్లర్‌గా బ్లడ్ అండ్ చాక్లెట్ చిత్రాన్ని నిర్మించారు.. జాతీయ అవార్డు గ్రహీత వసంతబాలన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అర్జున్ దాస్ హీరోగా, దుసరా విజయన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌ను ట్విట్టర్ వేదికగా దిల్ రాజు విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో జూలై 21 విడుదల కానుంది.. తెలుగులో ఎస్ ఆర్‌డి ఎస్ సంస్థ ఈచిత్రానిన విడుదల చేయనుంది.. ప్రముఖ సంగీత దర్శకుడు జివి ప్రకాష్ నాలుగు అద్భుతమైన పాటలు అందించారు.. ఆయన అందించిన నేపథ్య సంగీతం సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందని దర్శకుడు వసంతబాలన్ చెప్పారు.. ఈచిత్రంలో వనితా విజయ్‌కుమార్, అర్జున్ చిదంబరం, సురేష్ చక్రవర్తి నటించారు.

**శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'బాగ్ సాలే'..నేహాసోలంకి హీరోయిన్‌గా నటించింది. ప్రణీత్ బ్రహ్మండపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్, కామెడీగా ఈసినిమా తెరకెక్కింది... ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్ బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.గంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. జూలై 7న బాగ్‌సాలే రిలీజ్‌కు రెడీ అవుతోంది.. ఈక్రమంలో చిత్ర విశేషాలను దర్శకుడు ప్రణీత్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



## సినిమా అంతా పరిగెత్తడమే: అందుకే ఈ టైటిల్

కరోనా వల్ల ఈసినిమా ఆలస్యమైంది.. మత్తు వదలరా సినిమాను చూసిన తర్వాత ఈ కథను ఆయనే సెట్ అవుతాడన్పించింది.. ఇదొక కల్పిత కథ. నిజానికి ఉంగరాల పిచ్చి ఉందని అంటారు.. అందుకే హైదరాబాద్ బ్యాగ్రౌండ్‌ను ఎంచుకున్నాను.. పూర్తిగాక్రైమ్ కామెడీ జానర్‌లోనే ఉంటుంది.. స్ట్రైస్ బస్టర్ అయ్యేలా ఉంటుంది.. కామెడీ బాగా వచ్చింది... అన్ని పాత్రలు నవ్విస్తాయి. వర్షిణి ఓ ఫ్రస్టేటెడ్ అమ్మాయిలా కన్పిస్తుంది.. ఆమెకంటూ ప్రత్యేకమైన క్యారెక్టరైజేషన్ ఉంటుంది.. నేహా సోలంకి డాడ్ లిటిల్ ప్రిన్సెస్ పాత్రలో నటించింది.. శ్రీసింహాది కూడ మంచి పాత్ర.. ఈసినిమాలో అంతా పరిగెత్తటమే ఉంటుంది.. అందుకే ఇలా టైటిల్ పెట్టాం.. పరుగు, దౌడ్ ఇలా చాలా టైటిల్స్ అనుకున్నాం.. కానా భాగ్‌సాలే అనే టైటిల్ సౌండింగ్ బాగుం దని పెట్టాం. అయితే సినిమాలోఎక్కడా కూడ సాలే అనే పదాన్ని వాడలేదు.. ఈసినిమాలో అన్ని ప్రాంతాల యాసలుంటాయి.. నందినీరాయ్ పూర్తిగా తెలంగాణ స్లాంగ్‌లో ఉంటుంది. కార్తికేయ2 క్లైమాక్స్‌ను కాలభైరవ చేస్తుంటే విన్నాను. అద్భుతంగా అన్పిం చింది. అందుకే ఈసినిమాకు భైవరను తీసుకున్నాం.. ఈచిత్రానికి కన్పించని హీరో అతనే.. కరోనా నాకు ఎంతో సాయపడింది.. ప్రపంచంలో క్రైమ్ కామెడీలెన్ని ఉన్నాయో అన్నీ చూశాను.. వాటి ప్రభావం నాపై పడింది. ఈసినిమాను ఎక్కువగా లోకల్‌ఆనే షూట్ చేశాం... అలా లైవ్ లొకేషన్‌లో షూట్ చేసినపుడు కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయి. రామకృష్ణ మాస్టర్ యాక్షన్ సీన్స్ కంపోజ్ చేశారు. ఒకే తరహా, జానర్‌సినిమాలు చేయటం నాకు ఇష్టం ఉండదు.. నెక్స్ట్ స్పోర్ట్స్ జానర్‌లో చేస్తాను.. కథ పూర్తయింది.. త్వరలోనే వివరాలు చెబుతా.. మాస్ డైరెక్టర్లు అందరూ నచ్చుతారు. అందుకే నేను ఈ జాన్‌లో ఈసినిమాను తీశాను..నెక్స్ట్ సినిమాలకు కూడ ఇది కాస్త హెల్ప్ అవుతుంది.. మా నిర్మాత అర్జున్‌గారు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. ఖర్చుకి వెనుకాడలేదు. సినిమా బాగుంటే జనాలు చూస్తున్నారు. చిన్నదా ? పెద్దదా? అని ఆడియెన్స్ పట్టించుకోవటం లేదు. అదే మా నమ్మకం.

# వరుణ్‌తేజ్‌చే 'మా ఊరి పొలిమేర-2' టీజర్

శ్రీ కృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా రూపొందుతున్న చిత్రం మా ఊరి పొలిమేర2. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ , సత్యం రాజేష , డాక్టర్ కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రాకెండ్ మౌళి,బాలాదిత్య, సాహితి దాసరి, రవి వర్మ చిత్రం శ్రీను ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెలాఖరులో విడుదలకు సిద్ధమవుతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్



లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సత్యం రాజేష్ నాకు మంచి మిత్రుడు అని, ఓటిటిలో తను నటించిన మా ఊరి పొలిమేర చూశానని అన్నారు. నాకు చాలా బాగా నచ్చింద న్నారు. ఇపుడు సీక్వెల్‌గా రూపొందుతున్న ఈచిత్రంకూడ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. ఇది కూడ హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత గౌరి కృష్ణ మాట్లాడుతూ, ఫస్ట్‌పార్ట్ కంటే రెండో పార్ట్ అంతకు మించి ఉంటుందన్నారు. స్క్రీన్‌ప్లే, డైరెక్షన్ బాగా నచ్చిందన్నారు. ఒక మంచి సినిమాను ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈనెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారంలో రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్, నటి కామాక్షి, నటుడు సత్యం రాజేష్, మాట్లాడారు.

# చాలాకాలం తర్వాత వస్తున్న అందమైన మూవీ 'శాంతల'


కర్ణాటక రాష్ట్రంలోని మార్మూల ప్రాంతంలో జరిగిన యద్ధార్ధ సంఘటన ఆధారంగా తెరకెక్కిన పీరియాడికల్ చిత్రం శాంతల.. యిర్రంకి సుబ్బలక్ష్మి సమర్పణలో ఇండో అమెరికన్ ఆర్ట్స్ పతాకంపై నూతన నటుడు నిహాల్‌కోదాటి హీరోగా నటిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ వెబ్‌సిరీస్‌లో అంతర్జాతీయంగా మంచి పేరు తెచ్చుకున్న ఆశ్లేష ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శేషురెడ్డి పెద్దిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. డాక్టర్ యిర్రంకి సురేష్ నిర్మిస్తున్నారు. సీతారామం వంటి బ్లాక్ బస్టర్ మ్యూజిక్ అందించిన విశాల్ చంద్రశేఖర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలోని రెండు పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో శనివారం మీడియాకు ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. దర్శకుడు శేషు మాట్లాడుతూ, ఈ కథను నేను కెఎస్ రామారావుగారికి చెప్పఆనే, ఆయన చాలా బాగుందని చెప్పారన్నారు .పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి తీసుకురా నేను తీస్తాను అని అన్నారరని తెలిపారు. దాదాపు ఏడాదిన్నపాటు



తిరిగానని, నన్ను నమ్మి ఈ అవకాశం ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సినిమాలోని అన్ని క్రా ఫ్ట్‌ల విషయంలో ఆయన కేర్ తీసుకుని ఇలా చేయాలి, అలా చేయాలి అంటూ సలహాలు ఇస్తూ. సినిమా అద్భుతంగా రావటానికి కారకులయ్యారని అన్నారు.. కెఎస్ రామారావు మాట్లాడుతూ, అమెరికాలో ఉన్న ఈసినిమా నిర్మాతలకు కథ నచ్చటంతోమేం ఇక్కడి చేయటం కష్టం కాబట్టి మీరే ఆ బాధ్యతలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. ప్రస్తుతం చిన్న సినిమాల సక్సెస్‌రేట్ బాగాలేనందున ముందు నేను దానికి ఇంట్రెస్ట్ చూపలేదని అన్నారు. కానీ వారికి మాత్రం ఓటిటిలో అయినా ఎంతోకొంత వర్కవుట్ కాకపోతుందా అని నమ్మకం అన్నారు. అయితే మీ సారథ్యంలోనే ముందుకు వెళ్తామ న్నారని మీరే ప్రాజెక్టునునడిపించాలని అన్నారని తెలిపారు. కథ బాగుందని ఆ నమ్మకతోనే నేను కూడ ఈ టీమ్‌తో కలిశానని అన్నారు.. శేషు మంచి అనుభవం ఉన్న వ్యక్తి అన్నారు. మా బ్యానర్‌లోక్రిమినల్ మూవీ నుంచి పనిచేశాడనితెలిపారు. చాలా కాలం తర్వాత వస్తున్న అందమైన చిన్న సినిమా అన్నారు. తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ,కన్నడ, మలయాళం మొత్తం 6 భాషల్లో చేశామని, సినిమాపై ఉన్న మా నమ్మకానికి ఇదో మంచి ఉదాహరణ అన్నారు.. కార్యక్రమంలో డిఒపి రమేష్ ఆర్,. ఎడిటర్ శశాంక్ ఉప్పుటూరి, సంగీత దర్శకుడు విశాల్ చంద్రశేఖర్, హీరో నిహాల్, హీరోయిన్ అశ్లేష ఠాకూర్ తదితరులు మాట్లాడారు.

# ఆసక్తి రేకెత్తించేలా 'సర్కారు నౌకరి'

దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు నిర్మాతగా ఆర్‌కె టెలీషో ప్రై.లి. బ్యానర్‌పై గంగనమోని శేఖర్ దర్శకత్వంలో సర్కారు నౌకరి అనే నూతన చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.. సింగర్ సునీత తనయకుడు ఆకాష్ ఈ సినిమాతో హీరోగాపరిచయం అవుతున్నారు. భావనా వళపండల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ విడుదలచేశారు. సర్కారు నౌకరి అంటూ రాబోతున్న ఈ మూవీ ఫస్ట్‌లుక్ ఇపుడు ఆసక్తి రేపుతోంది.. మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్‌లో హీరో సైకిల్ మీద కన్పిస్తుండటం, బ్యాగ్రౌండ ఉన్నచెట్టుకి ఓ డబ్బా వేలా డటం, దానిపై పెద్ద రోగం చిన్న ఉపాయం... ఆని రాసి ఉండ టం ఇవన్నీకూడ సినిమాపై మరింత ఆసక్తిని పెంచేస్తు న్నాయి. హీరో ఆకాష్ కూడ ఎంతో సహజంగా కన్పిస్తు న్నారు.. ఒక్కడి ఆలోచనతోనే విప్లవం మొదలవుతుందని ఈ ఫస్ట్‌లుక్‌తో మేకర్స్ వదిలిన క్యాప్షన్ చూస్తుంటే సినిమాలో కథ ఎంతో లోతుగా బలంగా ఉన్నట్టు అన్పిస్తోంది..



# యోగాతో అశాంతి దూరం



మనలో చాలామందికి చాలా సార్లు కారణం లేకుండానే మనసులో ఏదో అశాంతిగా, మెదడులో అలజడిగా ఉంటుంది. ఏం చేసి ఆ అయోమయం నుంచి బయటపడాలో తెలీదు.

ఇలాంటి స్థితి రాకుండా ఉండేందుకు యోగా చేయమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా విపరీత కరణి అస్థిమితాలను తరిమేస్తుంది. మీరూ ప్రయత్నించండి.

**ఎలా చేయాలంటే...** విపరీత కరణికి ముందు నాలుగు గంటలు ఏమీ తినకూడదు. కనుక ఉదయం అనుకూలం. చదునుగా ఉన్న నేలమీద యోగా మ్యాట్ లేదా దుప్పటి పరిచి వెల్లకిలా పడుకోవాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ ప్రశాంతంగా ఉండండి. పిరుదుల మీద చేతులుంచి నడుం నుంచి కాళ్లను పైకి లేపాలి. మోచేతులను ఆసరాగా ఉంచాలి. కొత్తగా యోగా ఆరంభించినవారు కాళ్లను గోడకు ఆనించి తేలిగ్గా చేయొచ్చు. మొదట్లో ఇబ్బందిగా ఉంటే తల కింద దిండు ఉంచవచ్చు.

**ఇవీ ప్రయోజనాలు ....**

- మనసు, మెదడు సేదతీరతాయి. అశాంతి, అలజడి తలెత్తవు, డిప్రెషన్, యాంగ్జయిటీ లాంటి మానసిక సమస్యల నుంచి బయటపడొచ్చు.
- తలనొప్పి మధు మేహం, నిద్రలేమి, నెలసరి, ప్రి-మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, మెనోపాజ్ సమస్యలు తగ్గుతాయి.
- ఊపిరితిత్తులు, మూత్రపిండాల సమస్యలు నయమవుతాయి.
- నడుం నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.
- మెడ, కాళ్లు, చేతులు దృఢంగా అవుతాయి.
- జీర్ణప్రక్రియ సవ్యంగా ఉంటుంది.

**వీరికి మంచిది కాదు...**

- హైబీపీ, గుండె జబ్బులు ఉన్నవారు దీని జోలికి వెళ్లకూడదు.
- నడుము, మెడ నొప్పులు తీవ్రంగా ఉన్న వారు యోగా గురువు మార్గదర్శకత్వంలోనే ప్రయత్నించాలి.
- నెలసరి సమయంలో కూడదు.
- గ్లకోమా లాంటి తీవ్ర కంటే సమస్యలు ఉన్న వారు దీన్ని చేయవద్దు.

# మహిళా పర్యాటకులకు ప్రత్యేకం

ఇంటి బాధ్యతలు, ఆఫీస్ పని నుంచి కాస్త విరామం తీసుకొని ఒంటరిగా ఎక్కడికైనా వెళ్లాలనుకుంటారు కొందరమ్మాయిలు. కానీ మరుక్షణం.. 'ఆడ పిల్లవి.. ఒంటరిగా కొత్త ప్రదేశానికా? వద్దమ్మా..' అన్న వారింపు వినిపిస్తుంది.

పోనీ.. తోటి స్నేహితులతో వెకేషన్ ప్లాన్ చేసుకుందామనుకుంటే. మగతోడు లేకుండా అంత దూరం వెళ్లడం సురక్షితం కాదం'టూ మరికొంతమంది పేరెంట్స్ భయపడుతుంటారు. తల్లిదండ్రుల్లో ఉన్న ఈ భయాన్ని దూరం చేస్తూ.. మహిళా ప్రయాణికులకు సురక్షితమైన, అద్భుతమైన ప్రయాణ అనుభవాలను అంది స్తున్నారు బెంగళూరుకు చెందిన గరిమ పాండే. తన కజిన్‌తో కలిసి వాండరింగ్ జేన్ అనే ప్రయాణ వేదికను ప్రారంభించిన ఆమె.. మహిళలు తమకు నచ్చిన ప్రదేశంలో సురక్షితంగా, స్వేచ్ఛగా పర్యటించే వెసులుబాటు కల్పిస్తున్నారు. గడప దాటిన దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరే దాకా. అనుక్షణం వారి సంరక్షణను పర్యవేక్షిస్తు న్నారు. ఆయా ప్రదేశాలకు చెందిన ప్రత్యేక సాహస క్రీడలు/సాహస కృత్యాల్లో మహిళా పర్యటకులకు జీవితానికి సరిపడా మధుర జ్ఞాపకాల్ని అందించడమే తమ లక్ష్యమంటోన్న గరిమ ట్రావెలింగ్ స్టార్టప్ గురించి తెలుసుకుందాం..

గరిమా పాండేది ఆర్మీ కుటుంబం. తండ్రి వృత్తిరీత్యా చిన్నతనంలో వేర్వేరు ప్రాంతాలు తిరిగిన ఆమె. ప్రతిసారీ కొత్త ప్రాంతంలో సర్దుకుపోయేందుకు ఇబ్బంది పడలేదు. సరికదా.. తాను వెళ్లిన చోటినే స్వస్థలంగా భావించేది. అక్కడి ప్రజలతో సులభంగా కలిసిపోయేది. స్థానికంగా ఉండే పర్యటన ప్రదేశాలు చుట్టేస్తూ.. ప్రత్యేక రుచుల్ని ఆస్వాదిస్తూ.. వివిధ రకాల సాహస కృత్యాలు చేస్తూ.. బోలెడన్ని మధురానుభూతులు మూటగట్టుకునేది. ఇదే క్రమంగా ప్రయాణాలపై తనకు ఆసక్తి పెంచిందంటోంది గరిమ.

**ఆ భయాన్ని దూరం చేయాలని...**

పుణె సింబయాసిస్ నుంచి ఎంబిఏ పూర్తిచేసిన ఆమె. బ్యాంకింగ్ రంగంలో కొన్నేళ్ల పాటు పనిచేసింది. ఆపై మార్కెటింగ్, కార్పొరేట్ రంగాల్లో మరికొన్నేళ్లు విధులు నిర్వర్తించింది. అయితే ట్రావెలింగ్‌పై తనకున్న మక్కువతో ఎప్పటికైనా ఓ పర్యటక సంస్థను ప్రారంభించాలని గతంలోనే నిర్ణయించుకుంది గరిమ. అచ్చంగా ఇదే ఆలోచనలో ఉన్న తన కజిన్‌తో చర్చించిన ఆమె. తన ఉద్యోగానికి రాజీనామా చేసి 2017లో వాండరింగ్ జేన్ పేరుతో ఓ ట్రావెలింగ్ సంస్థను ప్రారంభించింది. ప్రయాణాలు/పర్యటనలు మనకు సరికొత్త అనుభూతుల్ని పంచుతాయి. కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అక్కడి సంస్కృతీ సంప్రదాయలు, ఆచార వ్యవహారాలు ఒంటబట్టించు కోవచ్చు. అయితే చాలామంది తల్లిదండ్రులు తమ కూతుళ్ల భద్రతను దృష్టిలో పెట్టుకొని.. ఒంటరిగా లేదంటే స్నేహితులతో కలిసైనా కొత్త ప్రదేశాలకు పంపడానికి నిరాకరిస్తుంటారు. వారిలో ఉన్న ఆ భయాల్ని దూరం చేసి మహిళలకు సురక్షితమైన ప్రయాణ అనుభవాలను అందిచడమే ముఖ్యోద్దేశంగా ఈ సంస్థను ప్రారంభించాం. అంటున్నారు గరిమ.

**మహిళలకు మాత్రమే...** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు మాత్రమే సురక్షితమైన ప్రయాణ సదుపాయాల్ని కల్పిస్తోంది. ఈ క్రమంలో ఒంటరిగా, బృందంగా.. ఇలా మహిళల ఇష్టినుసారం వారికి ఆయా వెకేషన్ ప్యాకేజీలను అందిస్తోంది. వ్యక్తిగత హాలిడే టూర్ ప్యాకేజీల పేరుతో మహిళలు తమకు నచ్చిన చోటికి వెళ్లేలా ప్లాన్ చేసుకోవచ్చు. లేదంటే ఈ సంస్థలో ఉన్న ట్రావెలింగ్ నిపుణుల సలహాలు తీసుకొని మరీ పర్యటక ప్రదేశాన్ని ఎంచుకోవచ్చు. అయితే అలా ఆయా ప్రదేశాలకు పంపించి చేతులు దులిపేసుకోకుండా.. వారు గడప దాటిన దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరే దాకా వారి రక్షణ బాధ్యతలు పూర్తిగా తమవే అంటోంది గరిమ. దేశవ్యాప్తంగా ఆయా పర్యటక ప్రదేశాల్లో మా గైడ్స్ అందుబాటులో ఉంటారు. మహిళలు వారు వెళ్లిన చోట ఒంటరిగా ఫీలవ్వకుండా, భయపడకుండా.. వారే మార్గనిర్దేశనం చేస్తారు. దగ్గరుండి అక్కడ చూడదగిన ప్రదేశాలు తిరిగేలా ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఉండే.. బోట్ రైడింగ్, స్కూబా డైవింగ్, కయాకింగ్, ట్రెక్కింగ్, ర్యాఫ్టింగ్.. వంటి సాహస క్రీడలు/ఇతర క్రీడాంశాల్లోనూ భాగమయ్యేలా వెసులుబాటు కల్పిస్తున్నాం. ఆసక్తి ఉంటే స్థానిక రెస్టరంట్లలో అక్కడి పాకశాస్త్ర నైపుణ్యాల్ని నేర్చుకునేలా మరో అవకాశం మా మహిళా ప్రయాణికులకు అందిస్తున్నాం. ఇలా ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆయా పర్యటక ప్రదేశాల్లో 500లకు పైగా స్థానిక నిపుణుల్ని అందుబాటులో ఉంచాం. మొత్తానికి మహిళ గడప దాటిన దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరుకునేదాకా.. ఆమెకు సంబంధించిన పూర్తి రక్షణ బాధ్యతలు మావే' అంటూ చెప్పుకొచ్చారీ ట్రావెల్ లవర్.






# ఇంటి అలంకరణలో కృత్రిమ వెదురు




ఇంటి ముందుగదిలో పచ్చటి వెదురు పొద

దగ్గర కూర్చుని వేడివేడి టీ తాగితే ఎలా ఉంటుందో ఊహించండి. ఇంట్లో వెదురు ఏంటి.. అని అనుకోవద్దు.. ఇటువంటి కలను తీర్చడానికి పొడవైన కృత్రిమ వెదురు చెట్లు, మొక్కలు లభ్యమవుతున్నాయి. ఇంటి అలంకరణలో ఇవీ.. ఓ భాగమవుతున్నాయి. ముందుగదిని రెండుగా విభజించు కోవాలన్నప్పుడు మధ్యలో ఈ వెదురు మొక్కలను వినియోగిస్తే చాలు. ఇంట్లో పచ్చదనం నిండినట్లు అనిపిస్తుంది. గదికో ప్రత్యేకతా వస్తుంది. నీళ్ల అవసరం ఉండదు కాబట్టి చెమ్మ అవుతుందని అనుకోనక్కర్లేదు. సహజంగా కనిపించే వీటిని సోఫా, కాఫీ టేబుల్ పక్కన సర్దితే చాలు. ఉదయం, సాయంకాలం అక్కడ కూర్చుని వేడివేడి టీతాగూ గార్డెన్‌లో ఉన్నట్లు భావించొచ్చు. అలాగే బాల్కనీకి ఓవైపు ఈ వెదురుచెట్లు అమర్చుకున్నాచాలు. మొత్తమంతా పరుచుకొని ఉన్న వీటి వద్ద కాసేపు సేద తీరినప్పుడు మనసంతా ప్రశాంతంగా అనిపిస్తుంది.

**ఎక్కడైనా..** పిల్లల గది, మెట్లపక్కగా, పడక గదిలో అంటూ ఎక్కడైనా వీటికి చోటివ్వొచ్చు. వరుసగా 50కిపైగా వెదురు కొమ్మలున్నవే కాకుండా కుండీల్లో ఉండే రకాలూ లభ్యమవుతున్నాయి. సింపుల్‌గా డ్రస్సింగ్‌రూంలో అద్దం పక్కగా ఓ కుండీ మొక్కను సర్ది చూడండి. గదంతా ఆకర్షణీయంగా మారిపోతుంది. కుర్చీల మధ్య లేదా సోఫాకు పక్కగా సర్దినా చాలు. ప్రత్యేకంగా కనిపిస్తూ ఇంటికి కొత్త అందాన్ని మోసుకొస్తాయి.

# సీడ్స్ సైక్లింగ్ చేద్దామా!

సైక్లింగ్ అనగానే వ్యాయామం అనుకోవద్దు. మనలో ఎక్కువగా కనిపిస్తోన్న సమస్య హార్మోనుల్లో అసమతుల్యత. దీంతో నెలసరి ఇబ్బదులు. శారీరక, మానసిక సమస్యలు దానికి పరిష్కారమే సీడ్ సైక్లింగ్ అంటే కొన్ని రకాల విత్తనాలు ఓ క్రమంలో



తినడమన్నమాట. దీనిలో రెండు దశలుంటాయి. పిసిఓఎస్, మెనోపాజ్.. ఇలా హార్మోనుల సమస్య ఉన్నవారెవరైనా ప్రయత్నించొచ్చు. అనుసరణ విధానాన్ని నిపుణులు సూచిస్తున్నారిలా.

**మొదటి దశ..** దీన్నే పాలిక్యులర్ దశ అనీ అంటారు. నెలసరి మొదలైనప్పటి నుంచి 16వ రోజు వరకు ఉంటుంది. ఈ రోజుల్లో స్పూను చొప్పున వేయించిన అవిసెలు, గుమ్మడి గింజలనుక్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇవి ఈస్ట్రోజన్ స్థాయిల్లో హెచ్చుతగ్గులను క్రమబద్ధీకరిస్తాయి.

**రెండో దశ..** దీనికి లూటియల్ దశగా పేరు 17 నుంచి 29వ రోజు వరకు దీని కింద పరిగణిస్తారు. ఈ రోజుల్లో వేయించిన పొద్దుతిరుగుడు గింజలు, నువ్వునలు స్పూను చొప్పున ప్రతిరోజూ తీసుకోవాలి. ఇలా కొన్ని నెలలు చేసి చూడండి. వీటిల్లోని గుణాలు శరీరంలోని హార్మోనుల అనుమతుల్యతను సరిచేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**చెలి చిట్కా**

పులిహోర కోసం అన్నం వండుతున్నపుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది.

# పోషకాల లంచ్ బాక్స్



బడులు తెరిచారు. ఇక అమ్మలకు టెన్షన్ మొదలయినట్టే? పట్టుకెళ్లిన బాక్సుని తినకుండా అలాగే వెనక్కి తెచ్చే పిల్లలే ఎక్కువ మరి. వాళ్లకు నచ్చేలా.. పోషకాలు అందేలా చేయడం కోసం ఏం వండాలా అని తపన పడే తల్లులు వంటకాలపై ఓ లుక్కేయండి.

## వెజిటబుల్ పాస్తా...

**కావాల్సిన పదార్థాలు :** పాస్తా మాకరోనీ-150 గ్రాములు, అల్లం తురుము-చెంచా వెల్లుల్లి తురుము-చెంచా, టొమాటోలు-రెండు, ఉల్లిపాయ-ఒకటి, క్యాప్సికమ్-ఒకటి, క్యారెట్-ఒకటి, పచ్చిమిర్చి తురుము-చెంచా, మిరియాలు పొడి, ఉప్పు-రుచికి తగినంత, కారం-అరచెంచా, గరం మసాలా పొడి-చెంచా, టొమాటో కెచప్- చెంచా, సోయా సాస్-చెంచా, రెడ్ చిల్లీ సాస్-చెంచా.



**తయారీ :** ఉప్పు చెంచాల నూనె వేసి పాస్తాని ఉడికించి, ఆ నీళ్లని వార్చేయాలి. బాణలిలో నూనె వేసి అది వేడయ్యాక అల్లం, వెల్లుల్లి తురుము వేసి అవి బంగారు రంగులోకి వచ్చేంతవరకు వేయించాలి. తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి వేయించాలి. అవి కూడా వేగాక ఉప్పుతో పాటు టొమాటోలు కూడా వేసి ఉడికించుకోవాల. టొమాటోలు మెత్తగా ఉడికాక క్యాప్సికమ్, క్యారెట్ ముక్కలు వేసి 2 నిమిషాలు ఉడికించాలి. ఆ తర్వాత సాస్, మిరియాల పొడిని జోడించాలి. మూతపెట్టా.. మూడు నిమిషాలు ఉడికించాక అప్పుడు పాస్తా వేయాలి. చిరవిగా గరంమసాలా, మార్కెట్లో రెడీమేడ్‌గా దొరికే ఒరేగానో, చిల్లీ ఫ్లేక్స్ వేసి పాస్తా విరగకుండ కలుపుకొని మంట ఆఫ్ చేయసుకోవాలి.

## పచ్చి బఠాణీ పూరి ..

**కావాల్సినవి :** గోధుమపిండి-కప్పు, పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తురుము-2, చెంచాలు, పచ్చి బఠాణీలు-3/4 కప్పు, ఉప్మారవ్వ-చెంచా, నూనె-వేయించడానికి సరిపడేంత, వాము-చెంచా.

**తయారీ :** పచ్చిబఠాణీలు, కొత్తిమీర, ఉప్పు, పచ్చిమిర్చి, వాముని బ్లెండర్‌లో వేసిమెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. ఒక గిన్నెలో గోధుమపిండి, ఉప్పు, రవ్వ, కొద్దిగా నూనె, పచ్చిబఠాణీల ముద్ద వేసి తగినన్ని నీళ్లు పోసి గట్టిపండిలా చేసుకోవాలి. చిన్న నిమ్మకాయ సైజులో ఉండలు చేసుకుని రోలింగ్ పిన్‌తో పూరీలు ఒత్తుకొని వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి. పచ్చిబఠాణీపూరీలు సిద్ధం.



## వెజ్ ఫ్రాంకీ..

**కావాల్సినవి :** చపాతీ కోసం: ఒక కప్పు గోధుమ పిండిలో తగినంత ఉప్పు, కొద్దిగా నూనె వేసి పిండి ఒత్తుకుని సిద్ధం చేసుకోవాలి. ఫిల్లింగ్ కోసం: నూనె-ఒకటిన్నర చెంచా, వెల్లుల్లి రెబ్బలు సన్నని పలుకుల్లా చేసుకోవాలి. చెంచా, క్యాబేజీ తురుము-అరకప్పు, క్యారెట్ తురుము పావుకప్పు, క్యాప్సికమ్ తురుము-పావుకప్పు, పచ్చిమిర్చి-ఒకటి, మిరియాల పొడి-పావుచెంచా, ఉప్పు-తగినంత, వెనిగర్-అరచెంచా, సోయాసాస్-చెంచా, టొమాటోసాస్-రెండు చెంచాలు, వెన్న-రెండు చెంచాలు.



**తయారీ :** చపాతీలు చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడి చేసి అందులో వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. ఇప్పుడు కూరగాయలను వేసి పెద్ద మంట మీద రెండు నిమిషాలు వేయించాలి. ఇందులో మిరియాల పొడి, సోయాసాస్, వెనిగర్, ఉప్పు టిమాటో సాస్ కూడా వేసి రెండు నిమిషాల తర్వాత పొయ్యి కట్టేసి మిశ్రమాన్ని చల్లార్చుకోవాలి. ఇప్పుడు చపాతీలంతటా వెన్న రాసుకోవాలి. ఆ తర్వాత టొమాటోసాస్ రాసి, ఆపై వేయించిన కూరగాయలను ఒక వారగా ఉంచి రోల్ మాదిరిగా చుట్టుకోవాలి. బటర్ పేపర్‌ని కూడా చుడితే పిల్లలు తినడానికి వీలుగా ఉంటుంది.

## పనీర్ ఫ్రైడ్ రైస్ ..

**కావాల్సినవి :** వండిన అన్నం-2 కప్పులు, నూనె-2 చెంచాలు, పనీర్-కప్పు, పెరుగు- మూడు చెంచాలు, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, కారంపొడి- చెంచా, గరం మసాలా-చెంచా, పసుపు-పావుచెంచా, ఉప్పు-రుచికి తగినంత, ఉల్లిఆకులు- కొద్దిగా, క్యారెట్ ముక్కలు- పావుకప్పు, క్యాప్సికమ్ ముక్కలు-పావుకప్పు, నల్ల మిరియాలపొడి - పావుచెంచా, వెల్లుల్లి తురుము-పావుచెంచా, పచ్చిమిర్చి-ఒకటి, సోయా సాస్ - చెంచా,



**తయారీ :** ఒక పాన్‌లో పెరుగు, ఉప్పు, పసుపు, గరం మసాలా, కారం, పనీర్ తీసుకుని అందులో చెంచా నూనె వేసి దగ్గరకు వచ్చేంతవరకూ వేడి చేసుకుని ఆ పనీర్ ముక్కలని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో మరో చెంచా నూనె వేసి వెల్లుల్లి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించి, ఆ తర్వాత మిగిలిన కాయగూర ముక్కలు కూడా వేసి మరో రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు అందులో వేయించిన పనీర్, ఉల్లిఆకులు వేసుకోవాలి. ఆ తర్వాత సోయా సాస్ వేసికలిపి అన్నం కూడా వేసిబాగా కలుపుకోవాల. 2 నిమిషాలు అన్నాన్ని వేయించి, ఉప్పు, మిరియాలపొడి వేసి కలిపితే రుచకరమైన పనీర్ ఫ్రైడ్‌రైస్ సిద్ధం.

# కోపం అనర్థాలకు సంకేతం

'కోపపడుడిగాని పాపము చేయకుడి, సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి' (ఎఫె 4:26), 'మృదువైన మాట క్రోధమును చల్లార్చును, నొప్పించు మాట కోపమును రేపును' (సామె 15:1), 'సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము, మత్సరము ఎముకలకు కుళ్లు' (సామె 14:30). ఇలా కోపం గురించి బైబిల్‌లో అనేకం మనం చూడగలం. సహజంగా మన కోపం ఇతరులకు కీడుచేసేదిగా ఉంటుంది. నేడు అనేక కుటుంబాలు విచ్ఛిన్నం కావడానికి 'కోపం' ప్రధాన కారణం. ప్రత్యేకంగా దేవుడిని వెంబడించేవారు 'కోపం' అనే దానిగురించి పరిశీలిస్తే, మనం కోపపడవచ్చు. ఆ కోపం ఇతరులకు మేలు చేసేదిలా ఉండాలి. నొప్పించేలా ఉంటే వెంటనే 'క్షమాపణ' కోరాలి. 'సారీ' అనే రెండక్షరాల్లో చాలా లోతైన మెత్తటి భావం నిండివుంది. బంధాలు దృఢపడడం మాత్రమే కాదు, కుటుంబాలు కూడా విడిపోకుండా అనురాగంతో ఉండగలవు. కాబట్టి క్షమాపణ చెప్పేందుకు మనం వెనుకాడకూడదు. యేసుక్రీస్తు కూడా కొన్ని సందర్భాల్లో కోపపడ్డాడు. అయితే ఆ కోపం ఎదుటివారికి మేలు జరిగింది. 'ఆయన వారి హృదయకాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయచూచి నీ చెయ్యి చాపుమని ఆ మనుష్యునితో చెప్పెను, వాడు తన చెయ్యి చాపగా అది బాగుపడెను' (మార్కు 3:5).



అసలు దేవాదిదేవుడు కోపపడితే మనం క్షణాల్లో మాడిమసైపోతాం. అలాంటి దేవుడు తన కోపాన్ని మనపై ప్రదర్శించాలని అనుకోడు. ఆయన దయ, సాత్వికం ఎంతో గొప్పవి. దాన్ని వర్ణించలేం. అలాగని మన దైనందిన జీవితంలో కోపపడకూడదని కాదు. అయితే సూర్యుడు అస్తమించేలాగా అనగా రాత్రి పడుకునేలోగానే ఆ సంగతులను సరిచేసుకోవాలి. తప్పు చేసిన వారు క్షమాపణ వేడుకుని, తిరిగి సమాధానాన్ని పొందుకోవాలి. మనం ఈలోకంలో జీవిస్తున్నప్పుడు ఎన్నో భావోద్వేగాలకు, కోపతాపాలకు గురవుతూనే ఉంటాం. మనసాక్షి గద్దించినప్పుడు వెంటనే సరిచేసుకోవాలి. లేకపోతే మన ప్రార్థన దేవుడి వద్దకు చేరుకోదు. దేవుడికి మనకు మధ్య ఎలాంటి అడ్డుగోడలు ఉండకూడదు. అప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం సాఫీగా సాగిపోతుంది. కుటుంబ అనుబంధాలను కాపాడుకోవడం చాలా ముఖ్యం. అలాగే సంఘాల్లోను, చర్చిల్లోనూ అందరితో ప్రేమ, అనురాగంతో మెలగడం చాలా మంచిది. అన్నింటికీ మించి మనల్ని మనం ఎంతగా తగ్గించుకుంటామో దేవుడు మనల్ని అంతగా హెచ్చిస్తాడు. కోపం అనేది గర్వానికి సూచన. గర్వం ఉన్నవారు క్షమాపణ చెప్పేందుకు వెనుకడుగు వేస్తారు. అదే మన పతనానికి మొదటి మెట్టు అని గమనించాలి.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# దీంతో గుండెపోటు నివారణ



తేనెతో గుండెపోటు నివారణ సాధ్యమా రకరకాల తీపిపదార్థాల్లో తీపిని అందించే పదార్థాలను గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ అని పలుస్తారన్న విషయం మనకు తెలిసిందే. అలాగే తేనెలో తీపిని ఇచ్చే పదార్థాన్ని 'ట్రెహాలోజ్' అంటారు. కొన్ని ఎలుకల శరీరాల్లోకి ట్రెహాలోజ్‌ను ఇంజెక్ట్ చేస్తూ నిర్వించిన పరిశోధనలు గండెపోటు నివారణను సుసాధ్యం చేస్తాయే మోననే అభిప్రాయాన్ని కలగజేస్తు న్నాయట. తేనెలోని టెహ్రాలోజ్ ఇంజెక్ట్ చేసిన ఎలుకల్లోని రక్తనాళాల్లో 'ప్లాక్' చేరలేదట. పైగా గతంలో చేరిన ప్లాక్‌లో దాదాపు 30 శాతం వరకు తగ్గుదల కనిపిం చింది. అయితే ఈ ట్రెహాలోజ్‌ను నేరుగా నోటిద్వారా పంపిన ఎలుకల్లోనూ లేదా ఇతర రకాల చక్కెరలను ఇంజెక్ట్ చేసిన మూషికాలలో ఈ విధమైన తగ్గుదల కనిపించలేదు. గుండెపోటు ముప్పును నివారించగల ట్రెహలోజ్ సహాయంతో రక్తనాజలాల్లోని పాచిని తొలగించి, తద్వారా గుండెపోటు ముప్పును నివారించే అవకాశాలపై శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఇలా చక్కెరకు బదులు తేనె, వాడటం ద్వారా గుండెపోటు ముప్పును నివారించవచ్చా అనే అంశంప వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు పరిశోధనలు నిర్వహిస్తున్నారు.

# స్కాట్లాండ్‌చేతిలో విండీస్ ఓటమి



## క్వాలిఫయర్స్‌లోనే ఇంటిబాట పట్టిన మాజీ ఛాంపియన్

**హారారే:** రెండుసార్లు ప్రపంచకప్ విజేతగా నిలిచిన ఒకప్పటి మేటిజట్టు వెస్టిండీస్‌కు ఘోరమైన పరాభవం ఎదురయింది. క్వాలిఫయర్స్‌లోనే ఇంటిబాటపట్టింది. పసికూన స్కాట్లాండ్‌చేతిలో చిత్తుగా అవమానకరమైన రీతిలో ఓటమి పాలయి టోర్నీనుంచే నిష్క్రమించింది. ఇక వెస్టిండీస్ నిష్క్రమణతో సూపర్‌సిక్సెస్‌లో ఇప్పటికే చరో విజయం సాధించిన జింబాబ్వే, శ్రీలంకకు టాప్10లో నిలిచేందుకు మార్గం ఏర్పడింది. ఒకప్పుడు క్రికెట్‌లో ఒక వెలుగు వెలిగిన విండీస్ స్కాట్లాండ్‌చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓడి అభిమానులకు షాక్ ఇచ్చింది. వన్డే ప్రపంచకప్ 2023 ఆతిథ్య టీమిండియా సహా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లు మెగా ఈవెంట్‌కు నేరుగా అర్హత సాధిస్తున్నాయి. ఎనిమిదిజట్లతో క్వాలిఫయర్స్‌లో సూపర్‌సిక్సెస్ దశలో టాప్2లో నిలిచిన టీమ్‌లు వరల్డ్‌కప్ టోర్నీలో ఆడతాయి. ఇందుకోసం జింబాబ్వే వేదికగా శ్రీలంక, వెస్టిండీస్‌తోపాటు అసోసియేట్ దేశాలు తలపడగా గ్రూప్ ఏనుంచి జింబాబ్వే, నెదర్లాండ్స్, వెస్టిండీస్, గ్రూప్‌నుంచి శ్రీలంక, స్కాట్లాండ్, ఒమన్ సూపర్‌సిక్స్‌కు చేరాయి. జింబాబ్వే, ఒమన్‌జట్టును, శ్రీలంక నెదర్లాండ్స్‌ఉ ఓడించి వరల్డ్‌కప్ ఈవెంట్‌కు అర్హత సాధించేక్రమంలో అడుగుముందుకేసాయి. మూడుమ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన విండీస్ తొలిమ్యాచ్‌లోనే స్కాట్లాండ్ వంటి పసికూనచేతిలో ఓడటం వెస్టిండీస్ చెత్త ఆట తీరుకు అద్దం పడుతోంది.

గ్రూప్‌దశలో నెదర్లాండ్స్‌చేతిలోకూడా విండీస్ చిత్తయింది. స్కాట్లాండ్ టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 43.5 ఓవర్లకే కుప్పకూలింది. స్కాటిష్ బౌలర్ల విజృంభణతో 181 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో జేసన్ హోల్డర్ 45పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. లక్ష్య సాధనలో స్కాట్లాండ్ ఓపెనర్ క్రిస్టఫర్ మెక్‌బ్రిడ్ డకౌట్ కావడంతో ఆదిలోనే తడబడింది. అయితే మరో ఓపెనర్ వికెట్ కీపర్ బ్యాటర్ మాథ్యూక్రాస్ అద్భుతంగా ఆడాడు.

74 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బ్రాండన్ మెకహనఉలెన్ 69 పరుగులుసాధించి జట్టు విజయంలో కీలకంగా నిలిచి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుకూడా సాధించాడు.

# వన్డే వరల్డ్‌కప్‌లో పంజాబ్‌కు అన్యాయం

## బిసిసిఐ చీఫ్‌కు పంజాబ్‌మంత్రి ఘాటైన లేఖ



**అమృత్‌సర్:** ప్రపంచకప్ షెడ్యూలుపరంగా బిసిసిఐ అన్యాయంగా వ్యవహరించిందని పంజాబ్‌క్రీడాశాఖ మంత్రి గుర్మీత్‌సింగ్ మీట్ హేయర్ మండిపడ్డారు. వివక్షతో వరల్డ్‌కప్ వేదికలను కేటాయించారని ఆరోపణలతో బిసిసిఐకి లేఖరాసాడు. పంజాబ్‌లోకూడా కొన్ని వరల్డ్‌కప్ మ్యాచ్‌లు నిర్వహించాలని బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీనికోరాడు. ఈషెడ్యూలు ఇటీవలే ఐసిసిప్రకటించింది. షెడ్యూలుప్రకారం మ్యాచ్‌లు మొత్తం పది వేదికల్లో జరుగుతాయి. పంజాబ్, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదిర రాష్ట్రాల్లోని గ్రౌండ్స్‌కు ఎలాంటి మ్యాచ్‌లు కేటా యించలేదు.

ఈ క్రమంలోనే వేదికల కేటాయింపు లోపభూయిష్టంగా ఉందని గుర్మీత్‌సింగ్ ఆరోపించారు. గొప్ప ధైర్యం, చక్కనిమర్యాద, సెక్యూలర్ ఆలోచనలపై నమ్మకం తదితర అంశాల్లో పంజాబ్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, బిషన్‌సింగ్ బేడీ, మొహిందర్ అమర్‌నాథ్, యశ్‌పాల్‌శర్మ, మదన్‌లాల్ నవ్‌జోత్‌సింగ్ సిద్ధూ, హర్భజన్‌సింగ్, యువరాజ్‌సింగ్‌శుభమన్‌గిల్, అర్షదీప్‌సింగ్ వంటి ఎంతో క్రికెటర్లను భారత్‌కు అందించిందని గుర్మీత్‌సింగ్ ఆలేఖలో వివరించారు. పంజాబ్‌లోని క్రీడాసౌకర్యాలు ప్రపంచ అత్యున్నతస్థాయిలో ఉన్నాయని అన్నారు. మొహాలిలో 1996, 2011 ప్రపంచకప్ సెమీ ఫైనల్స్ జరిగాయన్నారు. 2016 టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయన్నారు. ఆలాంటి వేదిక మొహాలిలో ఇపుడు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు కూడా నిర్వహించాలని డిమాండ్‌చేసారు.




# లీడ్ స్పాన్సర్‌గా డ్రీమ్ ఎలెవన్

**న్యూఢిల్లీ:** బిసిసిఐకి ఇక కొత్త లీడ్‌స్పాన్సర్ దొరికాడు. ప్రముఖ ఎడ్యుకేషన్‌సంస్థ బైజూస్ స్పాన్సర్‌షిప్‌నుంచి తప్పుకోవడంతో ఇపుడు కొత్త స్పాన్సర్‌ను బిసిసిఐ సాధించింది. అలాగే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌కూడామారిపోయారు. అంతకుముందు ఎంపిఎల్‌కంపెనీ టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉంది. ప్రముఖ స్పోర్టింగ్ కంపెనీ ఆడిడాస్ ఇపుడు ఐదేళ్లపాటు టూల్ కిట్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు ముందుకు వచ్చింది. అదేక్రమంలో లీడ్‌స్పాన్సర్‌గా ఎక్కువకాలం ఉండే కంపెనీతోనే డీల్‌చేసుకోవాలని బిసిసిఐ భావించింది. డబ్ల్యు టిసి ఫైనల్ ఆడిన టీమిండియా లీడ్ స్పాన్సర్ లేకుండానే ఆడింది. లీడ్‌స్పాన్సర్‌గా డ్రీమ్11తో ఒప్పందంచేసుకున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. భారత్‌లోని అతిపెద్ద ఫాంటసీ స్పోర్ట్స్ గేమింగ్ వేదిక అయిన డ్రీమ్ 11 టీమిండియా స్పాన్సర్‌గా వచ్చిందని బిసిసిఐ ప్రకటించింది. ఇకనుంచి టీమిండియా జెర్సీలపై డ్రీమ్11 లోగో ఉంటుంది. వెస్టిండీస్‌తోజరిగే టెస్టుసిరీస్‌నుంచే ఈకొత్త డీల్ అమలుకువస్తోంది. విండీస్ టూర్‌నుంచి భారత జెర్సీలపై డ్రీమ్11 పేరు ఉంటుంది. బిసిసిఐ చీఫ్ రోజర్‌బిన్నీ మాట్లాడుతూ డ్రీమ్11 సంస్థకు బెస్ట్ విషెస్‌చెప్పాడు. ఈడీల్‌తో బిసిసిఐతో డ్రీమ్11 అనుబంధం మరింతపెరిగిందని అన్నాడు.

# ఆసీస్ స్టార్ స్పిన్నర్ లియాన్‌కు గాయం

**లండన్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో తొలిటెస్టుగెలిచి రెండో టెస్టులో ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా జట్టుకు షాక్ తగిలింది. జట్టు స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్ తీవ్రంగా గాయపడ్డాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో బౌండరీ లైన్‌వద్ద ఫీల్డింగ్‌చేస్తుండగా లైయాన్ గాయపడ్డాడు. రెండోరోజు ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో 37వ ఓవర్‌లో ఈ ఘటన జరిగి నాథన్ కుడికాలికి దెబ్బతగిలింది. నొప్పితో విలవిలాడిపోయాడు. ఫిజియోవచ్చి చికిత్స అందించాడు. గాయం తర్వాత రెండోరోజు మళ్లీ మైదానంలోకి దిగలేదు. మూడోరోజుసైతం ఆతడు రెండు స్టాండ్స్ సాయంతో నడుస్తూ కనిపించాడు. గాయం తీవ్రత దృష్ట్యా లియాన్ రెండోటెస్టులో మళ్లీ బరిలోకి దిగే ఛాన్స్‌లేదు.




# పాక్ జట్టుకోసం భారత్‌కు పాక్ సెక్యూరిటీ టీమ్!

**కరాచి:** వన్డే వరల్డ్‌కప్‌కోసం తమ జట్టునుపంపాలా వద్దా అన్న సందేహంతో పాకిస్థాన్ ఉంది. దీనికోసం ముందుగా ఒక సెక్యూరిటీ బృందాన్ని భారత్‌కు పంపించాలని పాక్‌ప్రభుత్వం నిర్ణయించింది భారత్‌లో పాక్ మ్యాచ్‌లున్న నగరాల్లో ఈసెక్యూరిటీ బృందం ముందుగా పర్యటించి భద్రతా చర్యలను పరిశీలిస్తుందని తెలుస్తోంది. ఈ బృందం ఇచ్చిన నివేదికను బట్టి పాక్ జట్టును పంపించేందుకు ఆదేశ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందని తెలుస్తోంది. సెక్యూరిటీ బృందం ఎప్పుడు పంపించాలన్న దానిపై పిసిబి చీఫ్ నిర్ణయం తీసుకుంటాడు. పిసిబి ప్రతినిధులతోకలిసి ఈ డెలిగేషన్ భారత్‌కు వస్తుంది. అక్కడ పాకిస్థాన్‌మ్యాచ్‌లున్న నగరాల్లో తీసుకున్న భద్రతా చర్యలను పరిశీలించి నివేదిక ఇస్తుందని ఇంటర్‌ప్రావిన్షియల్‌కోఆర్డినేషన్‌కు చెందిన అధికారులు తెలిపారు.

కాగా పాకిస్థాన్ భారత్‌తో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కత్తా, అహ్మదాబాద్‌లలో ఈ బృందం పర్యటిస్తుంది. భారత్‌లోపర్యటనకుముందు పిసిబి ప్రభుత్వ అనుమతి కోరడం సహజమే. ఇపుడు కూడా ఒకబృందాన్ని పంపిస్తోందని ఆ అధికారి చెపుతూ మ్యాచ్‌లు జరిగే నగరాల్లోని భద్రతాధికారులతో ఈబృందం సభ్యులు చర్చలుజరుపుతారు. ఈ బృందం ఆడేందుకు వీలులేదని చెపితే షెడ్యూలు మార్చాలని బిసిసిఐకి నివేదిస్తుంది. గత టి20 ప్రపంచకప్‌లోభారత్ పాక్ మ్యాచ్‌ను మొహాలినుంచి మార్చడానికికూడా ఇలా బృందం ఇచ్చిన నివేదికే కీలకమని తెలుస్తోంది. ప్రభుత్వంనుంచి నివేదిక వచ్చేంతవరకూ పాక్ బహుశా వన్డే వరల్డ్‌కప్‌కు స్పష్టత ఇవ్వకపోవచ్చని తెలుస్తోంది.

# మూర్ఖులతో వాదించడం టైమ్ వేస్ట్

## నవీన్ ఉల్‌హాక్ మరో విడియో వివాదం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోహ్లీ లక్నో జట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హాక్ మధ్య వాగ్వాదం జరిగి రెండునెలలవుతున్నా ఇప్పటికీట్రోలింగ్ ఆగడంలేదు. ఆఫ్ఘన్ ప్లేయర్ నవీన్ ఉల్‌హాక్ మాత్రం కవ్వింపులు ఆపలేదు. సోషల్‌మీడియాలో విరాట్‌కోహ్లీపై పరోక్షంగా క్రిప్టిక్ మెసేజ్‌లు పెడుతూ తన ఇగోను వెల్లడిస్తున్నాడు. శనివారం నాటికి రెండునెలలు పూర్తి అయిన సందర్భంగా ఆఫ్ఘన్ ప్లేయర్ పరోక్ష అర్థాలతో కూడిన విడియోను విడుదలచేసాడు. వాస్తవికతను నిజాన్ని పట్టించుకోని మూర్ఖులతో వాదించడం సమయం వృధాచేయడమేనని అన్నాడు. ఆతడి నమ్మకాలు,భ్రమలకు విజయాన్ని అందించడమే అవుతుందని అన్నాడు. మనం ఎన్ని రుజువులను ముందుంచినాసరే అర్థంచేసుకోలేని వ్యక్తులున్నారని, మరికొందరికి అహం, ద్వేషం, పగతో కళ్లుమూసుకుపోయి ఉంటాయని, వాళ్లది తప్పు అయినాసరే నిజమేనంటారని చెపుతూ పచ్చగడ్డి రంగుపరంగా గాడిద, పులిమధ్య జరిగిన వాగ్వాదానికి సంబంధించిన విడియోను నవీన్ ఉల్‌హాక్ పోస్టుచేసాడు.

# డ్రాగన్‌కు అపారమైన విదేశీ కరెన్సీ నిల్వలు!

**చైనా, జులై 1:** ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రెండో స్థానంలో ఉన్న చైనా ఆర్థిక పరిస్థితికి సంబంధించి అమెరికా వాణిజ్యశాఖకు చెందిన ఓ మాజీ అధికారి బ్రాడ్ సెట్సర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా వద్ద ఆరు లక్షల కోట్ల డాలర్ల విలువైన మారక నిల్వలు ఉన్నాయని, అందులో సగం నిగూఢంగా ఉండవచ్చని అంచనా వేశారు. చైనా సెంట్రల్ బ్యాంకు అధికారిక లెక్కల్లో ఇవేవీ కనిపించవని వీటి వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల్లో ఎక్కువ భాగం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా అధికారిక లెక్కల్లో కనిపించవని అమెరికా బ్రాడ్ సెట్సర్ పేర్కొన్నారు. షాడో నిల్వలుగా పేర్కొనే ఇవి రాష్ట్రస్థాయి వాణిజ్య రుణదాతలు, ఇతర విధాన బ్యాంకుల్లో ఉన్నాయని అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం, చైనా మారక నిల్వలు కొంతకాలంగా తటస్థంగా ఉన్నట్లు కనిపిస్తున్నా, ఎగుమతుల పెరుగుదలతో ఈ నిగూఢ నిల్వలు కూడా పెరిగి ఉండవచ్చని అంచనా వేశారు. ప్రపంచంలో అత్యధిక విదేశీ మారక నిల్వలు కలిగిన దేశం చైనా. డ్రాగన్ వద్ద సుమారు 3.17లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు అంచనా. అయితే స్థానికంగా ఆర్థికంగా సమస్యలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నా, అంతర్జాతీయ స్థాయిలో మాత్రం రుణదాతగానే ఉంది. మారక నిల్వలకు సంబంధించి పారదర్శకత లేనప్పటికీ, ఆయా సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే గణాంకాల ప్రకారం అక్కడి విదేశీ మారక నిల్వలు 6 లక్షల కోట్ల డాలర్లుగా ఉండవచ్చని చూపిస్తున్నాయని అన్నారు. ఇలా మారక నిల్వలకు సంబంధించి పారదర్శకంగా లేకపోవడం ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయమని బ్రాడ్ సెట్సర్ అభిప్రాయపడ్డారు. చైనా తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించడమే ఇందుకు కారణం అన్నారు.




# సైయంట్ డిఎల్ఎం ఐపిఓ భారీ కొనుగోళ్లు

**ముంబై, జులై 1:** ప్రారంభ పబ్లిక్ ఆఫర్ బలమైన సంస్థాగత, రిటైల్ పుష్‌తో 67.3 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 49.2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ రేటు 3వ రోజు ఇప్పటి వరకు 45.05 రెట్లు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు (క్యూఐబి) రిజర్వ్ చేయబడిన బిట్ కంటే 90.44 రెట్లు అధికంగా బిడ్‌లు వేశారు. అన్‌లిస్టెడ్ మార్కెట్‌ను ట్రాక్ చేసి విశ్లేషకుల ప్రకారం, కంపెనీ షేర్లు 110-112 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది రూ.265 ఎగువ ధరతో పోలిస్తే 40శాతం కంటే ఎక్కువ. సైయంట్ డిఎల్ఎం లిమిటెడ్ (సిడిఎల్) అనేది ఒక సమగ్ర ఎలక్ట్రానిక్ తయారీ సేవలు, సొల్యూషన్స్ ప్రొవైడర్, ఇది డిజైన్, బిల్డ్, మెయింటెనెన్స్‌తో సహా ఉత్పత్తి చేసే సంస్థగా ఉంది. హనీవెల్, థేల్స్ గ్లోబల్ సర్వీసెస్, ఎబిబి, భారత్ ఎలక్ట్రానిక్స్, మోల్బియో డయాగ్నోస్టిక్స్ వంటి మార్క్యూ కస్టమర్లతో కంపెనీ దీర్ఘకాలిక వ్యాపారం చేస్తోంది. మార్చి 2023తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో, కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 15శాతం వృద్ధి చెంది రూ.832 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో లాభం 4శాతం పెరిగిత రూ.31.7 కోట్లకు చేరుకుంది. కంపెనీ తన ఆదాయంలో ప్రధాన భాగాన్ని ప్రింటెడ్ సర్క్యూట్‌బోర్డు అసెంబ్లీ (పిసిబిఎ) నుంచి దాదాపు 63శాతం సహకారంతో పొందుతుంది. 32శాతం ఆదాయం బాక్స్ బిల్డ్‌ల నుంచి వస్తుంది. వీటిని కాక్‌పిట్‌లు, ఇన్‌ఫ్లైట్ సిస్టమ్‌లు, ల్యాండింగ్ సిస్టమ్‌లు వంటి భద్రతా క్లిష్టమైన సిస్టమ్‌లలో ఉపయోగిస్తారు. వైద్య రోగ నిర్ధారణ పరికరాల్లో కూడా వాడతారు. ఇష్యూ నుంచి వచ్చే నికర ఆదాయాలు పెరుగుతున్న వర్కింగ్ కేపిటల్ అవసరాలు, మూలధన వ్యయం, రుణాల చెల్లింపు ఉపయోగించనున్నారు.





# టాక్స్ రిటర్నుల్లో పది కంపెనీలే టాప్!

**న్యూఢిల్లీ, జులై 1:** భారత్ కంపెనీలు 2023లో రికార్డు ఆదాయాలు, లాభాలను నమోదు చేశాయి. దీంతో ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయం కూడా పెరిగింది. బిఎస్ఇలోని టాప్-500 కంపెనీలు ఏకంగా రూ.3.64 లక్షల కోట్లను టాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాయి. ఇది అంతకుముందు యేడాది కంటే దాదాపు 7 శాతం అధికం. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ ఖజానాకు పన్ను రూపంలో రూ.1.08 లక్షల కోట్లను పన్నుగా చెల్లించాయి. పిఎస్‌యుల తర్వాత దేశంలో ప్రజల ఆదరణ పొందిన టాటా గ్రూప్ ప్రభుత్వానికి రూ.30 వేల కోట్ల కంటే ఎక్కువ మొత్తాన్ని పన్నుగా చెల్లించింది. దీనికి మొత్తం 17 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీ తన మూడు లిస్టెడ్ కంపెనీలకు సంబంధించి రూ.20,730 కోట్లకు పైగా పన్ను చెల్లించారు. నాలుగో స్థానంలో ఉన్న హెచ్‌డిఎఫ్‌సి గ్రూప్ రూ.20,300 కోట్ల పన్ను చెల్లింపు చేసింది. అలాగే ఐదవ స్థానంలో ఉన్న మరో బ్యాంకింగ్ దిగ్గజం ఐసిఐసిఐ గ్రూప్ తన నాలుగు లిస్టెడ్ కంపెనీలకు రూ.12,800 కోట్లను పన్నుగా చెల్లించింది. ఇకపోతే 6 లిస్టెడ్ కంపెనీలు కలిగిన బజాజ్ గ్రూప్ గత ఆర్థిక సంవత్సరానికి రూ.10,554 కోట్ల కార్పొరేట్ టాక్స్ చెల్లించింది. ఇకపోతే లండన్ కేంద్రంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న మైనింగ్ కింగ్ బిలియనీర్ అనిల్ అగర్వాల్ గ్రూప్ వేదాంత రూ.10,547 కోట్లను పన్నుగా చెల్లించింది. ఆ తర్వాతి స్థానంలో ఉన్న కుమార మంగళం బిర్లా నేతృత్వంలోని ఆదిత్య బిర్లా గ్రూప్ ఏడు లిస్టెడ్ కంపెనీలతో రూ.10,100 కోట్లు పన్ను చెల్లించి ఎనిమిదవ స్థానంలో నిలిచింది. ఇక తొమ్మిదోస్థానంలో ఉన్న ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రూ.9,200 కోట్లను పన్నుగా చెల్లించగా, చివరన పదోస్థానంలో నిలిచినయాక్సిస్ బ్యాంకు రూ.7,768 కోట్లను ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించింది. కంపెనీ స్థాయిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.20,713 కోట్లు చెల్లించగా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.18,840 కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.15,350 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.14,604 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.11,793 కోట్లను కార్పొరేట్ పన్నుగా చెల్లించాయి. అయితే దేశంలో అనేక వ్యాపారాల్లోకి విస్తరిస్తున్నప్పటికీ అదానీ గ్రూప్ టాప్-10 పన్ను చెల్లింపుదారుల జాబితాలో కనిపించలేదు.




# విమానాశ్రయంలో ప్రయాణికులు..ప్రైవేట్ జెట్ ఎక్కిన సిఇఒ



**వాషింగ్టన్, జులై 1:** విమానాశ్రయంలో చిక్కుకుపోయిన వేలాది మంది ప్రయాణికులను వదిలేసి ఎయిర్‌లైన్స్ సిఇఒ ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. ప్రయాణికుల గురించి ఏ మాత్రం ఆలోచించకుండా ఆయన చేసిన పని, తీవ్ర విమర్శలకు దారి తీసింది. అసలేం జరిగిందంటే.. బుధవారం అమెరికా వ్యాప్తంగా 750 యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సర్వీసులు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయం లోనే చిక్కుకున్నారు. అయితే ఎయిర్‌లైన్ సిఇఒ స్కాట్ కిర్బీ మాత్రం న్యూజెర్సీలోని టెటర్‌బోరో నుంచి డెన్వర్‌కు తన ప్రైవేట్ విమానంలో ప్రయాణించారు. దీంతో అతని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రయాణికులను వదిలేసి ఆయన అలా ప్రైవేట్ విమానంలో వెళ్లడం సరికాదంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేశారు. అయితే కిర్బీ తాను చేసిన పనికి క్షమాపణలు తెలిపారు. ఇకపై ఇలా చేయను అని కూడా చెప్పారు. 'తమ గమ్యాలకు చేరుకోవడానికి ప్రయాణికులు ఎదురు చూస్తున్నప్పుడు నేను ప్రైవేట్ విమానంలో వెళ్లడం తప్పుడు నిర్ణయం. నేను చేసిన పనికి ప్రయాణికులకు, మా టీమ్ సభ్యులకు క్షమాపణలు చెబుతున్నా' అని కిర్బీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇకపై ఎప్పుడూ ఇలా చేయనని మాటిచ్చారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ వారంలో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 3వేల విమాన సర్వీసులను రద్దు చేసింది. అయితే ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల కొరత కారణంగానే విమాన ప్రయాణాల్లో అంతరాయాలు ఏర్పడుతున్నాయని కిర్బీ ఆరోపించడం విశేషం.

# వాణిజ్యం

## ఇ-పే టాక్స్ ట్యాబ్‌లో పాన్-ఆధార్ లింక్ రశీదు

**న్యూఢిల్లీ, జులై 1:** ఆధార్ కార్డ్-పాన్ లింకింగ్‌కు గడువు జూన్ 30తో ముగిసిన నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆధార్-పాన్ లింకింగ్ కోసం పెనాల్టీ చెల్లించిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో సమాచారాన్ని పోస్ట్ చేసింది. అంతేకాకుండా మరోసారి గడువు పెంపు ఉంటుందనే ఊహాగానాలకు ఆదాయపు పన్ను శాఖ చెక్ పెట్టింది. పాన్-ఆధార్ లింకింగ్‌లో పాన్ హోల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆధార్-పాన్ లింకింగ్ కోసం రుసుము చెల్లించిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేయడంలో పాన్‌హోల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రసీదు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని, అయితే ఇ-పే టాక్స్ ట్యాబ్‌లో చలాన్ చెల్లింపు వివరాలను చెక్ చేసుకోవచ్చని సూచించింది. అయితే ఇ-పే టాక్స్‌లో ఇబ్బందులున్నాయని కొంతమంది యూజర్లు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశారు. పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడం 2017 జులై 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ఆధార్‌తో పాన్‌ను లింక్ చేయడానికి గడువును కేంద్రం చాలాసార్లు పొడిగించింది.

# రిలయన్స్‌కు సెబి రూ.7లక్షల జరిమానా

**ముంబై, జులై 1:** రిలయన్స్ కంపెనీకి సెబి షాకిచ్చింది. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌లో భాగమైన రిలయన్స్ స్ట్రాటెజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 2017లో లాంగ్ డేటెడ్ నిఫ్టీ ఆప్షన్‌లలో జరిగిన ట్రేడ్‌లలో అవకతవకలు జరిగినట్లు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా గుర్తించింది. రిలయన్స్ స్ట్రాటెజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు రూ.7 లక్షల జరిమానా విధించింది. 'రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ కనీసం రెండు ట్రేడింగ్ రోజులలో ఆగస్టు 8, ఆగస్టు 10 2017లో 11,400 పిఇ ధర ప్రీమియం తారుమారులో నిమగ్నమైంది. ఇది సెబి చట్టంలోని సెక్షన్ 124 (సి)ని రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఉల్లంఘించింది' అని సెబి న్యాయ నిర్ణేత అధికారి సోమా మజుందార్ తెలిపారు. రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, మోర్గాన్ స్టాన్లీ (ఫ్రాన్స్) ఎస్ఎ (ఎంఎస్ఎఫ్) మధ్య దీర్ఘకాలిక నిఫ్టీ ఆప్షన్‌లలో జరిగిన ట్రేడ్‌లలో నిబంధనలు ఉల్లంఘించారని సెబి విచారణలో తేలింది. కనీసం రెండు రోజులలో గణనీయమైన తగ్గింపుతో 11,400 పిఇలో ట్రేడ్‌లలోకి ప్రవేశించిందని, సెబి ఎఒ గమనించిందని రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.